


# మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక: 134 శుక్రవారం 2 జనవరి 2026:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్



## పట్టాలెక్కనున్న వందే భారత్ స్లీపర్ ట్రైన్లు

- ప్రయాణికులకు రైల్వే శాఖ నూతన సంవత్సర కానుక
- ప్రధాని మోదీ చేతుల మీదుగా రైలు ప్రారంభం
- రాబోయే 2-3 రోజుల్లో షెడ్యూల్ విడుదల

3 లో




## భారత ఉద్యోగులకు అమెజాన్ ఊరట

- హెచ్-1బీ వీసాల ఆలస్యం..
- మార్చి వరకు వెసలుబాటు

3 లో




## పొగాకు ప్రియులకు కేంద్రం షాక్

- ఫిబ్రవరి 1 నుండి సిగరెట్లు, పాన్ మసాలాపై పెరగనున్న ధరలు
- ఆరోగ్య జాతీయ భద్రతా సెస్ విధిస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్

3 లో



# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం

## అమరజీవి జలధారలు కార్యక్రమంతో నీటి సంరక్షణ

### గిరిజన గ్రామాల అభివృద్ధికి 'అడవి తల్లి బాట'

### డిప్యూటీ సీఎం కార్యాలయం ప్రకటన విడుదల



**అమరావతి :** గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలకు అమోదయోగ్యమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజల సమస్యలకు

మిగతా 2 లో



## తిరుమల లడ్డూకు భలే గిరాకీ

భారీగా పెరిగిన ప్రసాదం అమ్మకాలు

2

# రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

## నేటి నుంచి పట్టాదారు పాస్ పుస్తకం

### రైతుల ఇంటికి వెళ్లి సిబ్బంది అందజేత

### 9వ తేదీ వరకూ పంపిణీ

### ఆఖరి రోజు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా...


### భూ అక్రమణల నివారణకు ప్రత్యేకంగా యాప్

### మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడి

పాస్ పుస్తకాల పంపిణీపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలను మీడియాకు మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం నుంచి జిల్లాల వారిగా పాస్ పుస్తకాలను అందజేస్తామని ప్రకటించారు. ఆయా మండలాల వారీగా ఓ షెడ్యూల్ ఇస్తామని స్పష్టం చేశారు. ఆ పాస్ పుస్తకాల్లో తప్పులు ఉంటే వెంటనే తెలియ చేయాలని, ఇంటికి వచ్చి అధికారులు సరి చేస్తారని చెప్పుకొచ్చారు. రెవెన్యూ క్లినిక్‌లు అన్ని జిల్లాల్లో విస్తరించి భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని వివరించారు.

**అమరావతి :** రాష్ట్రంలోని భూ యజమానులకు కూటమి ప్రభుత్వం నూతన సంవత్సరం కానుక ను అందించింది. 22 ఏ లో ఉన్న కొన్ని రకాల నిషిద్ధ భూములకు విముక్తి కల్పించి యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. గురువారం సచివాలయంలో రాష్ట్రంలో 5 రకాల భూములను 22ఏ జాబితా నుంచి తొలగిస్తూ కొత్త సంవత్సరం తొలిరోజు దస్త్రం పై తొలి సంతకాన్ని రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ చేశారు. మిగిలిన 5 రకాల భూములపై త్వరలో జీవోఎంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. నేటి నుంచి 5 కేటగిరీలకు చెందిన

మిగతా 2 లో



## 22ఏ నుంచి విముక్తి

- 5 రకాల భూముల తొలగింపు
- మిగిలిన భూముల అంశంపై రెండు నెలల్లో జీవోఎం నిర్ణయం
- దస్త్రంపై కొత్త ఏడాది తొలి సంతకం చేసిన మంత్రి అనగాని



# కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ అక్కసు

## చంద్రబాబును అంతా అభినందిస్తే తట్టుకోలేరా

## కేసీఆర్, జగన్‌ల తీరుపై మండిపడ్డ మంత్రి ఆనం

నెల్లూరు : కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని... ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం బాధేసిందన్నారు. చంద్రబాబు స్టేట్స్‌మెన్ అని ప్రపంచమంతా కీర్తిస్తుందని.. కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకుంటే ఎంత? అంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు. గురువారం నాడు మీడియాతో

మిగతా 2 లో

# కొత్త సంవత్సరం విషాదం



- స్విట్జర్లాండ్‌లో పెను విషాదం
- పేలుడుకు 40 మంది దుర్మరణం
- హైదరాబాద్‌లో బిర్యానీ తిని ఒకరు మృతి

3 లో



# రికార్డుస్థాయిలో మద్యం అమ్మకాలు

## నూతన సంవత్సర వేడుకల ప్రభావంతో..

## రూ.172 కోట్ల విలువ కలిగిన మద్యం విక్రయం

న్యూఇయర్ వేడుకల సందర్భంగా మందుబాబులు అరుదైన రికార్డు సృష్టించారు. డిసెంబర్ 31వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మద్యం విక్రయాలు గణనీయంగా పెరిగాయి. ఈ మేరకు ఇందుకు సంబంధించిన వివరాలను ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. బుధవారం ఒక్కరోజులో రూ.172 కోట్ల విలువ కలిగిన మద్యం అమ్మకాలు జరిగాయని చెప్పకొచ్చారు.

2

# బంగ్లాలో ఆగని దాడులు

## మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ మరో హిందూ వ్యక్తి



.. వివరాలు 3లో

# రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

భూములను 22 ఏ నిషిద్ధ జాబితా నుంచి తొలగిస్తున్నామని ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. స్వతంత్ర సమరయోధులు, సైనిక ఉద్యోగులకు భూములు, ప్రైవేటు పట్టా భూములు, రాజకీయ బాధితులకు చెందిన భూములను 22 ఏ జాబితా నుంచి తొలగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుత, మాజీ సైనిక ఉద్యోగుల భూములకు సంబంధిత పత్రాలు ఉంటే నిషిద్ధ జాబితా నుంచి తొలగిస్తామని తెలిపారు. ప్రైవేట్ భూములు 22ఏ లో ఉండేందుకు వీల్లేదని, ప్రయివేట్ పట్టా భూములకు ఎవరు దరఖాస్తు చేసుకున్నా అధికారులు సుమోటోగా తొలగించాలని ఆదేశించామని వెల్లడించారు. రాజకీయ బాధితులకు కేటాయించిన భూములను కూడా 22 ఏ నుంచి తొలగించనున్నట్లు మంత్రి అనగాని తెలిపారు. మాజీ సైనికుల భూ కేటాయింపుల కోసం జిల్లా సైనిక సంక్షేమ అధికారి చేసిన సిఫార్సుల రిజిస్టర్ సరిపోతుందని, 10(1)రిజిస్టర్, అడంగల్స్, ఎస్‌ఎఫ్‌ఎలాంటి పాత రెవెన్యూ రికార్డులు సహా ఎసైన్మెంట్ రిజిస్టర్లు, డీఆర్ దస్త్రాలు ఉన్నా 22 ఏ నుంచి తొలగించనున్నట్లు తెలిపారు. రికార్డ్ ఆఫ్ హోల్డింగ్స్, రిజిస్ట్రేషన్ పత్రాల్లో ఏదోకటి ఉన్నా 22 ఏ నుంచి తొలగిస్తామని తెలిపారు. 8 ఏ రిజిస్టర్లు, డీకేటీ పట్టాల్లో ఏదైనా ఒకటి ఉన్నా, , దాదాపు 8 రకాల నిర్దేశిత పత్రాల్లో ఏ ఒక్కటి ఉన్నా 22 ఏ నుంచి తొలగించాలని ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి అనగాని సత్య ప్రసాద్ స్పష్టం చేశారు.

**2నెలల్లో ఫ్రీ హోల్డ్ భూములపై నిర్ణయం...**

మిగిలిన 4 రకాల భూములపై త్వరలో జీవోఎంలో చర్చించి రెండు నెలల్లోగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ వెల్లడించారు. గత వైఎస్సార్సీపీ సర్కారు భూముల విషయంలో అస్తవ్యస్తంగా



చేసిందన్న ఆయన గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కూటమి ప్రభుత్వం సరిదిద్దు తోందని తెలిపారు. రైతులకు, భూ యాజమానుల హక్కులు రక్షించ డమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్య మని అన్నారు. 2 నెలల్లో ఫ్రీ హోల్డ్ భూములపై జీవో ఎం సానుకూల నిర్ణయం తీసు కుంటు ందని పేర్కొన్నారు. ఫిబ్ర వరి నుం చి ఫ్రీ హోల్డ్ అమలు చేసేలా జీవోఎం నిర్ణయం తీసుకుం టుందని తెలిపారు. ఇదిలా ఉండగా నేటి నుంచి రాజముద్ర తో ఉన్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నట్లు మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. శుక్రవారం నుంచి రెవెన్యూ సిబ్బంది ఇంటింటికీ వచ్చి కొత్త పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తారని వెల్లడించారు. శుక్రవారం నుంచి 21 లక్షల 80 వేల కొత్త క్యూఆర్ కోడ్ పాస్బుక్లను ఈ నెల 9వ తేదీవరకు పంపిణీ చేస్తామని తెలిపారు. భూముల విష యంలో తప్పు జరిగిం దని తేలితే తప్పు చేసిన అధికారులపై చర్య లు తీసుకుంటామని వెల్ల డించారు. భూముల అక్ర మాల నివారణకు ప్రత్యేకంగా యాప్ను తీసుకువస్తున్నామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. యజమాని భూమికి సంబంధించి సర్వే నెంబర్తో ఆధార్ లింక్ చేస్తున్నట్లు వివరించారు. పరిష్కరించలేని వ్యక్తిగత సమ స్యలు ఎక్కువగా గ్రీవెన్స్ లో వస్తున్నాయని, ఓవర్ వర్క్డ్ వల్లే తహసి ల్దార్ కార్యాల యాల్లో ప్రజలకు సకాలంలో సేవలు అందించలేక పోతు న్నారని తెలి పారు. వీలైనంత త్వరగా పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు.

**ఈ ఏడాది భూ నామ సంవత్సరం**

ఈ ఏడాది భూ నామ సంవత్సరం అని ఈఏడాదిలో గతం లో భూ అక్రమాలకు పాల్పడిన వారందరూ ఫ లితం అను భవిస్తారని మంత్రి అనగాని అన్నా రు. గత ఏడాది నకిలీ మద్యం నామ సంవ త్సరంగా సాగిందని, నకిలీ మద్యం కేసులో ఉన్న వ్యక్తులంతా జైలుకెళ్లారని, ఈ ఏడాది భూ అక్ర మార్కుల వంతని స్పష్టం చేశారు. రెవెన్యూ శాఖలో ఉద్యోగుల పనితీరును మెరుగు పర్చేందుకు అనేక చర్యలు చేపట్టామని త్వరలో తనతోపాటు ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు వెల్లడిం చారు. ఇక డబుల్ రిజిస్ట్రేషన్లను ఏమాత్రం ఉపేక్షించేది లేదని నకిలీ రిజిస్ట్రేష న్లను రద్దుచేసే అధికారం కలెక్టర్లకు ఇచ్చినట్లు తెలిపారు. రెవెన్యూ శాఖలో సాంకేతికతను వినియోగిస్తున్నామని ఏఐ, బ్లాక్చైన్ టెక్నాలజీని వినియోగించి భూవివాదాలను జీరో స్థాయికి తీసుకువ చ్చేలా కృషి చేస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం

మొదటి పేజీ తరువాయి



పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి సర్కార్ పరిపాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, తదితర అంశాలతో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఎపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారులు, మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా 'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఏనుగుల బెడదను నియంత్రించేందుకు కుంకీలు, ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మానవ ? వన్యప్రాణి సంఘ-ర్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ, ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా తమ పాలన కొనసాగుతోందని తెలిపారు. పరిపాలనా సంస్కరణలతో పాటు సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమతుల్యత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. 2025లో పవన్ కల్యాణ్‌కు కేటాయించిన శాఖలపై తనదైన ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, పవన్ కల్యాణ్ కార్యాచరణతో ఏపీ అన్ని రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

# తిరుమల లడ్డూకు భలే గిరాకీ

## భారీగా పెరిగిన ప్రసాదం అమ్మకాలు

**తిరుమల :** గత ఏడాది తిరుమలలో లడ్డూ ప్రసాదాలను రికార్డు స్థాయిలో విక్రయించారు. 2024తో పోలిస్తే 2025లో 10 శాతం అదనంగా భక్తులకు విక్రయించినట్లు తితిదే తెలిపింది. 2024లో 12.15 కోట్ల లడ్డూలు అమ్మగా.. 2025లో ఆ సంఖ్య 13.52 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్ 27న 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారని పేర్కొంది. ఏడాదిగా ప్రతిరోజూ 4 లక్షల వరకు లడ్డూలను తయారుచేస్తున్నట్లు తితిదే తెలిపింది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది. శ్రీవారి పోటులో 700 మంది సిబ్బంది రెండు షిఫ్టుల్లో శ్రమిస్తూ నియమ, నిష్టలతో ప్రసాదాలను తయారుచేస్తున్నట్లు వెల్లడించింది. ఇటీవల కాలంలో లడ్డూ నాణ్యత, రుచి పెరగడంపై భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తితిదే పేర్కొంది.

# కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ అక్కసు

మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ.. అలాగే దుర్మార్గమైన పనులతో, నిస్సిగ్గుగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరమని మండిపడ్డారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నామని అన్నారు. 2025లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించిందని.. ప్రభుత్వంలో తానూ భాగస్వామిగా ఉండటం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నిన్న ఏడాది చివరి రోజు ఆనందంగా గడిచిపోయిందని... చివరి రోజు కూడా మెరుగైన సేవలు అందించామని చెప్పారు. కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాని అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూశారని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మ ఒడి ద్వారా రూ.10,090 కోట్లు పంపిణీ జరిగిందన్నారు. స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకి రూ.వెయ్యి కోట్లకి పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6310 కోట్లు జమ చేసిందన్నారు. అలాగే దీపం పథకం - 2 ద్వారా 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చామని.. ఇందుకోసం ప్రభుత్వం రూ.2684 కోట్లు వెచ్చించిందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా ఫించన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేసిందన్నారు. అన్నా క్యాంటీన్లని గత ప్రభుత్వం రద్దు చేసిందని.. పేద, నిరుపేదలకి ఆహారం లేకుండా చేశారన్ని ÷ర్ అయ్యారు. అన్నా క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల మందికి భోజనాలు అందాయని.. త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు.

# వైకాపా కంటే మావోలు బెటర్: కళా వెంకట్రావ్

**విజయనగరం :** వైసీపీ నేతల కంటే మావోయిస్టులే నయం అంటూ చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకటరావు మండిపడ్డారు. నక్సల్స్ సిద్ధాంతం కోసం పోరాడితే, వైసీపీ నాయకులకు సిద్ధాంతమే లేదు. కేవలం బెదిరింపులకు పాల్పడడమే వారి లక్ష్యం కళా వెంకటరావు ధ్వజమెత్తారు. విజయనగరం జడ్పీ అతిథి గృహంలో బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ సీఎం జగన్, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణపై నిప్పులు చెరిగారు. పీపీపీ పద్ధతిలో వైద్య కళాశాలల నిర్మాణ, నిర్వహణకు ముందుకు వచ్చిన వారిని, అభివృద్ధి పనులు చేయడానికి ఆసక్తి చూపుతున్న కాంట్రాక్టర్లను బెదిరిస్తూ రాజ్యాంగేతర శక్తులుగా తయారయ్యారని మండిపడ్డారు.

# నంద్యాల జిల్లాలో దారుణ ఘటన

## ముగ్గురు బిడ్డలను కడతేర్చి తండ్రి ఆత్మహత్య



**నంద్యాల :** కడుపున పుట్టిన పిల్లలను తల్లిదండ్రులు ఎంతో అపురూపంగా చూసుకుంటారు. అలాంటిది ఓ తండ్రి మాత్రం పిల్లల విషయంలో ఎంతో కర్కశంగా ప్రవర్తించాడు. తన రెక్కల కింద దాచుకోవాల్సిన చిన్నారులను తనే పొట్టనబెట్టుకున్నాడు. ఆపై అతడూ దారుణానికి పాల్పడ్డాడు. నంద్యాల జిల్లాలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. నంద్యాల జిల్లా తొడుములదిన్నెలో దారుణం జరిగింది. కన్నబిడ్డలను అతి కిరాతకంగా చంపేశాడో తండ్రి. తన ముగ్గురు పిల్లలను కడతేర్చిన తండ్రి.. ఆపై తానూ ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చనిపోయిన ముగ్గురు చిన్నారులు కావ్య(7), ధ్యానేశ్వరి(4), గగన్(2)లుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అసలు ముగ్గురు చిన్నారులను తండ్రి ఎందుకు చంపేశాడు? ఇందుకు గల కారణాలు ఏంటి? కుటుంబ కలహాలు ఏమన్నా ఉన్నాయా? అనే కోణంలో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది.

# న్యూయార్క్ సిటీ మేయర్‌గా మామ్‌దానీ ప్రమాణం

## ఖురాన్ చేతపట్టి ప్రమాణం చేసిన జోహ్రాన్

**న్యూయార్క్ :** అమెరికాలోని న్యూయార్క్ సిటీ మేయర్‌గా జోహ్రాన్ మామ్‌దానీ బుధవారం రాత్రి ప్రమాణ స్వీకారం చేశారు. చరిత్రాత్మకమైన మన్‌హట్టన్ సబ్‌వే స్టేషన్ వద్ద ప్రమాణ స్వీకారం చేశారు. ఖురాన్ గ్రంథంపై చేయి వేసి ఆయన ప్రమాణం చేశారు. మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేపట్టడాన్ని గౌరవంగా, జీవితకాల అవకాశంగా భావిస్తున్నట్లు మామ్‌దానీ తెలిపారు. న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటా జేమ్స్ ప్రమాణం చేయించారు. న్యూయార్క్ సిటీకి తొలి ముస్లిం మేయర్‌గా మామ్‌దానీ నిలిచారు. ఓల్డ్ సిటీ హాల్ సబ్‌వే స్టేషన్ వద్ద ప్రమాణస్వీకార కార్యక్రమం జరగడం గమనార్హం. భారతీయ మూలాలు ఉన్న మామ్‌దానీ ఆఫ్రికాలో జన్మించారు. న్యూయార్క్ సిటీకి మేయర్‌గా అతిపిన్న వయస్కుడిగా రికార్డు క్రియేట్ చేశారు. మామ్‌దానీ వయసు 34 ఏళ్లు. ఫ్రీ చైల్డ్‌కేర్, ఫ్రీ బస్సులు లాంటి ఎన్నికల హామీలు చేశారాయన. ఉగాండా రాజధాని కంపాలాలో మామ్‌దానీ జన్మించారు. ఫిల్మ్‌మేకర్ మీరా నాయర్, మహమూద్ మామ్‌దానీ దంపతులకు ఆయన పుట్టారు. జోహ్రాన్ ఏడేళ్ల వయసు ఉన్నప్పుడు కుటుంబం న్యూయార్క్‌కు వలస వెళ్లింది. 2018లో అమెరికా పౌరుడిగా ఆయనకు గుర్తింపు వచ్చింది. డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థుల తరపున రాజకీయ ప్రచారం నిర్వహించారు. జోహ్రాన్ భార్య రమా దువానీ.

# రికార్డుస్థాయిలో మద్యం అమ్మకాలు

## నూతన సంవత్సర వేడుకల ప్రభావంతో..

## రూ.172 కోట్ల విలువ కలిగిన మద్యం విక్రయం

**అమరావతి:** రాష్ట్రంలో డిసెంబర్ నెలలో మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. అధికారిక గణాంకాల ప్రకారం డిసెంబర్ 1 నుంచి 31 వరకు మొత్తం మద్యం అమ్మకాలు సుమారు రూ. 2,767 కోట్లుగా నమోదయ్యాయి. గత ఏడాది డిసెంబర్ 2024లో ఇవి రూ. 2,568 కోట్లు ఉండగా, ఈసారి సుమారు 8 శాతం వృద్ధి నమోదైంది. ప్రత్యేకంగా డిసెంబర్ 29, 30, 31 తేదీల్లో అమ్మకాలు భారీగా జరిగాయి. ఈ మూడు రోజుల్లో మాత్రమే 2025లో సుమారు రూ. 543 కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. అదే కాలంలో 2024లో అమ్మకాలు రూ. 336 కోట్లు మాత్రమే ఉండటం గమనార్హం. నూతన సంవత్సర వేడుకలు, సెలవులు ఇందుకు ప్రధాన కారణంగా భావిస్తున్నారు. జిల్లాల వారీగా చూస్తే విశాఖపట్నం జిల్లా డిసెంబర్ నెలలో అత్యధికంగా సుమారు రూ. 178.6 కోట్లు అమ్మకాలతో అగ్రస్థానంలో నిలిచింది. తర్వాత తిరుపతి జిల్లా సుమారు రూ. 169.4 కోట్లు, ఎన్టీఆర్ జిల్లా సుమారు రూ. 155.4 కోట్లు అమ్మకాలతో ముందంజలో ఉన్నాయి. మరోవైపు అల్లూరి సీతారామరాజు జిల్లా సుమారు రూ. 30.7 కోట్లు, పార్వతీపురం మన్యం జిల్లా సుమారు రూ. 35.4 కోట్లు, శ్రీ సత్యసాయి జిల్లా సుమారు రూ. 65 కోట్లు మాత్రమే అమ్మకాలతో తక్కువ స్థాయిలో నిలిచాయి.

# భారీగా పెరిగిన ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయలు ధరలు

**న్యూఢిల్లీ :** విమానాల్లో వినియోగించే ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ ధరలను ప్రభుత్వరంగ చమురు కంపెనీలు భారీగా తగ్గించాయి. విమానయాన రంగానికి ఊరట కల్పిస్తూ ఏటీఎఫ్ ధరలో 7.3 శాతం మేర కోత పెట్టాయి. అదే సమయంలో కమర్షియల్ సిలిండర్ ధరలను రూ.111 చొప్పున పెంచాయి. నెలవారీ మదింపులో భాగంగా అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా చమురు సంస్థలు ఈ ధరల సవరణ చేపట్టాయి. పెరిగిన ధరలు నేటినుంచే అమల్లోకి రానున్నాయి. ధరల సవరణ తర్వాత దిల్లీలో ఏటీఎఫ్ ధర కిలో లీటరుకు రూ.7,353.75 తగ్గి రూ.92,323.02కి చేరింది. అక్టోబర్, నవంబర్, డిసెంబర్‌లలో వరుసగా మూడుసార్లు ఏటీఎఫ్ ధరలను పెంచుతూ వచ్చాయి. చమురు కంపెనీల తాజా నిర్ణయంతో విమానయాన సంస్థలపై ఆర్థికంగా భారం తగ్గనుంది. విమానాలు నడిపేందుకు అయ్యే మొత్తం ఖర్చులో ఏటీఎఫ్‌దే 40 శాతం వాటా. స్థానిక ట్యాక్సుల కారణంగా ఏటీఎఫ్ ధర దేశంలోని ఒక్కో నగరంలో ఒక్కోలా ఉంటుంది. మరోవైపు 19 కేజీల కమర్షియల్ సిలిండర్ ధరను చమురు కంపెనీలు రూ.111 చొప్పున పెంచాయి. తాజా నిర్ణయంతో దిల్లీలో కమర్షియల్ సిలిండర్ ధర రూ.1,691.50కి చేరింది. గత రెండు నెలలుగా ఈ ధరలను చమురు కంపెనీలు తగ్గించుకుంటూ వచ్చాయి. ధరల పెంపు నిర్ణయంతో హోటళ్లు, రెస్టరంట్లపై భారం పడనుంది. అదే సమయంలో ఇంట్లో వాడే ఎల్పీజీ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పూ లేదు. చివరిసారిగా 2025 ఏప్రిల్‌లో రూ.50 చొప్పున పెంచాయి. అంతర్జాతీయ ధరలు, రూపాయి మారకం విలువ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని ఐఓసీ, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం ఏటీఎఫ్, ఎల్పీజీ ధరలను ప్రతినెలా ఒకటో తేదీన సవరిస్తుంటాయి.

# పట్టాలెక్కనున్న వందే భారత్ స్లీపర్ ట్రైన్లు

**ప్రయాణికులకు రైల్వే శాఖ నూతన సంవత్సర కానుక**

**ప్రధాని మోదీ చేతుల మీదుగా రైలు ప్రారంభం**

**రాబోయే 2-3 రోజుల్లో షెడ్యూల్ విడుదల**



**న్యూఢిల్లీ:** ఇండియన్ రైల్వేస్ ప్రయాణికులకు తీపికబురు చెప్పింది. ఈ మేరకు త్వరలోనే వందేభారత్ స్లీపర్ ట్రైన్ల కు అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లుగా రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ గురువారం ప్రకటించారు. అయితే, ఫస్ట్ ట్రైన్ కోల్‌కతా- గౌహతిల మధ్య నడవనుందని పీఎం మోడీ చేతుల మీదుగా ఆ ట్రైన్ ప్రారంభం కానుందని పేర్కొన్నారు. పశ్చిమబెంగాల్- అస్సాం మధ్య నడిచే ఈ వందేభారత్‌లో ఫ్లైట్ టికెట్ ధరల కంటే తక్కువే ఉంటాయని తెలిపారు. రాబోయే 20 రోజుల్లో ఈ రైలు అందుబాటులోకి రానుందని జనవరి 18 నుంచి 19 తేదీల్లో వందేభారత్ స్లీపర్ ట్రైన్ ప్రారంభిస్తామని అన్నారు. రైలు ప్రారంభోత్సవం గురించి ప్రధాని మోదీకి తెలియజేశామని చెప్పారు. రాబోయే 2-3 రోజుల్లో ప్రారంభోత్సవ తేదీ వివరాలను ప్రకటిస్తానని తెలిపారు. ప్రస్తుతం కోల్‌కతా, గౌహతి నగరాల మధ్య విమాన ప్రయాణానికి రూ.6 వేలు నుంచి 8 వేలు ఖర్చవుతోందని అదే వందేభారత్ స్లీపర్‌లో 3 టైర్ ఏసీలో ఫుడ్‌తో కలిపి ఒక ప్రయాణికుడికి రూ.2,300, 2 టైర్ ఏసీ రూ.3 వేలు, 1 టైర్ ఏసీలో రూ.3,600 ఛార్జీలు ఉండొచ్చని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# పొగాకు ప్రియులకు కేంద్రం షాక్

**న్యూ ఢిల్లీ:** ఫిబ్రవరి 1 నుండి పొగాకు ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం మరియు పాన్ మసాలాపై కొత్త సెస్సు విధించనున్నట్లు ప్రభుత్వం నోటిఫై చేసింది. పొగాకు మరియు పాన్ మసాలాపై కొత్త సుంకాలు జీఎస్టీ రేటుకు మించి ఉంటాయి మరియు అటువంటి పాపం వస్తువులపై ప్రస్తుతం విధించబడుతున్న పరిహార సెస్‌ను భర్తీ చేస్తాయి. ఫిబ్రవరి 1 నుండి, పాన్ మసాలా, సిగరెట్లు, పొగాకు మరియు ఇలాంటి ఉత్పత్తులు 40 శాతం జీఎస్టీ రేటును ఆకర్షిస్తుండగా, బిరిస్ 18 శాతం వస్తువులు మరియు సేవల పన్ను ను ఆకర్షిస్తాయి. దీనితో పాటు, పాన్ మసాలాపై ఆరోగ్య మరియు జాతీయ భద్రతా సెస్ విధించబడుతుంది, పొగాకు మరియు సంబంధిత ఉత్పత్తులు అదనపు ఎక్సైజ్ సుంకాన్ని ఆకర్షిస్తాయి. డిసెంబర్‌లో పార్లమెంటు పాన్ మసాలా తయారీపై కొత్త ఆరోగ్య మరియు జాతీయ భద్రతా సెస్ మరియు పొగాకుపై ఎక్సైజ్ సుంకాన్ని విధించడానికి అనుమతించే రెండు బిల్లులను ఆమోదించింది.

# కొత్త సంవత్సరం.. విషాదం

**స్విట్జర్లాండ్‌లో పెను విషాదం.. పేలుడుకు 40 మంది దుర్మరణం**

**హైదరాబాద్‌లో బిర్యాని తిని ఒకరు మృతి.. 15మందికి అస్వస్థత..**

**న్యూఢిల్లీ :** నూతన సంవత్సరం వేళ స్విట్జర్లాండ్‌లో పెను విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ స్కీ రిసార్ట్ నగరం క్రాన్స్ మోంటానాలో ఓ బార్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 40 మంది మృతిచెందినట్లు తెలుస్తోంది. ఈ మేరకు స్థానిక అధికారిక వర్గాలను ఉటంకిస్తూ అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరో 100 మందికి గాయపడినట్లు తెలిపాయి. మృతుల సంఖ్యపై అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. బార్‌లో నూతన సంవత్సర వేడుకలు జరుగుతుండగా అర్ధరాత్రి 1.30 గంటలకు ఈ పేలుడు చోటుచేసుకుంది. పేలుడు ధాటికి భారీగా మంటలు చెలరేగాయి. సమాచారమందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఈ ఘటనలో ఉగ్ర కుట్ర లేదని అధికారిక వర్గాలు వెల్లడించాయి. బాణసంచా కారణంగా ఈ పేలుడు సంభవించి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. స్విస్ ఆల్ప్స్ పర్వతశ్రేణుల నడుమ ఉన్న ఈ క్రాన్స్ మోంటానా నగరం ప్రముఖ పర్యాటక స్థలం. ఏటా డిసెంబరు-జనవరి సమయంలో ఇక్కడ పర్యాటకుల తాకిడి విపరీతంగా ఉంటుంది. గత కొంతకాలంగా ఇక్కడ కార్చిచ్చులు చోటుచేసుకుంటున్నట్లు సమాచారం.

**హైదరాబాద్‌లో బిర్యాని తిని ఒకరు మృతి**



**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా డిసెంబర్ 31 రాత్రి న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ గ్రాండ్‌గా జరుపుకున్నారు. పబ్బులు, క్లబ్బులు, ఫామ్ హౌస్, రిసార్ట్స్ కొంతమంది సొంత రూముల్లో న్యూ ఇయర్ సంబరాలు చేసుకున్నారు. కొత్త ఏడాదిలో కొన్నిచోట్ల విషాదాలు చోటు చేసుకున్నాయి. న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా బిర్యాని తిని ఒకరు మృతి చెందగా, 15 మంది తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషాద ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానినగర్‌లో జరిగింది. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా 17 మంది మద్యం సేవించి చిల్ అయ్యారు. బిర్యానీ తిన్న పాండు(53) అస్వస్థతకు గురై చనిపోయాడు. మరో 15 మంది అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. వాళ్లందరినీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తు న్నారు. ఇదిలా ఉంటే.. హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అనుమానితులను తనిఖీలు చేశారు. ఈ క్రమంలోనే నార్సింగ్‌లో డ్రగ్స్‌తో ఇద్దరు యువకులు పట్టుబడ్డారు. రాజమండ్రికి చెందిన శ్రీనివాస్ కళ్యాణ్, గోవాకు చెందిన విజయ్ డ్రగ్స్ తీసుకున్నారని,వారిని టెస్ట్ చేయగా పాజిటీవ్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు.

# బంగ్లాలో హిందువులపై ఆగని దాడులు

**మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ మరో వ్యక్తి**



**ఢాకా :** బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణ కాండలు ఆగటం లేదు. కొంతమంది మతోన్మాదులు టార్గెట్ చేసి మరీ హిందువులపై దాడులు చేసి చంపేస్తున్నారు. నెలలో నలుగురు హిందువులపై దాడులు జరగటం అక్కడి హిందువులను తీవ్రంగా భయపెడుతోంది. డిసెంబర్ 16వ తేదీన ఓ బట్టల ఫ్యాక్టరీలో పని చేస్తున్న దీపు చంద్రదాస్ అనే యువకుడు మతోన్మాదుల దాడికి గురయ్యాడు. అతడితో పాటు పని చేస్తున్న వారే దారుణానికి ఒడిగట్టారు. కొట్టి చంపేసి, చెట్టుకు వేలాడదీసి కాల్చేశారు. దైవ దూషణకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఈ ఘోరం చేశారు. ఈ సంఘటన జరిగిన వారం రోజులకే రాజ్‌భరీలోని హోసయ్‌దంగ గ్రామానికి చెందిన 29 ఏళ్ల అమ్రిత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే యువకుడిని మతోన్మాదులు దారుణంగా కొట్టి చంపేశారు. దొంగతనాలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఈ ఘోరానికి ఒడిగట్టారు. 29వ తేదీన సైల్‌హెట్ సదర్ కాదిర్‌పురకు చెందిన భజేంద్ర బిశ్వాస్ అనే 40 ఏళ్ల వ్యక్తి తనతో పాటు పని చేసే యువకుడి చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. ఆ యువకుడు భజేంద్రను తుపాకితో కాల్చి చంపేశాడు. పొరపాటున తుపాకీ పేలటంతో ఈ దారుణం జరిగిందని పోలీసులకు చెప్పాడు.మూడు సంఘటనల నుంచి తేరుకోక ముందే మరో సంఘటన జరిగింది. డిసెంబర్ 31వ తేదీన ఖోకన్ దాస్ అనే హిందూ వ్యక్తి మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యాడు. ఆస్పత్రి బెడ్‌పై ప్రాణాలతో పోరాడుతూ ఉన్నాడు. షరియాత్పూర్ జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. నిన్న రాత్రి ఖోకన్ దాస్ ఇంటికి వెళుతూ ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే ఓ గ్యాంగ్ అతడిపై కత్తులతో దాడి చేసింది. విచక్షణా రహితంగా పొడిచేసింది. తర్వాత అతడిపై గ్యాంగ్ సభ్యులు కిరోసిన్ పోసి నిప్పంటించారు. అక్కడినుంచి పారిపోయారు. స్థానికులు అతడ్ని గుర్తించి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# అండర్ వరల్డ్ డాన్ ఇంట్లో సోదాలు

**మనీలాండరింగ్ కేసులో ఈడీ దాడులు**

**భారీగా లెక్క చూపని బంగారం, వజ్రాలు, నగదు పట్టివేత**

**న్యూఢిల్లీ :** మనీలాండరింగ్ కేసుకు సంబంధించి స్వర్వప్రియ విహార్ ప్రాంతంలో ఉన్న అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ యాదవ్, అతని అనుచరుల ఇండ్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో కళ్లు చెదిరేలా డబ్బులు, బంగారు నగలు బయటపడ్డాయి. లెక్కల్లో చూపించని రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల విలువైన బంగారు, వజ్రాలు ఉన్న సూట్‌కేసు,35 కోట్ల రూపాయల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఈ మొత్తం కలిపి సుమారు రూ.48 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఈడీ తెలిపింది. ప్రస్తుతం అమన్ కుమార్, ఇందర్జీత్ సింగ్ పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొంతమంది రాజకీయ నాయకుల అండతో ఇందర్జీత్ ప్రైవేట్ ఫైనాన్షియర్లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ డబ్బులు కూడబెట్టినట్లు సమాచారం. ఇందర్జీత్ సింగ్ జంఇ కేంద్రంగా కార్యాకలాపాలు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సోదాల సందర్భంగా డబ్బును లెక్కించడానికి బ్యాంక్ అధికారులు కౌంటింగ్ మిషన్ తెప్పించినట్లు తెలుస్తుంది. సందర్జీత్ యాదవ్, అతని అనుచరులపై హర్యానా, యూపీ రాష్ట్రాల్లో 15కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నాడన్న కారణంగా ఆయుధాల చట్టంతో పాటు ఇతర కేసులు నమోదు చేసి, చార్జిషీట్లు కూడా దాఖలు చేశారు అధికారులు. ప్రస్తుతం ఈ డబ్బుల, నగలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





# రాజస్థాన్‌లో ఉగ్రకుట్ర భగ్నం

**150 కేజీల అమ్మోనియం నైట్రేట్ సీజ్**

**జయపుర :** రాజస్థాన్‌లో ఉగ్రవాదులు భారీ ఉగ్రకుట్రకు పన్నాగం పన్నారు. పెద్ద స్థాయిలో బాంబు పేలుళ్లకు ప్లాన్ చేశారు. అయితే, పోలీసులు అప్రమత్తం అవ్వటంతో ఉగ్రకుట్ర భగ్నం అయింది. టోంకోలో ఓ మారుతీ కారులో తరలిస్తున్న 150 కేజీల అమ్మోనియం నైట్రేట్‌ను పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఎంతో తెలివిగా ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండేందుకు యూరియా బస్తాల్లో అమ్మోనియం నైట్రేట్‌ను తరలించడానికి ప్రయత్నించారు. అమ్మోనియం నైట్రేట్‌తో పాటు 200 దాకా ఎక్స్‌ప్లోజివ్ బ్యాటరీలు, 1100 మీటర్ల పొడువైన వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అనుమానితులను అరెస్ట్ చేశారు. వారిని సురేంద్ర, సురేంద్ర మోచీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# తిరుమల లడ్డూకు భలే గిరాకీ

**తిరుమల :** గత ఏడాది తిరుమలలో లడ్డూ ప్రసాదాలను రికార్డు స్థాయిలో విక్రయించారు. 2024తో పోలిస్తే 2025లో 10 శాతం అదనంగా భక్తులకు విక్రయించినట్లు టిటిడే తెలిపింది. 2024లో 12.15 కోట్ల లడ్డూలు అమ్మగా.. 2025లో ఆ సంఖ్య 13.52 కోట్లకు చేరినట్లు వెల్లడించింది. గత దశాబ్దకాలంలో ఎన్నడూ లేనివిధంగా డిసెంబర్ 27న 5.13 లక్షల లడ్డూలను భక్తులు కొనుగోలు చేశారని పేర్కొంది. ఏడాదిగా ప్రతిరోజూ 4 లక్షల వరకు లడ్డూలను తయారుచేస్తున్నట్లు టిటిడే తెలిపింది. ముఖ్యమైన రోజుల్లో 8 లక్షల నుంచి 10 లక్షల లడ్డూలు భక్తులకు అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది.

# ముంబైలో భారీగా బంగారం స్వాధీనం

**ఇద్దరు విదేశీ మహిళల వద్ద 32.79 కేజీల బంగారం పట్టివేత**



**ముంబై :** నగరంలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. విదేశాల నుంచి వచ్చిన ఇద్దరు మహిళా ప్రయాణికుల నుంచి దాదాపు 32.79 కేజీల బంగారాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ బంగారం విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.19.15 కోట్లు ఉంటుందని కస్టమ్స్ అధికారులు వివరించారు. ఆఫ్రికన్ దేశాల నుంచి ఈ ఇద్దరు మహిళలు వచ్చారని చెప్పారు. వీరిద్దరు వేర్వేరుగా విదేశాల నుంచి వచ్చారన్నారు. ఛత్రపతి శివాజీ విమానాశ్రయంలో దిగిన వీరు.. తీరు అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రయాణికులను అదుపులోకి తీసుకుని.. తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. సదరు మహిళల లోదుస్తులతోపాటు లగేజీలో భారీగా బంగారం దాచినట్లు గుర్తించామని కస్టమ్స్ అధికారులు వివరించారు. వీరిద్దరిని అరెస్ట్ చేశామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి.. విచారిస్తున్నామని కస్టమ్స్ అధికారులు చెప్పారు.

# కొత్త ఏడాదిలోనూ ధరల పరుగు

**స్వల్పంగా పెరిగిన బంగారం..తగ్గిన వెండి**



కొత్త సంవత్సరం తొలి రోజునే బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. గత మూడు రోజుల బేరిష్ ట్రెండ్‌కు బ్రేకులు చెబుతూ గురువారం పసిడి ధర స్వల్పంగా పెరిగింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 11.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర నిన్నటితో పోలిస్తే స్వల్పంగా పెరిగి రూ.1,35,060కు చేరుకుంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా సుమారు రూ.150 మేర పెరిగి రూ.1,23,800కు చేరుకుంది. వెండి ధర మాత్రం మరింతగా తగ్గింది. కిలో వెండి రేటు నిన్నటితో పోలిస్తే సుమారు రూ.1000 మేర తగ్గి రూ.2,38,000కు చేరుకుంది. సుంకాల ప్రభావం, ఫెడ్ వడ్డీ రేటు కోతపై పెరుగుతున్న అంచనాలు, కేంద్ర బ్యాంకుల పసిడి కొనుగోళ్లు వంటివి బంగారానికి మళ్లీ డిమాండ్ పెంచుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే, నేడు ట్రేడింగ్ ఓ మోస్తరుగా ఉండటంతో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కూడా ఆ మేరకు పరిమితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అయితే రోజులు గడిచే కొద్దీ మళ్లీ వీటి ధరలు మళ్లీ పెరగడం పక్కా అని చెబుతున్నారు.


# భారత ఉద్యోగులకు అమెజాన్ ఊరట

**హెచ్-1బీ వీసాల ఆలస్యం..**

**మార్చి వరకు వెసలుబాటు**

**న్యూ ఢిల్లీ :** హెచ్-1బీ వీసా అపాయింట్‌మెంట్ కోసం వేచి చూస్తూ భారత్‌లో ఉండిపోయిన తమ ఉద్యోగులకు అమెజాన్ ఊరట కలిగించే విషయం చెప్పింది. ఆరు రోజుల ఆఫీసు నిబంధనను సడలించి, మార్చి వరకు రిమోట్‌గా పనిచేసేందుకు వెసులుబాటు కలిగించింది. ఇందుకు కొన్ని షరతులు విధించినట్లు సమాచారం. ఈ మేరకు సంబంధిత ఉద్యోగులకు అడ్వైజరీ పంపినట్టు తెలిసింది. హెచ్-1బీపై అమెరికాలో పనిచేస్తూ వివిధ కారణాలతో భారత్ వచ్చిన అమెజాన్ ఉద్యోగులు.. వీసా అపాయింట్‌మెంట్‌లో జాప్యం కారణంగా ఇక్కడే ఉండిపోయారు. ఇలా డిసెంబర్ 13 నాటికి భారత్‌కు వచ్చి, రీషెడ్యూల్ వీసా అపాయింట్‌మెంట్ కోసం వేచిచూస్తున్న ఉద్యోగులకు ఈ ఏడాది మార్చి 2 వరకు ఇంటి నుంచే పని చేసుకునేందుకు అమెజాన్ అనుమతి ఇచ్చింది. ఈ సమయంలో కోడింగ్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, సంబంధిత వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకోవడం లేదా కస్టమర్లతో మాట్లాడటం వంటివి చేయకూడదని స్పష్టంగా పేర్కొన్నట్లు సమాచారం. వీటితోపాటు భారత్‌లో ఉన్న అమెజాన్ కార్యాలయాలకు వెళ్లకూడదని ఆదేశించింది. హెచ్-1బీ వీసా అపాయింట్‌మెంట్‌లో జాప్యం కారణంగా అమెజాన్‌తో పాటు గూగుల్, యాపిల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు సమస్యలను ఎదుర్కొంటున్నాయి. వీసా రీ-ఎంట్రీ ప్రక్రియకు నెలల సమయం పట్టే అవకాశం ఉందని, అందుకే అమెరికాను వీడి బయటకు వెళ్లొద్దని గూగుల్ ఇటీవల తన ఉద్యోగులకు సూచించిన విషయం తెలిసిందే.





సంపాదకీయం

# అసెంబ్లీ ముందుకు నీటి తగాదాలు

గురువారం 2వ తేదీనుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేవలం నీటి జలాలలపై మళల్ఈ పంచాయితీకి బిఆర్ఎస్ సిద్ధం అవుతోంది. కృష్ణా,గోదావరి జలాల విషయంలో ఎపి ప్రభుత్వం, కేంద్రం అనుసరిస్తున్న తీరును ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం అవుతోంది. రేవంత్ సర్కార్ కూడా నదీజలాల వాటా విషయంలో పదేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేసిందని నిలదీసేందుకు వ్యూహాలను సిద్దం చేసింది. మొత్తంగా మరోమారు అసెంబ్లీ వేదికగా నీటిమంటలు చూడబోతున్నాం. విభజన తరవాత రెండు రాష్ట్రాల్లో కలిసి పురోగించాలని అనుకున్నా..నీటి కయ్యాలతో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ నేతలు మంటలు పెట్టాలని చూస్తున్నారు. నదీ జలాలలను ఉపయోగించడంలో ఉమ్మడి ఎపిలో కాని, విడివడ్డాక కానీ పాలకులకు దూరదృష్టి లేకపోవడంతో రాజకీయాలు ముసురుకుంటున్నారు. వృధా జలాలలను కాపాడుకునే బదులు, ఇరు రాష్ట్రాల్లోనూ పాలకులు రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పోలవరం పదేళ్లయినా పూర్తి కాలేదు. దీనిని ఇంకా సాగతీస్తున్నారు. జగన్ హయాంలో బటన్ నొక్కుడు, ప్యాలెల్‌లు కట్టడం, ఇసుక, మద్యం మాఫియాలతో గడిపారు. రాజధాని, పోలవరంలను పూర్తిగా విస్మరించారు. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే పద్దతిలో పోలవరం ఇతర ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల తదితర ప్రాజెక్టులతో ప్రజల్లో విభేదాలు సృష్టించే ప్రయత్నాల్లో ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలిపోవడం ఒక ఎత్తయితే దానిని నిర్వహించే స్థోమత లేకుండా లక్షల కోట్లు వృధా చేశారు. ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. ఇలా దూరదృష్టి లేని పాలకుల వల్ల నీటి సమస్యలు వస్తున్నాయి. పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టు లక్ష్యం గోదావరి జలాలనే కాదు కృష్ణా జలాలను సైతం కొల్లగొట్టడమే అని ఇప్పుడు బిఆర్ఎస్ వాదిస్తోంది. అయితే గతంలో జగన్ సిఎంగా ఉండగా రాయలసీమను రతనాల సీమ చేస్తామని కెసిఆర్ అన్న మాటలను మరచిపోరాదు. ఇప్పుడు ఆ దిశగానే ఏపీ సర్కారు ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నది. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టులో చేసిన ప్రతిపాదనల్లో స్వల్ప మార్పులతో యథాతథంగా కొనసాగించడమే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నదని బిఆర్ఎస్ వాదనగా ఉంది. ఇప్పటికే శ్రీశైలం నుంచి బనకచర్లకు దొడ్డిదారిలో నీటిని తరలించుకుపోతున్న ఏపీ.. అదే శ్రీశైలం బ్యాక్‌వాటర్ ఆధారంగా నిర్మించిన వెలిగొండ ప్రాజెక్ట్‌లోని ఓ భాగమైన నల్లమల సాగర్‌కు పోలవరం నుంచి నీటిని తరలించాలని పఎ÷-లాన్‌చేసిందన్నది బిఆర్ఎస్ నేతల ఆరోపణగా ఉంది. అంతేకాదు భవిష్యత్తులో బనకచర్ల లింక్‌ను కూడా పూర్తి చేస్తామని చెప్పకనే చెబుతున్నది. ఇందులో భాగంగా 200 టీఎంసీలు తరలించాలనుకున్న ఏపీ.. ఇప్పుడు పీఎన్ లింక్‌లోనూ అంతే మొత్తంలో నీటిని తరలించుకు పోనున్నది. పీఎన్ లింక్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లను పిలిచింది. లింక్‌లో భాగంగా పోలవరం కుడికాలువ నుంచి మొదటిదశలో ప్రకాశం బరాజ్‌కు, రెండో దశలో ప్రకాశం బరాజ్ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు జలాలను తరలించాల్సి ఉంటుంది. ప్రకాశం బరాజ్ నుంచి జలాలను ఈ రిజర్వాయర్‌కు తరలించే కాలువ నాగార్జునసాగర్ కుడికాలువను దాటుకొని వెళ్లాల్సి ఉంటుంది. నాగార్జునసాగర్ కుడికాలువ దాదాపు 202 కి.మీ పైగా ఉంటుంది. అందులో 80 కి.మీ పాయింట్ వద్ద పీఎన్ లింక్ కెనాల్, సాగర్ కుడికాలువలు కలుస్తాయి. ఏపీ సర్కారు గతంలోనే కుడికాలువను ఆ పాయింట్ నుంచి మరింత విస్తరించి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానిస్తామని వెల్లడించిందన్నది బిఆర్ఎస్ వర్గాలు చేస్తునన వాదన. నిజానికి ఇదంతా వృధా జలాల ఉపయోగమే అని ఎపి వాదిస్తోంది. ప్రస్తుతం మాత్రం పీఎన్ లింక్ కెనాల్‌ను సాగర్ కుడికాలువతో కలుపబోమని, అక్విడెక్ట్ ద్వారా జలాలను తరలిస్తామని చెబుతున్నది. పరిమితులకు మించి పోలవరం కుడి కాలువ, పోతిరెడ్డిపాడు కాలువల తదితర నిర్మాణాలు, వివిధ ప్రాజెక్టులతో చేసిన అనుసంధానాల వల్ల ఎపి జలదోపిడీ చేస్తున్నా అధికార కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నది ఆరోపణ. భవిష్యత్‌లో గోదావరి జలాలనే కాదు సాగర్ నుంచి కృష్ణా జలాలను కూడా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలించే అవకాశమున్నది. ప్రస్తుతం బొల్లాపల్లి రిజర్వాయర్‌ను 173 టీఎంసీలతో చేపడుతున్నా, భవిష్యత్‌లో 400 టీఎంసీలకు పెంచుకునే వెసులుబాటు ఉందని అంటోంది. బొల్లాపల్లితో అనుసంధానిస్తే కృష్ణాకు సంబంధించి అతిపెద్ద రిజర్వాయర్ ఏపీకి అందుబాటులోకి వస్తుంది. ఈ నేపథ్యంలోనే పీఎన్ లింకుతో అనుసంధానించేందుకు ఏపీ లోపాయికారీగా ప్రణాళికలను సిద్ధం చేస-్తున్నది. సూటిగా చెప్పాలంటే కృష్ణా జలాలకు సాగర్ నుంచి కూడా గండికొట్టే అవకాశం ఏపీకి దక్కుతుందని బిఆర్ఎస్ వాదనగా ఉంది. ఇదే అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే గాకుండా నిలదీయాలన్నది బిఆర్ఎస్ వ్యూహంగా ఉంది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ ద్వారా ఏపీ ఏటా కేటాయింపులకు మించి కృష్ణా జలాల దోపిడీకి పాల్పడుతున్నది. చెన్నైవాసుల దాహం తీర్చేందుకు మానవతా దృక్పథంతో కృష్ణా బేసిన్‌లోని నాటి కర్నాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఏపీ రాష్ట్రం 5 టీఎంసీల చొప్పున 15 టీఎంసీల నీటిని అందివ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ నీటి సరఫరా బాధ్యతను కృష్ణా బేసిన్‌లో దిగువన ఉన్న ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి కట్టబెట్టాయి. మిగుల జలాల నుంచి ఏటా ఒప్పందం మేరకు నీటిని చెన్నైకి ఇవ్వాల్సి ఉంది. అంతవరకు బాగానే ఉన్నా ఆచరణలో మాత్రం పెద్దన్నపాత్ర ముసుగులో చెన్నైకి తీరని ద్రోహాన్ని తలపెట్టడం మొదలుపెట్టింది. ఉమ్మడి పాలకులు కృష్ణా జలాలను జలదోపిడీకి తెరలేపారన్నది వాదన. ఇప్పటివరకు శ్రీశైలం నుంచే కృష్ణాజలాలను కొల్లగొడుతున్న ఏపీ, ప్రస్తుతం సాగర్ నుంచి కూడా కృష్ణా జలాలను మళ్లించేందుకు సిద్ధమైందన్న వాదనతో బిఆర్ఎస్ ముందుకు వస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీలో అటు అధికార, విపక్షాల మధ్య నీటి మంటలు చెలరేగనున్నాయి.



**కంచర్ల అచ్యుత్ రావు**
ఎడిటర్

# ఆహార భద్రతకు అదనపు భరోసా

**రేషన్‌కార్డుదారులకు పరిపుష్టి పోషకాల చెక్కి గోధుమపిండి**

**ప్రతినెలా రూ. 20కే కిలో గోధుమ పిండి పంపిణీ**

**లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి**

**రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఎస్.ఢిల్లీరావు**



**విజయవాడ:** రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) ద్వారా ఆహార భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో రేషన్‌కార్డు దారులకు ప్రభుత్వం రూ.20కే కిలో చెక్కి గోధుమపిండి అందిస్తోందని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఎస్.ఢిల్లీరావు తెలిపారు. విజయవాడ అర్బన్ పరిధిలోని పటమట, ఏపీఐఐసీ కాలనీలోని చౌక ధరల దుకాణంలో కార్డుదారులకు గురువారం చెక్కి గోధుమపిండి పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ వీసీ, ఎండీ ఎస్.ఢిల్లీరావు.. పౌర సరఫరాల డైరెక్టర్ ఆర్.గోవిందరావు, ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా ఎస్.ఢిల్లీరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు ప్రత్యేక సమావేశంలో చేసిన సూచనలు దిశానిర్దేశానికి అనుగుణంగా కొత్త సంవత్సరం ప్రారంభం రోజున సంక్రాంతికి ముందు ఓ మంచి కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. మంచి రాయితీతోనే నాణ్యమైన, పోషకాలతో కూడిన గోధుమ పిండిని అందించడం జరుగుతోందన్నారు. ప్రతినెలా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన 1,850 మెట్రిక్ టన్నుల గోధుమలను తీసుకొని ప్రస్తుతం గోధుమపిండి సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రోలర్ మిల్లింగ్‌తో పోల్చితే స్టోన్ గ్రైండింగ్ వల్ల ఫైబర్ వంటివి తగ్గిపోకుండా ఉంటాయని.. ఈ నేపథ్యంలో మిల్లింగ్ సమయంలో పోషకాలు ఎక్కువగా నష్టపోకుండా ఉండేలా చర్యలు తీసుకొని చిక్కి గోధుమపిండిని అందిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజు జిల్లా ప్రధాన కేంద్రాల్లో సరఫరా చేస్తున్నామని.. దశల వారీగా కార్యక్రమాన్ని విస్త ృతం చేయనున్నట్లు వెల్లడించారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని, రేషన్ పంపిణీలో ఏవైనా సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పౌర సరఫరాల డైరెక్టర్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత చట్టం, 2013 మార్గదర్శకాలకు అనుగుణంగా లబ్ధిదారులకు వివిధ సరుకులు పంపిణీ చేస్తున్నామని.. ఇప్పుడు మరో అడుగు ముందుకేసి ప్రభు త్వం నాణ్యమైన పోషక సహిత గోధుమపిండిని అందిం చడం జరుగుతోందన్నారు. మిల్లింగ్, ప్యాకింగ్, రవాణా ఇలా ప్రతి దశలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వం పేదల క్షేమం, సంక్షేమం లక్ష్యంగా ఎప్పటికప్పుడు ప్రత్యేక కార్యక్రమా లను పట్టాలకెక్కిస్తోందని.. వీటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, ఏఎస్‌వో శ్రీనివాసులు నాయుడు, జిల్లా డీలర్ల అసోసియేషన్ కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ శివప్రసాద్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న నివాసంలో నూతన సంవత్సర సందడి



**నర్సీపట్నం:** నూతన సంవత్సరం పురస్కరించుకొని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నివాసం గురువారం ఉదయం నుండి జనసంద్రంగా మారింది. 2026 ఆగమనాన్ని పురస్కరించుకుని స్పీకర్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు ప్రముఖులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ముఖ్యంగా, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం. రమేష్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన స్పీకర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మరోవైపు ఉదయం నుంచే వివిధ శాఖలకు చెందిన అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు స్పీకర్ నివాసానికి చేరుకున్నారు. వీరిలో అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, నర్సీపట్నం జడ్పీటీసీ రమణమ్మ,జడ్పీ సీఈవో నారాయణమూర్తి, నర్సీపట్నం ఆర్డీవో వి.వి. రమణ, డీఎస్పీ శ్రీనివాసరావు, నర్సీపట్నం తహసీల్దార్ రామారావు తదితరులు స్పీకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీల గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, స్పీకర్ అయ్యన్నకు, శ్రీ నూకాలమ్మ అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, మహిళలు, పెద్ద ఎత్తున తరలివచ్చి అయ్యన్నకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## బాడీ బిల్డింగ్ పోటీల్లో ఇంజనీరింగ్ విద్యార్థికి గోల్డ్ మెడల్

**నర్సీపట్నం:** ఉత్తరాంధ్ర జిల్లాల స్థాయిలో సింహాచలంలో ఇటీవల నిర్వహించిన జోనల్ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో నర్సీపట్నానికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థి ఆదిశేషు గోల్డ్ మెడల్ సాధించి తన ప్రతిభను చాటుకున్నాడు. స్థానిక జివిఆర్ హెల్త్ జిమ్‌కు చెందిన ఆదిశేషు 55 కేజీల విభాగంలో పాల్గొని ఫైనల్స్‌కు చేరిన ఆరుగురిలో విజేతగా నిలిచాడు. ఈ పోటీల్లో అతడు 110 కేజీల బరువులు ఎత్తి అందరి ప్రశంసలు అందుకున్నాడు. ఈ ఘన విజయం సాధించిన ఆదిశేషును గురువారం శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేకంగా అభినందించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న ఆదిశేషును పలువురు అభినందించారు. జివిఆర్ హెల్త్ జిమ్ కోచ్ పురుషోత్తం మాట్లాడుతూ, తన వద్ద శిక్షణ పొంది గోల్డ్ మెడల్ సాధించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. భవిష్యత్తులో ఆదిశేషు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

**శ్రీ భద్రకాళి టైల్స్, మార్బుల్ గ్రానైట్ యూనియన్**

## న్యూ ఇయర్ క్యాలెండర్ ఆవిష్కరణ



**తుని:** శ్రీ భద్రకాళి టైల్స్, మార్బుల్ గ్రానైట్ వర్కర్స్ సంక్షేమ సంఘం సభ్యులు ఆధ్వర్యంలో స్థానిక భద్రకాళి అమ్మవారి ఆలయం వద్ద గురువారం నిర్వహించిన క్యాలెండర్ ఆవిష్కరణలో టైల్స్ షాప్ ఓనర్స్ గరగా సీతారాం, పొడగట్ల శ్రీను, దేగల నానాజీ, తోట శ్రీను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ... ముందుగా సంఘం సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సంఘం సభ్యులు అందరూ కలిసికట్టుగా ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. సంఘానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియజేశారు. అనంతరం సంఘం సభ్యులకు నూతన సంవత్సర క్యాలెండర్, స్వీట్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు వెలగా శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దాసరి విజయ్, సెక్రటరీ వనమాల రాంబాబు, జాయింట్ సెక్రటరీ సిద్దాన సతీష్, కోశాధికారి గర్లంక శివ, సాధు దుర్గా ప్రసాద్, చందక మణి లోవకృష్ణ, పొన్నగంటి ఈశ్వరరావు, రామకృష్ణ, అన్నవరం సోంబాబు, బొడ్డు రామకృష్ణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జనవరి 17న 'స్వచ్ఛ రథం' పథకం ప్రారంభం

### - జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, (మనసులోమాట) జనవరి 01:** రాష్ట్ర గ్రామీణ ప్రాంతాలలో పొడి చెత్త మరియు ప్లాస్టిక్ వ్యర్థాల సమర్థ నిర్వహణ లక్ష్యంగా "స్వచ్ఛ రథం" పథకాన్ని జనవరి 17వ తేదీన జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీ రాజ్ & గ్రామీణ అభివ ృద్ధి కమిషనర్ మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. గ్రామాలలో ఉత్పత్తి అయ్యే పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన స్వఛ్ఛ రథం, వస్తు మార్పిడి (Barter) విధానంలో పనిచేస్తూ, ప్రజలు ఇచ్చే పొడి చెత్తకు బదులుగా నిత్యావసర సరుకులు అందిస్తుందని కలెక్టర్ వివరించారు. ఈ పథకం ద్వారా గ ృహాల్లో చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసే అలవాటు పెంపొందడంతో పాటు గ్రామీణ పారిశుధ్యం, పర్యావరణ నాణ్యత మెరుగుపడుతుందన్నారు. విజయనగరం జిల్లాలోని 27 మండలాలకు ఒక్కో "స్వచ్ఛ రథం" చొప్పున నెలవారీ అద్దె విధానంలో ఆపరేటర్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో ఉపయోగించిన వాహనాలకు నెలకు రూ.20,000/- నుండి రూ.25,000/- వరకు అద్దె చెల్లించబడుతుందని, ఈ పథకం ఖర్చులు 15వ ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్స్ (శానిటేషన్ కంపోనెంట్) నుండి భరించబడతాయని పేర్కొన్నారు. ఈ పథకంలో పాల్గొనదలచిన ఔత్సాహికులు తమ దరఖాస్తులను జిల్లా పంచాయితీ అధికారి, విజయనగరం వారికి ఈ నెల 7వతేదీ లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోరారు. అందిన దరఖాస్తులను జిల్లా స్థాయి కమిటీ పరిశీలించి అర్హులైన ఆపరేటర్లను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనకాపల్లి ఎం.పీ



**నర్సీపట్నం ,జనవరి 1 (మనసులో మాట)..** నూతన సంవత్సరం 2026 సందరరేగా గౌరవ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి నివాసంలో గురువారం రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ గారు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందరరేగా స్పీకర్ గారికి పుష్పగుఛరే అందించి శాలువాతో సత్కరించారు. ఇరువురు నేతలు కాసేపు ఆప్యాయంగా మాట్లాడుకుంటూ అనకాపల్లి జిల్లా అభివ ృద్ధి,ప్రజాసంక్షేమ కార్యక్రమాలు రానున్న కాలంలో చేపట్టాల్సిన కీలక ప్రాజెక్టులపై చర్చించారు.అనంతరం స్పీకర్ గారు ఏర్పాటు చేసిన విందులో ఎంపీ సి.ఎం రమేష్ గారు పాల్గొన్నారు.

## రేపటి నుంచి రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ



**కోటవురట్ల(మనస్సులో మాట) జనవరి1:** కోటవురట్ల మండలంలో ఈనెల 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు పంపిణీ చేయనున్నట్లు కోటవురట్ల తహసిల్దార్ తిరుమలబాబు తెలిపారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆయన గురువారం మాట్లాడారు. స్థానిక ప్రజా ప్రతినిధుల చేతుల మీదగా 11 గ్రామాల్లో E-KYC తీసుకుని రైతులకు పాస్ పుస్తకాలను అందజేస్తామన్నారు. ప్రతిరోజు ఒక గ్రామంలో రైతు సదస్సు నిర్వహించి పాస్ పుస్తకాలు అందజేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం రాజముద్రతో పాస్ పుస్తకాలను ప్రింట్ చేసి సరఫరా చేసిందని, మరో 10 గ్రామాల్లో రీ సర్వే జరగాల్సి ఉందన్నారు. మూడు గ్రామాల్లో రీ సర్వే చురుగ్గా సాగుతుందన్నారు. మరో మూడు నెలల్లో మొత్తం భూముల రీసర్వే పూర్తవుతుందన్నారు. గతంలో ఇచ్చిన పట్టాదారు పాసుపుస్తకాలు రైతులు తిరిగి అప్పగించాలన్నారు. పాస్ పుస్తకాల జారీకి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

## డీఈఓ ను శుభాకాంక్షలు తెలిపిన పిఆర్టియు నాయకులు



**డుంబ్రిగుడ, జనవరి1, మనసులో మాట:** మండల కేంద్రంలో గురువారం సందర్శించిన డీఈఓ రామకృష్ణ కు స్థానిక ఎంఈఓ 2 జి గేన్ను, పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం ఆయనకు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందరరేగా డిఇఓ మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈ ఏడాది గిరి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు పాటుపడాలని ఆయన సూచించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో గిరి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఏ చిన్ని బాబు, కార్యదర్శి పోలన్న, నాయకులు ఎస్ రాజు, టి రాజు, ఏ కిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జివిఎంసి జోన్ 10 కార్యాలయం ప్రారంభం

### ముఖ్య అతిధిగా హజరైన అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి, జనవరి 1 (మనసు లో మాట):** అనకాపల్లి జీవీఎంసీ జోన్ 7 నుంచి జోన్ 10 కి మారిన సందర్భంగా అనకాపల్లి జోనల్ కార్యాలయం గురువారం ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ హజరయ్యారు. ముందుగా జోనల్ కార్యాలయాన్ని జీవీఎంసీ కమిషనర్ చే ప్రారంభించడం జరిగింది. అనంతరం జీవీఎంసీ ఆఫీస్ పరిసరాలు, చెత్త డంపింగ్ యార్డ్ ని కూడా పరిశీలన చేశారు. తదనంతరం ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అందరి సహకారం తో అనకాపల్లి ని సుందరకరంగా తీర్చిదిద్దవచ్చన్నారు. దానికోసం ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తే తద్వారా ప్రజలకు మేలైన అభివృద్ధి చేయచ్చన్నారు. కొన్ని పరిస్థితుల్లో కఠినమైన నిరయాలు తీసుకోవాలని, పరిధి దాటి అయినా సరే సమస్యని పరిష్కరించాలని, దానివల్ల ఒకరిద్దరు వ్యతిరేకించిన పరవాలేదు కానీ దానివల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంద న్నారు. త్వరలోనే జీవీఎంసీ కార్యాలయానికి కొత్త బిల్డింగు నిర్మించడం జరుగుతుందన్నారు. అలాగే ఇక్కడ ఉన్న డంపింగ్ యార్డ్ అతి త్వరలోనే తరలించే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో ఉన్న జోన్లన్నిటి కన్నా అనకాపల్లి జోన్ లోనే ఎక్కువ టాక్స్ కలెక్ట్ చేసిన సంబంధిత అధికారులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆదికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రహదారి నిబంధనలను విధిగా పాటించాలి

### జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల గోడ పత్రికలను, కరపత్రాలు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అవిష్కరణ



**అనకాపల్లి,జనవరి 01 (మనసు లో మాట) :** రహదారిపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సూచించారు. గురువారం కలెక్టరేట్ లో తన కార్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ప్రారంభించి, గోడ పత్రికలను, కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారిపై జాగ్రత్తగా వాహనాన్ని నడపడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని, జరుగుతున్న ప్రమాదాలలో 90 శాతం నిబంధనలు పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తమ కుటుంబాలను, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి 01 నుంచి నుంచి 31 వరకు జరుగుతాయని, ఈ నెల రోజుల పాటు రహదారి భద్రతా నియమాలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ వర్గాల ప్రజలకు, వాహన చోదకులకు విస్త ృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా కమిషనర్ జి. మనోహర్, మోటారు వాహన ఇన్స్పెక్టర్లు, సహాయ మోటారు వాహన ఇన్స్పెక్టర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుందరపు కు వెల్లువెత్తిన నూతన సంవత్సర శుభాకాంక్షలు

### - ఎమ్మెల్యే సుందరపు మొక్కను అందిస్తున్న మొల్లేటి వెంకట బోగేష్



**మునగపాక, జనవరి 1, మనసులో మాట..** ఎలమంచిలి నియోజవర్గం అచ్యుతాపురం మండలం ఎస్ టి బి ఎల్ ఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ నూతన సంవత్సర వేడుకల సందరరేగా శు భాకాంక్షలు వెల్లువెత్తాయి.గురువారం అచ్చుతాపురం మండలంలో ఎస్ టి బి ఎల్ లో ఎమ్మెల్యే గారు నివాసం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గంలో అధికారులు ప్రాంత ప్రజలు, యువకులు కూటమి నాయకులు కార్యకర్తలు ఆయన్న కలిసి పూలమాలలు, పుస్తకాలు. శాలువాలతో సత్కరించారు. ?ఈ సందరరేగా ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకు మార్మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఎలమంచిలి నియోజకవర్గ అభివ ృద్ధికి మరింత క ృషి చేస్తానని పేర్కొన్నారు. మరియు నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలిపిన ఎలమంచిలి నియోజకవర్గంలో అధికారులకు కూటమి నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో జనసేన మునగపాక మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, ఎలమంచిలి నియోజకవర్గం టిడిపి నేత దొడ్డి శ్రీనివాసరావు, పార్టీ పల్లి బాపూజీ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు మొల్లేటి వెంకట బోగేస్, మాజీ ఎంపీటీసీ పాలిపినీ సత్యనారాయణ, మునగపాక పిఏసిఎస్ డైరెక్టర్ పాలిపిని రాము, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల చంద్రమోహన్, వాడ్రాపల్లి నేతలు సూరిశెట్టి శివ, సూరిశెట్టి పరమేశ్వరరావు, సూరిశెట్టి అప్పలనాయుడు, సుందరపు వెంకట కనక అప్పారావు, ఆడారి భాస్కరరావు, గనీరెడ్డి సూరప్పారావు, వివిధ శాఖల అధికారులు పెద్ద ఎత్తున జనసేన పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మునగపాక మండల టిడిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**మునగపాక, జనవరి ఒకటి, మనసులో మాట..** మునగపాక మండల తెలుగుదేశం పార్టీ ఆఫీసులో హ్యాపీ న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చేసుకోవడం జరిగినది. 2025 సంవత్సరంనకు వీడ్కోలు చెప్పి 2026 సంవత్సరంనకు నూతన స్వాగతం పలుకుతూ కేక్ కటింగ్ చేసి కార్యకర్తలు అందరూ విషెస్ చెప్పుకున్నారు. ఈ కార్యక్రమమునకు మండలంలో ఉన్న రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వచ్చి హ్యాపీ న్యూ ఇయర్ విషెస్ చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు డైరెక్టర్ బీ లాస్, మండల టిడిపి అధ్యక్షులు పెంటకోట విజయ్, రాష్ట్ర తెలుగు మహిళ ఆర్గనైజింగ్ కార్యదర్శి కడియం అనురాధ, ఆడారి అబ్బాయి నాయుడు, ఆడారి జగన్నాథరావు, పాలిపిన అప్పారావు, కాండ్రేగుల శంకర్, విల్లూరి నూక నరసింహారావు, దాడి శివ, ఎం వి ఆర్ నాయుడు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎంపీ, ఎమ్మెల్యేలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ



**దేవరాపల్లి, జనవరి 1, (మనసులో మాట) :** అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్ లకు మండల కూటమి శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరిని ఆయా ప్రాంతాలలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలతో సత్కరించి ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసిన వారిలో దేవరాపల్లి మండల టిడిపి మాజీ అధ్యక్షులు, రావికమతం మండల పరిశీలకులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు కర్రి నాయుడు, కాశీపురం సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, పెంటకోట అప్పలనాయుడు, శ్రీరామ్మూర్తి, గొర్లె దేముళ్ళు, తమటపు ప్రసాద్, తేడా చిన్నారావు, సిహెచ్ బాబ్జి తదితరులు ఉన్నారు.



# రెవెన్యూ డైరీని ఆవిష్కరించిన కలెక్టర్


**విజయనగరం,(మనసులోమాట )జనవరి 01 :** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ 2026 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి గురువారం ఆవిష్కరించారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ డైరీలో రెవెన్యూ విభాగానికి సంబంధించిన కీలకమైన చట్టాలు, సర్క్యులర్లు మరియు మెమోలను పొందుపరచడం ద్వారా ఉద్యోగులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో అవసరమైన సమాచారం ఒకే చోట లభించడం వల్ల పనిలో వేగం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ సంఘం అధ్యక్షులు టి.గోవింద, కార్యదర్శి సూర్యతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి మురళి, ఏఓ దేవ్ ప్రసాద్, ఇతర రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం రెవెన్యూ సిబ్బంది అందరూ జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జనసేన కార్యాలయంలో
# వైభవంగా నూతన సంవత్సర వేడుకలు



**విజయనగరం (మనసులోమాట) జనవరి 1:** 2025వ సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ 2026వ సంవత్సరానికి స్వాగతం పలుకుతూ గురువారం విజయనగరం జిల్లా కేంద్రంలోని బాలాజి నగర్ లో జనసేన నాయకులు అవనాపు విక్రమ్ గారి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా గురువారం జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికుల సమక్షంలో జనసేన నాయకులు అవనాపు విక్రమ్ గారు, డా.అవనాపు భావన దంపతులు కేక్ కట్ చేసి, జిల్లా జనసేన శ్రేణులకు, జిల్లా ప్రజలకు, జనసేన నాయకులకు, జనసైనికులకు, వీరమహిళలకు, కూటమి నేతలకు, కార్యకర్తలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా సుఖః శాంతులతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా నలుమూలల నుండి వచ్చిన జనసైనికులు, వీర మహిళలు, జనసేన శ్రేణులు, అవనాపు అభిమానులు విక్రమ్, భావన దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# స్పీకర్ అయ్యన్న పాత్రుడుకు వినతి



**గాజువాక (మనసులో మాట ) జనవరి 1..** పాత్రుడుకు వినతి నూతన సంవత్సర సందరరేగా ఆంధ్ర రాష్ట్ర స్పీకర్ అయినటువంటి సిహెచ్ అయ్యన్న పాత్రుడు గని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది స్పీకర్ తో పాటు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు సీఎం రమేష్ ని కూడా కలవడం జరిగింది ఈ కార్యక్రమంలో 66వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో 66వ తెలుగుదేశం పార్టీ నాయకులందరూ కూడా వెళ్లడం జరిగినది ఈ కార్యక్రమంలో 66 వార్డు తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు స్వర?పుడి సత్యనారాయణ 66 వార్డు మైనార్టీ నాయకులు ఆన్సర్ వల్లి అన్వర్ భాష మైనార్టీ నాయకులు సాలెహిన్ చోటు విశాఖ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ అయినటువంటి స్వర?పుడి రాంబాయి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి రాము పూడి నాగేశ్వరరావు ముక్క గణేష్ రెడ్డి కూటమి నాయకులందరూ పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# అమర్నాథ్ కు మునగపాక వైసిపి నేతలు శుభాకాంక్షలు



**మునగపాక, జనవరి 1, మనసులో మాట..** మాజీ మంత్రి చోడవరం నియోజవర్గ సమన్వయకర్త గుడివాడ అమర్నాథ్ కు మునగపాక మండల వైఎస్ఆర్సిపి నేతలు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అమర్నాథ్కు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, మునగపాక మండలం వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు, బీశెట్టి గంగప్పల నాయుడు, ఆడారి కాశీం బాబు, నరాలశెట్టి సూర్యనారాయణ, కర్రీ వెంకట సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు మద్దాల వీరు నాయుడు పలువురు పాల్గొన్నారు.




## మచ్చ గడ్డలో గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యం..



**పెదబయలు జనవరి1. మనసులో మాట :** మండలం లోని సీతగుంట పం చాయతీ లకేయిపుట్టు గ్రామ సమీపంలో ఏకలవ్య రెసిడెన్సియల్ పాఠశాల సమీపంలో మత్స్యగెడ్డలో గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం లభ్యమయ్యింది. స్థానికుల సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ. వెంకటేష్ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ అధికారుల సహాయంతో మృతదేహాన్ని పోలీసు సిబ్బంది గెడ్డ నుంచి బయటకు తీశారు. ఈ సంఘటనకు సంబంధించి ఎస్ఐ. వెంకటేష్ మాట్లా డుతూ వృద్ధురాలి వయస్సు 60 నుంచి 65 ఏళ్ల వయస్సు ఉంటుందన్నారు. మృతదేహాన్ని తరలిం చేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో గెడ్డ నుంచి ప్రధాన రోడ్డు వరకు పెదబయలు సివిల్ కానిస్టేబుల్ వెంకట్, ఏపీఎస్పీ కానిస్టేబుల్ మనో హర్ నాయుడు, సివిల్ హెడ్ కానిస్టేబుల్ నారాయ ణలు సుమారు కిలోమీటర్ వరకు మోసుకొచ్చి, మానవత్వాన్ని చాటుకున్నారన్నారు. అక్కడ నుంచి అంబులెన్స్లో పెదబయలు పీహెచ్సీకి తరలిం చినట్టు తెలిపారు. పోలీసు సేవలను అభినందనిం చారు. అయితే వృద్ధురాలి మృతదేహం ఆచూకీ తెలి యలేదని, దీనిపై దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెం కటేష్ చెప్పారు. మృతదేహం తరలింపులో సర్పంచ్ పలాసి మాధవరావు, ఎంపీటీసీ సభ్యుడు బొంజు బాబు, రెవెన్యూ సిబ్బంది సుందర్దేవ్, తదితరులు ఉన్నారు.

## జనవరి 2 నుంచి తాసిల్దార్ నాగమ్మ చేతుల మీదుగా కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ



**రోలుగుంట మనసులో మాట, జనవరి 01..** అనకాపల్లి జిల్లా రోలుగుంట: రైతులకు శుభవార్త. మండలంలోని అర్హులైన రైతులకు ప్రభుత్వం నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేయడానికి సిద్ధమైంది. శు క్రవారం అనగా జనవరి 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహశీల్దార్ సి.హెచ్. నాగమ్మ ప్రకటించారు. ఆమె వివరాల ప్రకారం, మండలంలో ఉన్న 12 రెవెన్యూ గ్రామాలకు చెందిన సుమారు 4,775 మంది రైతులు ఈ పంపిణీ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందనున్నారు. పాసుపుస్తకాలు మంజూరైన రైతులకు ఇప్పటికే వ్యక్తిగత సమాచారం పంపించామని వారు నిరీ?త తేదీల్లో నిర్వహించే గ్రామసభలకు హాజరై తమ నూతన పాసుపుస్తకాలు స్వీకరించాలని కోరారు. నాగమ్మ మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలను రైతుల చెంతకు చేరవేయాలన్న ముఖ్య ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. రైతుల భూమి హక్కులు సుస్పష్టంగా ఉండేలా డిజిటల్ ఆధునిక సిస్టమ్ ద్వారా పాసుపుస్తకాలు సిద్ధం చేశాం" అని తెలిపారు. తహశీల్దార్ సూచనల మేరకు గ్రామసభల్లో రెవెన్యూ అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొని రైతులను ఆహ్వానిస్తారు. గ్రామస్థాయిలో సాక్షిగా పాసుపుస్తకాల పంపిణీ జరగడం వల్ల పారదర్శకతకు ప్రాధాన్యం లభిస్తుందని అధికారులు చెబుతున్నారు. జనవరి 2 నుండి 9 వరకు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రత్యక్షంగా పంపిణీ చేస్తారు.

## ఘనంగా నూతన సంవత్సరం వేడుకులు



**చీడికాడ జనవరి 1, (మనసులో మాట)..** మండలంలో అప్పలరాజు పురం దిబ్బ పాలెం బైలపూడి గ్రామాలలో వున్న చర్చిలలో నూతన సంవత్సరం వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా చర్చి లలో పార్దనలు జరిగాయి చర్చిలు వద్ద అన్న సమారాధన లు. జరిగాయి ఈ అన్న సమారాధన లో క్రైస్తవ సోదరులు భోజనాలు స్వీకరించారు. చర్చిలుకు చెందిన పాస్టర్లు ఏసు పాదం అనంతపావులు జి డేవిడ్ రాజు పాల్గొన్నారు.

## పిఆర్టియు ఆధ్వర్యంలో 10 విద్యార్థులు కు గ్రాండ్ టాలెంట్ టెస్ట్



**ఎస్ రాయవరం, జనవరి 1, (మనసులో మాట):** సంక్రాంతి సుబరాల్లో భాగంగా పిఅర్ టియు అధ్వర్యంలో 10 వతరగతి విద్యార్థులు కు ఉమ్మడివిశాఖ స్థాయి గ్రాండ్ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు ఆసంఘం జిల్లా అధ్యక్షుడు గోపినాధ్ తెలిపారు. ఈ టెస్ట్ కు సంబంధించిన పోస్టరును అర్ జెడి విజయ్ భాస్కర్ గురువారం అవిష్కరించారు. ఎస్. రాయవరం మండలం పెద్ద గుమ్మూలూరు మెడల్ ప్రైమరీ పాఠశాలలో ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీపరీక్షలుఉమ్మడి విశాఖజిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల పదవతరగతి విద్యార్థులు కు ఆరు సబ్జెక్టు లలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ టెస్ట్ లో మొదటి బహుమతిగా అయిదువేల రూపాయలు, రెడవబహుమతి మూడువేలు, మూడవ బహుమతి గా రెండువేల రూపాయలు అందచేయనున్నట్లు తెలిపారు. 10విద్యార్థులు లలో విద్యాసామార్థ్యలు పెంచేందుకు ఈ టాలెంట్ టెస్ట్ ఉపకరిస్తుందన్నారు. పోటీలోపాల్గొనే విద్యార్థులు 10 వతేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు పరీక్షకు హాజరుకావాలనితెలిపారు. ఈ కార్యక్రమం లో పిఅర్టీయు విశాఖ జిల్లా అధ్యక్షుడు మద్దుశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**నాతవరం జనవరి1( మనసులో మాట )** నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి, జనసేన పార్టీ ఆవిర్భావానికి ప్రతీకగా జనసేన జెండా రంగుల్లో కేక్‌ను కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం పార్టీ శ్రేణులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత. నూతన సంవత్సరం ప్రజాసేవకు మరింత శక్తినివ్వాలన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేనను మరింత బలోపేతం చేస్తామన్నారు. యువత, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, మండల స్థాయి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## జనవరి 4 చలో విశాఖ కు కార్మికులు తరలి రావాలి, సిఐటియు



**అచ్యుతాపురం జనవరి 1 మనసులో మాట..** ఈరోజు అచ్చుతాపురం మండలంలో తిమ్మరాజుపేట, దోసూరు ,అచ్చుతాపురం గ్రామాల్లో భవన నిర్మాణ కార్మికులు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించి కేకులు కట్ చేయడం జరిగింది. సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు జయప్రదం కావాలని 10000 విరాళం అందజేసారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము ,మండల కన్వీనర్ కే సోమునాయుడు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేసి భవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ,పెండింగ్ క్లైములు వంటి సమస్యలు పరిష్కరించాలని ఈ నెల నాలుగో తేదీన చలో విశాఖ కార్మిక సమస్యలపై జరిగే భారీ ర్యాలీ, బహిరంగ సభను భవన నిర్మాణ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కన్నూరు రమేష్, సబ్బవరపు రాజు ,రమణ, పలపాల రాజు, శ్రీ మణికంఠ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు రాజన్న అప్పలనాయుడు ,సింగంపల్లి రాజు నాయుడు ,జి పైడిరాజు, కే రాజు ,ప్రసాదు ,వసంత, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి నేతలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**రావికమతం మనసులో మాట, జనవరి 01..** అనకాపల్లి జిల్లా, రావికావమతం మండలం: 2026 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రముఖ నేతలు, కార్యకర్తలు పరస్పరం శుభాకాంక్షలు తెలిపిన సందరేలో, మేడివాడ కోఆపరేటివ్ చైర్మన్ గటాల చిన్న మరియు రావికావమతం మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి గంట్ల సత్యనారాయణ గురువారం ఎన్డీఏ కూటమి నాయకులను కలిశారు. ఈ సందరేగా వారు చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే కె. ఎస్. ఎన్.ఎస్.రాజు, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తాతయ్య బాబు, బీజేపీ చోడవరం ఇన్చార్జ్ రమణమూర్తి తదితర నాయకులను ప్రత్యక్షంగా కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. కొత్త సంవత్సరంలో ప్రజల అభ్యున్నతి, అభివ ృద్ధి లక్ష్యాల సాధనకు అన్ని కూటమి పార్టీలు కలిసి క ృషి చేయాలని వారు ఆకాంక్షించారు. నేతల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ సమావేశంలో భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరస్పర సహకారంతో పనిచేయాలనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ సందరేగా అనేక మంది స్థానిక నేతలు, కార్యకర్తలు హాజరై నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు.

## రాష్ట్ర నేతలకు రావికమతం బీజేపీ నాయకుల నూతన సంవత్సర శుభాకాంక్షలు.




**రావికమతం మనసులో మాట, జనవరి 01..** అనకాపల్లి జిల్లా రావికమతం: ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రావికమతం మండల భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రముఖ రాష్ట్ర, జిల్లా నేతలకు శు భాకాంక్షలు తెలియజేశారు. మేడివాడ కోఆపరేటివ్ చైర్మన్ మరియు రావికమతం బీజేపీ అధ్యక్షుడు గుటాల చిన్న, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి మరియు కొమరవోలు ఆవ్ వైస్ ప్రెసిడెంట్ దంట్ల సత్యనారాయణ కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కోనతారావు, అనకాపల్లి పార్లమెంటరీ సభ్యుడు సీఎం రమేష్, అనకాపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావులను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు. ఈ సమావేశంలో పార్టీ భవిష్యత్ వ్యూహాలు, గ్రామీణ మండలాల్లో బీజేపీ బలోపేతం, 2026 రాజకీయ కార్యక్రమాలపై విస్త ృత చర్చ జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ స్థానిక నాయకుల చేస్తున్న క ృషిని ప్రశంసించి, పార్టీ స్థాయిలో మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యుడు సీఎం రమేష్, జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు కూడా స్థానిక కార్యకర్తల ఉత్సాహాన్ని అభినందించారు. రావికమతం మండలంలోని బీజేపీ కార్యకర్తలు, స్థానిక నాయకులు ఈ శుభాకాంక్షల వేడుకలో పాల్గొని పార్టీ ఐక్యతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో బీజేపీ శ్రేణుల మధ్య మరింత ఉత్సాహం ఏర్పడింది.

## కరణం ధర్మశ్రీ, బొడ్డేడ ప్రసాదులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వైసిపి నేతలు



**మునగపాక, జనవరి 1, మనసులో మాట..** వైయస్సార్సీపి మాజీ ప్రభుత్వ విప్ ఎలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీకి మరియు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త బొడ్డేడు ప్రసాద్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వీరికి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, సర్పంచులు బీశెట్టి గంగప్పల నాయుడు, బొడ్డేడ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు మద్దాల వీరు నాయుడు, బొడ్డెడ బుజ్జి,కర్రి వెంకట సత్యనారాయణ, ఉమ్మలాడ వైసిపి నేత మొల్లేటి శంకర్, వైయస్సార్సీపి మండల అధికార ప్రతినిధి ఆడారి కాశిబాబు, నరాలశెట్టి సూర్యనారాయణ, ఎల్ల నాగేశ్వరరావు పలువురు పాల్గొన్నారు

## పీవీఎన్ మాధవ్ కు శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి శ్రేణులు



**అనకాపల్లి రూరల్, జనవరి 1 (మనసులో మాట):** ఆంధ్రప్రదేశ్ ర బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ను కలిసి అనకాపల్లి బిజెపి శ్రేణులు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. గురువారం మాధవ్ ఇంటి వద్ద బిజెపి శ్రేణులు, అభిమానులు మధ్య నూతన సంవత్సర వేడుకలు వైభవంగా జరిగాయి. కార్యాలయ ప్రాంగణాన్ని పూలు, బెలూన్, డిజిటల్ బోర్డ్స్ తో అత్యంత సుందరంగా అలంకరించారు. అనకాపల్లి నుంచి భారీ ఎత్తున బిజెపి కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కార్యకర్తలు అభిమానులకు మాధవ్ శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ద్వారపరెడ్డి పరమేశ్వరరావు, బొడ్డేడ నాగేశ్వరరావు, బిజెపి సీనియర్ నాయకులు పోలమర శెట్టి నాగేశ్వరరావు, వుడా రమేష్, బీవీఎస్ వర్మ, గంగుపాం నాగేశ్వరరావు,



## మునగపాక జన సైనికుడు టెక్కలికిషోర్ కు జన్మదిన శుభాకాంక్షలు

### స్వీటు తినిపిస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**మునగపాక, డిసెంబర్ 1, మనసులో మాట..** మునగపాక గ్రామానికి చెందిన జనసైనికులు టెక్కలి కిషోర్ జన్మదిన వేడుకలు అచ్చుతాపురం ఎస్టిబిఎల్ లో మునగపాక జన సైనికుడు టెక్కలి కిషోర్ జన్మదిన వేడుకలు సందరేగా ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు టెక్కలి పరుశురాం, ఉలింగల వరుసత్య, కాంద్రేగుల గాంధీ, సూరిశెట్టి అప్పలనాయుడు, ఎలక రవి పాల్గొన్నారు.

## విశాఖపట్నంలో జరిగే సీఐటీయూ మహాసభలు విజయవంతం చేయాలి...

**పెదబయలు జనవరి1 మనసులో మాట :** మండల కేంద్రంలోని అంగన్వాడీసిబ్బందితో సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న సంఘం మండల అధ్యక్షుడు బొండా సన్నిబాబు మాట్లాడుతూ విశాఖలో ఈనెల 4 నుంచి నిర్వహించనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవం తం చేయాలని కోరారు. కార్మిక చట్టాలను కాలరా సేందుకు కేంద్ర ప్రభుత్వం యోచిస్తోందని, ప్రభుత్వ సం స్థలను ప్రైవేట్, కార్పొరేట్కు దారా దత్తం చేసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని దీన్ని కార్మిక సంఘాలన్నీ అడ్డుకో వాలని పిలుపునిచ్చారు. విశాఖలో జరిగే సీఐటీయూ మహాస భలకు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, కార్మిక సంఘాలన్నీ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జన సైనికుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



**దేవరాపల్లి, జనవరి 1, (మనసులో మాట) :** మండలంలోని బొడ్డపాడు గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్త మొసలి చంటి తండ్రి ఇటీవలే మరణించడంతో జనసేన నాయకులు చంటి కుటుంబాన్ని ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. బొడ్డపాడు గ్రామంలో గురువారం జరిగిన చంటి తండ్రి పెద్దకర్మ కార్యక్రమంలో జనసేన పార్టీ దేవరాపల్లి మండల అధ్యక్షులు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు పాల్గొని 5 వేలు రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రామ్ చరణ్, ప్రధాన కార్యదర్శి దుర్గారావు, తెనుగుపూడి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మహేష్, బొడ్డపాడు గ్రామ తెలుగుదేశం నాయకులు తమ్మయ్య , జనసేన నాయకులు సన్యాసిరావు, జగదీష్ పాల్గొన్నారు.

## ఎంపీపీ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**దేవరాపల్లి, జనవరి 1, (మనసులో మాట) :** దేవరాపల్లి ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మీ, జడ్పీటీసీ కర్రి సత్యం కు గురువారం పలువురు నాయకులు, అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎంవి సువర రాజు, ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షణ అధికారి లక్ష్మీనారాయణ, పలువురు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మండలంలోని వైసీపీ నాయకులు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. కింతాడ సర్పంచ్ బూరె బాబురావు, కొత్తపెంట, ఎం. అలమండ, రైవాడ సర్పంచులు రొంగలి వెంకటరావు, దాడి జగన్, చల్లా లక్ష్మీనాయుడు తో పలువురు వైసీపీ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఫిలదెల్ఫియా చర్చిలో ఆధ్యాత్మిక వైభవం ?

### ప్రార్థనలు - సంగీతం - సేవా కార్యక్రమాలతో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**అచ్యుతాపురం జనవరి 1, మనసులో మాట..** నూతన సంవత్సరానికి భక్తిశ్రద్ధలతో ఘన స్వాగతం పలుకుతూ అచ్యుతాపురం మండలంలోని క్రైస్తవ ప్రార్థన మందిరాలు గురువారం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి. ఇందులో భాగంగా ఫిలదెల్ఫియా ఏసుక్రీస్తు ప్రార్థన మందిరం నూతన సంవత్సర వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉదయం నుంచే ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధనలతో చర్చ్ ప్రాంగణం దైవభక్తితో నిండిపోయింది. దీపాల కాంతులు, పండుగకు తగిన అలంకరణలతో ప్రార్థన మందిరం ఆధ్యాత్మిక వాతావరణాన్ని ప్రతిబింబించింది. శ్యామ్ మ్యూజికల్ టీం – సామ్ జోసెఫ్ నాయకత్వంలో నిర్వహించిన భక్తిగీతాల కార్యక్రమం వేడుకలకు మరింత శోభనిచ్చింది. యువతీ, యువకులు ఆలపించిన గీతాలు, న ృత్యాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ సందరేగా పాస్టర్ శ్యామ్‌కుమార్ నూతన సంవత్సర సందేశాన్ని అందిస్తూ, ప్రేమ, క్షమ, త్యాగం, సేవ అనే నాలుగు విలువలే క్రీస్తు బోధనల సారమని వివరించారు. అహంకారాన్ని విడిచిపెట్టి మానవత్వంతో జీవించడమే ప్రభువు చూపిన మార్గమని పేర్కొంటూ, నూతన సంవత్సరంలో సద్బుద్ధితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్రీస్తు సందేశాలను ఆచరించినప్పుడే కుటుంబాల్లో శాంతి, సమాజంలో సౌభ్రాత ృత్వం పెరుగుతుందని తెలిపారు. అనంతరం పాస్టర్ సుజాతమ్మ నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల ముగింపులో యువత, మహిళలు, వ ృద్ధులకు దుస్తులు, చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పరస్పరం నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందోత్సాహాలతో వేడుకల్లో పాల్గొన్నారు. ఫిలదెల్ఫియా చర్చి వేదికగా నిర్వహించిన ఈ వేడుకలు భక్తుల్లో నూతన ఆశలు, విశ్వాసాన్ని నింపాయి.

# అనకాపల్లి లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

## పలువురు ప్రముఖులకు శుభాకాంక్షలు తెలుపుతూ సందడి చేసిన కూటమి పార్టీ శ్రేణులు










**అనకాపల్లి, జనవరి 1 (మనసు లో మాట):** అనకాపల్లి పట్టణంలోని పలు ప్రాంతాలలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందు గా నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకొని కేక్ కటింగ్ లు జరిపి శుభాకాంక్షలతో కూటమి పార్టీ శ్రేణుల కోలాహలంగా కలియతిరుగుతూ సందడి చేశాయి. అంతకు ముందు టిడిపి కార్యాలయ ఆవరణలో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా గవరపాలెం లోని సుబ్రహ్మణ్యం ఘాట్ వద్ద మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామక ృష ,ఎంపీ కార్యాలయ ప్రాంగణంలో పార్లమెంటు సభ్యులు, రైల్వే బోర్డు స్టాండింగ్ కమిటీ చైర్మన్ సీఎం రమేష్, రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, దాడి వీరభద్రరావు స్వగ ృహం లో మాజీ మంత్రి దాడి వీరభధ్రరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దాడి రత్నాకర్, టిడిపి పార్లమెంట్ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, సురేంద్ర స్వగ ృహం సమీపంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర లకు పుష్ప గుచ్చాలతో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం నుంచి వందలాది గా టిడిపి, బిజెపి, జనసేన పార్టీ ల క్యాడర్ కలియతిరగడంతో పట్టణంలో సందడి నెలకొంది. అనంతరం నర్సీపట్నం లోని అయ్యన్న స్వగ ృహం లో అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు కు నూతన సంవత్సర తీపిగుర్తుగా బెల్లం దిమ్మను అందజేసి, ఉత్తరాంధ్ర ఇలావేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి చిత్రపటాన్ని ఇచ్చి అనకాపల్లి కూటమి నేతలు శు భాకాంక్షలు తెలియజేశారు.



## పూలదండలు బొకేలు వద్దు.. పేదలకు పుస్తకాలైతే ముద్దు

**నర్సీపట్నం రూరల్, జనవరి 1, ( మనసులో మాట) :** పూలదండలు, బొకేలు వద్దు.. పేద పిల్లలకు పనికొచ్చేందుకు పుస్తకాలు ఇవ్వాలని జనసేన పార్టీ రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మంచి నిర?యం తీసుకున్నారని జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు వూడి చక్రవర్తి తెలిపారు. గురువారం ఆయన పంచకర్ల రమేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. గురువారం కార్యక్రమంలో నూతన సంవత్సరం పురస్కరించుకొని పూలదండలు బొకేలు కాకుండా పేద విద్యార్థులకు పనిచేసే నోట్ బుక్స్ నిరుపేదలకు ఉపయోగపడే శాలువాలు, దుప్పట్లు మాత్రమే స్వీకరించారని ఇది ఆహ్వానించదగ్గ పరిణామం అని చక్రవర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో మోపాడ సోమేశ్, జన సైనికులు పాల్గొన్నారు.

## నేడు కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం



**నర్సీపట్నం రూరల్, జనవరి 1, ( మనసులో మాట) :** నర్సీపట్నం విద్యుత్ డివిజన్ పరిధిలో శుక్రవారం కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని నర్సీపట్నం విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ ఏ వి ఎన్ ఎం అప్పారావు తెలిపారు. 132కెవి పెద్దాపురం నుండి పాయకరావుపేట లైన్ క్లియర్ సందరరేగా ఈనెల 2వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు లైన్ పనులు జరుగుతాయని తెలిపారు. 3 ఫేజ్ వ్యవసాయ విద్యుత్ ఉదయం 4 గంటల నుండి 8 గంటల వరకు, మరియు సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సరఫరా ఇవ్వబడుతుందన్నారు. ఈ కారణంగా నాతవరం, కోటవురట్ల, గొలుగొండ, రోలుగుంట, నర్సీపట్నం, మండలాల పరిధిలో వినియోగదారులకు ఉదయం 8 నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# తిమ్మాపురం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

## - పాల్గొన్న కలెక్టర్ విజయ క్రిష్ణన్



**ఎస్.రాయవరం, డిసెంబర్ 31, (మనసులో మాట):** పాయకరావుపేట నియోజకవర్గం ఎస్ రాయవరం మండలం తిమ్మాపురం గ్రామంలో బుధవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పాల్గొని, లబ్ధిదారుల ఇంటికి వెళ్లిపెన్షన్ నగదు అందచేసారు. గ్రామానికిచెందిన లంక జ్యోతి అనే విభిన్న ప్రతిభావంతురాలికి దివ్యాంగుల పెన్షన్ కింద 6,000 రూపాయలును అందచేసారు.కర్రీ లక్ష్మి కాంతమ్మ అనే లబ్ధిదారురాలుకి వితంతు పెన్షన్ కింద 4,000 రూపాయలు, టేకు చిట్టమ్మ కు వ ృధాప్య పెన్షన్ కింద 4,000 రూపాయలుజిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక బద్రత పథకం కింద అందజేసిన పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి నెలా ఒకటవ తేదీన నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని, జనవరి 1వ తేదీన నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక్కరోజు ముందుగానే బుధవారం 31వ తేదీనే పింఛన్లను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 2,57,565 మంది లబ్ధిదారులకు 109.41 కోట్లు రూపాయలు పింఛన్ల రూపంలో అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివ ృద్ధి శాఖ పథక సంచాలకులు శచీదేవి, తహసీల్దార్ రమేష్‌బాబు, ఎంపీడీఓ మీనాకుమారి, ఏ.పి.ఎం, శివ ప్రసాద్, గ్రామ సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డురోడ్డు జంక్షన్ నూతన రెవిన్యూ డివిజన్

## - కార్యాలయంను ప్రారంభించిన జిల్లా కలెక్టర్
## - అర్డిఓ ఇంచార్జిగా బాధ్యత లు చేపట్టిన వివి రమణ



**ఎస్. రాయవరం, డిసెంబర్ 31, (మనసులోమాట):** నూతనంగా ఏర్పాటు చేసిన అడ్డురోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ భవిష్యత్ లో రాష్ట్ర ఆర్థిక అభివ ృద్ధిలో కీలకం కానుందని జిల్లా కలెక్టర్ విజయ క ృష?న్ తెలిపారు. బుధవారం ఉదయం ఎస్. రాయవరం మండలం తిమ్మాపురం సచివాలయ అదనపు భవనంలో ఏర్పాటు చేసిన నూతన రివెన్యూ డివిజన్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష తో కలసి ప్రారంభించారు.

నూతన డివిజన్ కు ఇంచార్జి రెవిన్యూ డివిజనల్ అధికారి గా నియమించబడ్డ నర్సీపట్నం ఆర్ డి ఒ వి వి రమణ జిల్లా కలెక్టర్ సమక్షంలో బాధ్యతలు చేపట్టారు . ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు కలలు నెరవేరిన రోజు ఇది అని, ప్రజల కోరిక మేరకు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హెూం మినిస్టర్ అనిత, మంత్రివర్గ ఉప సంఘానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ ప్రాంత ప్రజలకు నూతన సంవత్సర కానుకగా ఈరోజు నుండే కార్యాలయం పనిచేయటం ప్రారంభిస్తుందన్నారు. పారిశ్రామిక వ ృద్ధిలో ఈ డివిజన్ కీలకం కానుందని, ఇప్పటికే డివిజన్లో గల నాలుగు మండలాలలో అనేక పరిశ్రమలు ఏర్పాటై ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్ని పరిశ్రమలు రానున్నాయని, లక్షల మంది యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. పరిశ్రమలు స్థాపనకు అవసరమైన అనుమతులు, భూసేకరణకు ఈ కార్యాలయం కీలకం కానుందని అన్నారు. రాష్ట్రంలోనే ముఖ్యమైన, ప్రాధాన్యత కలిగిన డివిజన్ గా దీనిని తీర్చిదిద్దాలన్నారు. డివిజన్ ప్రకటించిన వెంటనే కార్యాలయానికి భవనం సమకూర్చిన స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులకు అభినందనలు తెలిపారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామక ృష? మాట్లాడుతూ అడ్డ రోడ్డు జంక్షన్ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు హెూంమంత్రి వంగలపూడి అనిత క ృషి ఫలితంగా ఏర్పడిందని, ఈ ఖ్యాతి ఆమెకే దక్కుతుందన్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత విశాఖపట్నం అనకాపల్లి జిల్లాలలో అధిక అభివ ృద్ధికి అవకాశం ఏర్పడిందని, ఉత్తరాంధ్ర అభివ ృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు. భవిష్యత్తులో ఈ డివిజన్ పారిశ్రామికంగా, ఆర్థికంగా అభివ ృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. స్టీల్ ప్లాంట్, బల్క్ డ్రగ్ పరిశ్రమ వస్తున్నాయని దాని ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయి అన్నారు. పరిశ్రమల స్థాపనకు ప్రజలు సహకరించాలని, అదేవిధంగా భూమి కోల్పోయిన వారికి ఉపాధి మొదటి ప్రాధాన్యతగా కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం మెగా డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ నియామకం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, సంక్షేమ%శీ% అభివ ృద్ధికి సమప్రాధాన్యత ఇస్తూ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు.



ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, స్థానిక సర్పంచ్ కే న త్య నా రా య ఁ ణ , ఎం పి వీ వెంకటలక్ష్మిడెప్యూటీసి కె. దేవి, తహశీల్దారు జె రమేష్ బాబు, కూటమినేతలు కెవేంకటేష్, యేజర్ల వినోద్ రాజు,అమలకంటి అబద్ధం, నర్సింహామూర్తి, జి. రామక ృష?, వెంకట్రాజుఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు




## డీవీఎంసీ సభ్యునిగా మొసలి పైడిరాజు నియామకం

**దేవరాపల్లి, డిసెంబర్ 31, (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మోనిటరింగ్ (డివిఎంసి) సభ్యునిగా మొసలి పైడిరాజు ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శ్రీమతి విజయ్ క ృష?న్ చేతుల మీదగా ఉత్తర్వులు అందుకున్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి, వారి హక్కులు విధులు పై అవగాహన కల్పించడానికి, వారి అభివ ృద్ధికి డివిఎంసి క ృషి చేస్తుంది. డివిఎంసి కి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ ఉంటారు. ఇందులో ఎస్సీ ఎస్టీ వర్గాల నుండి ఐదుగురు ఎన్జీవోలు నుండి ముగ్గురు, మొత్తం ఎనిమిది మంది సభ్యులుగా ఉంటారు. డివిఎంసి సభ్యునిగా మొసలి పైడిరాజు ను నియమించడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా మొసలి పైడిరాజు మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ ఎస్టీ వర్గాల అభివ ృద్ధికి, వారి హక్కుల పరిరక్షణకు తన వంతు క ృషి చేస్తానని అయినా తెలిపారు.

## ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొణతాల




అనకాపల్లి టౌన్, డిసెంబర్ 31 (మనసులో మాట): ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ఉపాధ్యాయ సంఘం 2026 డైరీలు, క్యాలెండర్ లను బుధవారం అనకాపల్లిలో ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొణతాల రామక ృష?. బుధవారం ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కూటమి పాలనలో రాష్ట్రం లోని ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ అన్ని విధాలా మేలు జరుగుతుందన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లించడానికి ప్రభుత్వం చిత్త శుద్ధి తో క ృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యాభివ ృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇచ్చి ముందుకు వెళుతుందన్నారు. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విశేషంగా క ృషి అనేక చర్యలు తీసుకుంటున్నారని, ఆధునిక పద్ధతులు ప్రవేశ పెట్టడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వై శ్రీనివాసరావు, ఎస్ దుర్గాప్రసాద్ జిల్లా ప్రతినిధులు కొణతాల గణేష్, కన్నారావు, నర్సయ్య నాయుడు, కిరీటి, సత్యం, డేవిడ్, శ్యామ్, రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

## విజేత లకు ట్రోఫీ అభినందన




**గాజువాక (మనసులోమాట ) డిసెంబర్ 31..** స్టీల్ ప్లాంట్ క్రిష గ్రౌండ్స్ లో దిబ్బపాలెం స్పోర్ట్స్ వెలాేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న దిబ్బపాలెం ప్రీమియం లీగ్ సీజన్ 4 విజేతలకు ట్రోఫీ మరియు నగదు బహుమతులు అందచేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి , 64వ వార్డు అధ్యక్షులు ధర్మాల శ్రీను , 71వ వార్డు అధ్యక్షులు భూపతిరాజు శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు
శుక్రవారం 2 జనవరి 2025


# కొత్త ఆశలు... కొత్త సంకల్పాలు

- ప్రజా సేవకుడిగా 2026లో మరింత పురోగతి సాధిస్తా
- యువత, మహిళలు, పేదలకు ప్రాధాన్యత
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి కార్యాలయం వద్ద నూతన సంవత్సర వేడుకలు
- తరలి వచ్చిన వివిధ శాఖల అధికారులు, నగర ప్రముఖులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** కొత్త ఆశలు... కొత్త సంకల్పాలతో మనమంతా ముందుకు సాగుదామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పిలుపునిచ్చారు. స్థానిక తిలక్ రోడ్డులోని వారి కార్యాలయం వద్ద ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు వివిధ ఆనందాలు - బాధలు ఎదుర్కొని 2026లో కొత్త ఆశలతో అడుగుపెట్టారని, అందరూ వారి రంగాల్లో వృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రజా సేవకుడిగా 2026లో మరింత పురోగతి సాధిస్తానన్నారు. యువత, మహిళలు, పేదలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ కొత్త సంవత్సరంలో రాజమహేంద్రవరం నగరంలో రోడ్లు, డ్రెయినేజ్, ఆరోగ్యం, యువతకు ఉపాధి తదితర అంశాలపై మరింత దృష్టి సారిస్తామన్నారు. 2026లో అందరికి మంచి జరగాలని, వైసీపీ నష్టాలు సరిచేస్తూ అభివృద్ధి దిశగా ముందుకు వెళతామన్నారు. గత 5 సంవత్సరాల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ అనేక నష్టాలు చవిచూసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో, ప్రధాని నరేంద్ర మోడీ మద్దతుతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందన్నారు. ప్రజల సహకారంతో కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగాలు, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. రాజమహేంద్రవరం నగరాన్ని సురక్షితమైన, సాంస్కృతిక హబ్‌గా మలచడానికి కృషి చేస్తామని, రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకుంటామన్నారు. కాగా రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గం పరిధిలోని 42 డివిజన్ల కమిటీ లు, ఆలయ కమిటీలు, ధార్మిక సంస్థల ప్రతినిధులు, ఆర్యాపరం, జాంపేట కోఆపరేటివ్ పాలక మండలి సభ్యులు, పబ్లిక్ హెల్త్, మెప్మా, ఛాంబర్, హోమియోపతి డాక్టర్స్, ఆర్టీసీ కాలనీ పెద్దలు, ఆర్పీలు, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్, అక్షరశ్రీ యాజమాన్యం, మున్సిపల్ కాంట్రాక్టర్లు, శిష్టకర? సేవా సమితి, ఏపీటీఎఫ్, నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం, ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం, ఎక్సైజ్ శాఖ అధికారులు, లా అండ్ ఆర్డ్ పోలీసులు, బ్రహ్మ కుమారీలు, వామపక్షాలు, చందా సత్రం ఈవో, లీగల్ సెల్, ఎస్-ఎల్ఎఫ్, ఏపీఎన్‌బీసీఎల్, అల్యుమిని యం అసోసియేషన్, రాడ్ బెండిరగ్ యూనియన్, ఆర్ట్స్ కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, డీఐ దిలీప్, ఎస్సీ సెల్, డీఎఫ్ఓ శాఖ అధికారులు, సిబ్బంది, సినిమా కళాకారులు, రుడా, ఏపీఈపీడీసీఎల్ అధికారులు, సిబ్బంది, ట్రాఫిక్, రైతు బజార్, సోమాలమ్మ ఆలయ కమిటీ, రెవెన్యూ, పోలీసు, సెప్టిక్ ట్యాంక్ యూనియన్, డీటీఓ, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ, దేవీచౌక్ వర్తక కమిటీ సభ్యులు, నాయీ బ్రాహ్మణ సంఘం సభ్యులు, పేపర్ మిల్లు కో అపరేటివ్ సొసైటీ, రజక సేవా సంఘం, నాళం వారి సత్రం సభ్యులు, వాటర్ సప్లై యూనియన్, టాక్సీ ఓనర్స్ అసోసియేషన్, తోపుడు బండ్ల తదితర యూనియన్, అసోసియేషన్ సభ్యులు అశేషంగా తరలి వచ్చి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.





## సమాచార శాఖ విశ్రాంతి డిడి దాసరి నాగార్జున ప్రత్యేకంగా సత్కరించిన కాకినాడ జిల్లా కలెక్టర్ సమ్మోహన్ సగిలి

**కాకినాడ (మనసులో మాట) జనవరి 1..** డిసెంబర్ 31న సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ గా పదవీ విరమణ చేసిన దాసరి నాగార్జునను ప్రత్యేకంగా సత్కరించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్. గురువారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సమాచార శాఖ విశ్రాంత డీడీ దాసరి నాగార్జునను ప్రత్యేకంగా దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ సమాచార పౌర సంబంధాల శాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన నాగార్జున ఉత్తమ సేవలు అందించారన్నారు. కాకినాడ జిల్లాలో రెండున్నర సంవత్సరాల పాటు జిల్లా అధికార యంత్రాంగాన్ని, మీడియా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ విశేషమైన సేవలు అందించారని ఆయన కొనియాడారు. ఆయన ఉద్యోగ విరమణ అనంతర జీవితం కూడా ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జిల్లా సమాచారం పౌర సంబంధాల శాఖ అధికారి రామచంద్రరావు, డివిజనల్ పీఆర్ఓ పి.రవి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సి. బాబురావు, పిఆర్ఓ ఎస్.అజయ్, ఫోటోగ్రాఫర్ సీహెచ్.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సోము వీర్రాజు శుభాకాంక్షలు తెలిపిన మోకా



**అమలాపురం (మనసులో మాట) జనవరి 1..** బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు ప్రస్తుత ఎమ్మెల్సీ సోమువీర్రాజుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పూర్వపు జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు అమలాపురం బిజెపి నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రాజమహేంద్రవరంలో ఆయన ఇంటి వద్ద మోకా సుబ్బారావు బిజెపి నాయకులు సోమువీర్రా జును కలిసి పూల బొకే స్వీట్ బాక్స్ అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**- ప్రభుత్వ పథకాలు-అభివృద్ధి కార్యక్రమాల అమలులో నిబద్ధత అవసరం - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** ఆంగ్ల నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కీర్తి చేకూరిని జిల్లా అధికారులు, సిబ్బంది స్వఛ్ఛంద సంస్థలు ప్రతినిధులు, జిల్లా ప్రజలు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తాను ఇచ్చిన పిలుపునకు స్పందించి నోట్ పుస్తకాలు , విద్యార్థులకి ఉపయోగ పడే పుస్తకాలు అందచేయడం పట్ల అభినందనలు తెలిపారు. కలెక్టర్ కీర్తి చేకూరికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామ మూర్తి, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. నూతన సంవత్సర సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలులో అధికారులు మరింత నిబద్ధతతో, జవాబు దారీతనం తో పనిచేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, అవి అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకతతో పాటు వేగం అత్యంత కీలకమన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా రెవెన్యూ అధికారి, కలెక్టరేట్ సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్‌ను ఆయన ఛాంబర్‌లో పలువురు అధికారులు, అనధికారులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# రహదారి భద్రతపై అవగాహన ముఖ్యం

- జనవరి 1 నుంచి 31 వరకు జాతీయ రహదారి భద్రతపై విస్తృత అవగాహనా కార్యక్రమాలు
- 'సడక్ సురక్షా అభియాన్' పోస్టర్ ఆవిష్కరణ
- ఇసుక రవాణాలో అధిక లోడింగ్ నియంత్రణపై పర్యవేక్షణ పెంచాలి
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు-2026ను పురస్కరించుకుని (జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు) రహదారి భద్రతపై ప్రజలు, వాహనదారుల్లో విస్తృత అవగాహన కల్పించేలా క్షేత్ర స్థాయిలో సమగ్ర కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో "సడక్ సురక్షా అభియాన్" పోస్టర్లు, గోడ పత్రికలను కలెక్టర్ కీర్తి చేకూరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "శిక్షణతో భద్రత, సాంకేతికత ద్వారా పరివర్తన" అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఇసుక రవాణా కోసం వినియోగిస్తున్న వాహనాల్లో పరిమితికి మించి లోడింగ్ చేయడం వల్ల ఇసుక రహదారులపై జారి ప్రమాదాలు సంభవిస్తున్నాయని కీర్తి చేకూరి తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇసుక రవాణా చేసే విధానంలో అధిక లోడింగ్ జరగకుండా క్షుణ్ణంగా పర్యవేక్షణ చేయాలని రవాణా శాఖ అధికారులకు ఆదేశించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో పూర్తి నిబద్ధతతో పనిచేసి, హెల్మెట్ వినియోగం, సీట్‌బెల్ట్ తప్పనిసరి, మద్యం సేవించి వాహనాలు నడపరాదు వంటి అంశాలపై ప్రజలకు, వాహనదారులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ఈ అవగాహన కార్యక్రమాలు జనవరి 1 నుంచి 31 వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నట్లు జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సీహెచ్ సంపత్ కుమార్, ఎం రవి కుమార్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లు పీవీవీడీ సాయి కుమార్, ప్రణీత్, ఉమా మహేశ్వర రావు, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాలతో, పరస్పర శుభాకాంక్షలతో..

**జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు, నాయకులు**



**కాకినాడ (మనసులో మాట) జనవరి 1..** 2026 నూతన సంవత్సరంలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరి సమిష్టి భాగస్వామ్యంతో కాకినాడ జిల్లా అన్ని రంగాల్లో పురోగమించి దేశ, రాష్ట్ర ప్రగతిలో కీలకపాత్ర పవహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆకాంక్షించారు. కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 2026 నూతన సంవత్సర వేడుకలు గురువారం ఆనందోత్సాహాలతో, పరస్పర శుభాకాంక్షలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ విపర్తి వేణుగోపాలరావు, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, డీఆర్వో జె.వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె.శ్రీరమణి, కాకినాడ కమిషనర్ ఎన్వీవీ సత్యనారాయణ, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సమాచార శాఖ నూతన డిడి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు, కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లాకు చెందిన పలు ఉద్యోగ సంఘాల నాయకులు, పలువురు రెవిన్యూ, పోలీస్ ఉన్నతాధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, తహసీల్దార్లు , ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు, ప్రజలు, ఉపాధి శ్రామికులు, పెద్దఎత్తున జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ పుస్తకాలు, టవల్స్, ఇతర వస్తువులు, పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అన్నవరం దేవస్థానం పురోహితులు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు వేద ఆశీర్వచనాలు పలికారు. అనంతరం రాయుడుపాలెం ఉమా మనోవికాస కేంద్రం చిన్నారులు, సామర్లకోట గజపతి నగర్ లోని సిరి మానసిక దివ్యాంగుల పాఠశాల చిన్నారులతో కలిసి జిల్లా కలెక్టర్ షణ్మోహన్ నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి, చిన్నారులతో తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ నూతన సంవత్సరంలో ఆనంద సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కొత్త ఆలోచనలు, ఆశయాలతో అందరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆయన కాంక్షించారు. కాకినాడ జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు కనీస వసతులు కల్పించే ఉద్దేశంతో తాను చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లాలోని దాతలు, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామికవేత్తలు, అధికారులు, ఉద్యోగ సంఘాలు ప్రజలు ఔదార్యంతో ముందుకు వచ్చి చెక్, డిడి, క్యూఆర్ కోడ్, వస్తు రూపంలో సుమారుగా రూ.30 లక్షలు విరాళాలు అందించారన్నారు. సదాశయంతో చేపట్టిన ఈ సంకల్పానికి తమ వంతు సహాయం అందించిన వారందరికీ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోని అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన నూతన సంవత్సర సంబరాలు

**మంత్రి వాసంశెట్టి సుభాష్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటెత్తిన అధికారులు, కూటమి శ్రేణులు**

**రామచంద్రపురం(మనసులో మాట) జనవరి01.** నూతన సంవత్సర వేడుకల సందర్భంగా రామచంద్రపురంలోని లలితా నగర్ గ్రౌండ్స్ కోలాహలంగా మారింది. 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కలిసేందుకు భారీ సంఖ్యలో అధికారులు, కూటమి పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు తరలివచ్చారు. ఉదయం నుంచే లలితా నగర్ గ్రౌండ్స్ జనసంద్రంగా మారింది. మంత్రి సుభాష్, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ శుభాకాంక్షలు స్వీకరించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు, అభిమానులు, అధికారుల కోసం మంత్రి సుభాష్, ఆధ్వర్యంలో ప్రేమపూర్వకమైన విందు (లంచ్) ఏర్పాటు చేశారు. మంత్రి సుభాష్ ఆప్యాయత పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, రామచంద్రపురం ఆర్డిఓ అఖిల, డీఎస్పీ రఘువీర్, అమలాపురం ఆర్డీవో, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు, ఉండవెల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, చవ్వాకుల నారాయణమూర్తి, మేడిశెట్టి రవికుమార్, చందమామ వాసు, సలాది నాయుడు, కంచుమర్తి బాబురావు, గరికపాటి సూర్యనారాయణ, కడియాల రాఘవన్, కవల నానాజీ,వళ్ళు అర్జున రావు, పేపకాయల నారాయణ రావు, శివల సుబ్రహ్మణ్యం, ఆకుల నారాయణ రావు, జాస్తి విజయలక్ష్మి, గజలక్ష్మి, బల్ల లక్ష్మి, దమ్ములపాటి విజయలక్ష్మి, పెద్ద ఎత్తున మహిళలు, క్లస్టర్,బూత్, వార్డు కమిటీ నాయకులు, గ్రామ కమిటీల అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచులు, డీసీలు, ఉపాధ్యాయ సంఘాలు, స్వఛ్ఛంద సంస్థల ప్రతినిధులు భారీగా తరలివచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 2026 లో ప్రజలకు మెరుగైన
# సేవలే లక్ష్యంగా పనిచేయాలి

**- ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్**







**ఏలూరు జనవరి 1 (మనసులో మాట)** .. ఏలూరు రేంజ్ ఐజి కార్యాలయంలో 2026వ నూతన సంవత్సర వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఐజి అశోక్ కుమార్ మాట్లాడుతూ... 2025లో పోలీస్ శాఖ సాధించిన విజయాలను అభినందిస్తానే, 2026లో సాంకేతికతను జోడించి నేర నియంత్రణలో మరెన్నో మార్పులు తీసుకొస్తామని తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజా పోలీసింగ్ పీపుల్ ఫ్రెండ్లీ పోలీసింగ్ మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదన నివారణ కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల భద్రత కోసం నిరంతర శ్రమించేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని పోలీసు అధికారులు పునరుద్ఘాటించారు. జిల్లా ఎస్పీ ప్రతాప్ సింగ్ కిషోర్ పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# గంజాయితో పట్టుబడ్డ ఇద్దరు ముద్దాయిలు అరెస్ట్

- 22 కే. జి ల గంజాయి, 18 లక్షల 98 వేల 550 రూపాయల తో పాటు మోటార్ సైకిల్ స్వాధీనం...
- వివరాలు వెల్లడించిన కాకినాడ ఎస్డిపిఓ పాటిల్ దేవరాజ్ మనీష్



**కాకినాడ( మనసులో మాట) జనవరి 1..** నిషేధిత గంజాయి, దొంగతనం కేసులలో పాత నేరస్తుడు, చట్టంతో విభేదించిన మైనర్ బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.55వేలు విలువ చేసే 22కేజీల గంజాయి, రూ.18,98,550/-లు నగదు, మోటారు సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు కాకినాడ ఎస్డీపివో పాటిల్ దేవరాజ్ మనీష్ వెల్లడించారు. డిఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 17కేసుల్లో పాత ముద్దాయి సూర్యనారాయణ పురానికి చెందిన కాకర లోవరాజు(31),పై పలు స్టేషన్లలో కేసులు ఉన్నాయని అన్నారు. పోలీసులు నిఘా ఎక్కువ ఉండడంతో చట్టంతో విభేదించిన మైనర్ బాలుని సహకారంతో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు, ఇళ్ళల్లో దొంగతనాలు చేస్తున్నాడని తెలిపారు.కార్యక్రమంలో 1టౌన్ సీఐ నాగ దుర్గారావు, సీసీఎస్ ఎస్సివి.కృష?, తదితరులు పాల్గొన్నారు.

# జనసేనాని ఆదేశాలనే ధిక్కరిస్తున్నారా?!

- ▸▸ పార్టీ మండల అధ్యక్షుల ఎంపికలో తెర వెనుక రాజకీయాలు
- ▸▸ మా నాయకుడు చెప్పిన వారినే గెలిపించాలని ఎంపీ వర్గీయుల ప్రచారం చేస్తున్నారా?!
- ▸▸ కాకినాడ ఎంపీ తంగెళ్ళ జోక్యం పట్ల నియోజకవర్గ జనసైనికుల ఆగ్రహం
- ▸▸ పార్టీ అధినేతకు ఫిర్యాదు చేసేందుకు సమాయత్తం అవుతున్న జనసైనికులు





**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా.. మనసులో మాట ప్రతినిధి..** ఉప ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో ఎవరికి వారే కింగ్ మేకర్లు. రాజు లేని రాజ్యంలో అందరూ రాజులే, అందరూ మంత్రులే. అడిగే వాడెవడు..అడ్డుకున్నవాడెవడు అన్న చందంగా ఉంది. తొలుత జనసేన పార్టీకి ఒక ఇన్చార్జిని నియమించారు. ఆయనకు గుర్తింపు వచ్చేస్తోంది..మమ్మల్ని పట్టించుకోవటం లేదనే ఈర్ష్య..ఈ విషయం ఆ నోటా..ఈ నోటా డిప్యూటీ సీఎం (పిఠాపురం ఎమ్మెల్యే) పవన్ కళ్యాణ్ చెవికి చేరింది. ప్రక్షాళన చేయాలనే ఆలోచనతో ఫైవ్ మెన్ కమిటీ వేశారు. అదీ మూనాళ్ళ ముచ్చటగానే ముగిసింది. ఇప్పుడు జనసేన వ్యవహారం అంతా కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి బాబు చేతుల్లోనే. అయితే పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీలో కీలకంగా ఓదూరి కిశోర్ చూసేవారికి కనిపిస్తున్నా..ఆడేది ఆడించేది మాత్రం ఆ ఇద్దరు నేతలే. మళ్ళా ఈ ఇద్దరు నేతలలో ఒకరు మాత్రమే..కింగ్ మేకర్ లా చక్రం తిప్పుతూ జనసైనికులలో తీవ్ర అసంతృప్తికి కారణమవుతున్నారు. జనసేనాధిపతి పవన్ కళ్యాణ్ క్షేత్ర స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలి..అంతా పారదర్శకంగా ఉండాలని, మిగిలిన పార్టీలకు ఆదర్శప్రాయంగా ఉండాలని భావిస్తున్నారు. అదే విషయాన్ని పార్టీ కీలక నేతల వద్ద పదేపదే ప్రస్తావిస్తూ ఉంటారు. అయితే ఆచరణలోకి వచ్చే సరికి పార్టీ అధినేత మాటలు, ఆదేశాలు బేఖాతరు చేస్తూ..నేను చెప్పినట్లు నడవాలనే విధంగా తెర వెనుక రాజకీయ వ్యూహాలకు తెర తీయడాన్ని నిఖార్సయిన జనసైనికుల జీర్ణించుకోలేకపోతున్నారు.

**పిఠాపురం నియోజకవర్గంలో మూడు మండలాలు ఉన్నాయి. ఈ మండలాల్లో..**

పిఠాపురం అర్బన్, రూరల్, గొల్లప్రోలు అర్బన్, రూరల్, యూ కొత్తపల్లి మండలాలకు (అయిదు స్థానాల్లో) పార్టీ అధ్యక్షులను ఎంపిక చేసుకోవాల్సి ఉంది. ఇప్పటికే వార్డు ఇన్చార్జులు, బూత్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ ఇన్చార్జుల ఎంపిక ప్రక్రియ పిఠాపురం టౌన్, గొల్లప్రోలు టౌన్ తప్పిస్తే మిగిలిన చోట్ల దాదాపు పూర్తయిందని తెలుస్తోంది. ఇక పార్టీ మండల అధ్యక్షులను ఎంపిక చేసుకోవాలి. ఆ ఘట్టం కూడా పూర్తయితే పార్టీ మండల అధ్యక్షులు అంతా కలిసి నియోజకవర్గ ఇన్చార్జిని ఎంపిక చేసుకుంటారు. సాధారణంగా ఏ పార్టీ అయినా..నియోజకవర్గ ఇన్చార్జిని మొదట నియమించి..ఆయనకు నచ్చిన వారిని మండల శాఖలకు అధ్యక్షులుగా ఆ పార్టీ అధినాయకత్వానికి సిఫార్స్ చేస్తారు. నియోజకవర్గ ఇన్చార్జి సూచించిన వారికే నూటికి నూరు శాతం ఆయా కొలువులు వరిస్తాయి.

కాకపోతే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కింది స్థాయి నుంచి పై స్థాయి నాయకుడి ఎంపిక జరగాలనేది ఆలోచన. ఈ విధానం మంచిదే. కాకపోతే.. కింది స్థాయి నాయకుల ఎంపిక విషయంలో పై స్థాయి నాయకుల జోక్యం పట్ల పిఠాపురం నియోజకవర్గం జనసైనికులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అనుచరులమని ప్రచారం చేసుకోవడాన్ని తప్పుపడుతున్నారు. నిజానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కు ఈ విషయం తెలిసి ఉండకపోవచ్చు. ఇంత చీప్ రాజకీయాలు చేస్తారని ఎవరూ అనుకోరు. కాకపోతే ఎంపీ గారు..ఫలానా నాయకుడినే మండలాధ్యక్షుడిగా ఎంపిక చేయమన్నారని, ఆ అభ్యర్థికే వార్డు, బూత్ ఇన్చార్జులు ఓటు వేయాలని డిమాండు చేయటాన్ని జనసైనికులు వ్యతిరేకిస్తున్నారు.

పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం, గొల్లప్రోలు, యూ కొత్తపల్లి మండలాల్లో రమారమి 768 వార్డు ఇన్చార్జులు, 250 బూత్ ఇన్చార్జులు ఉన్నారు. అలాగే గ్రామ కమిటీ అధ్యక్షులు ఉంటారు. వీరంతా కలిసి నియోజకవర్గ ఇన్చార్జిని ఎంపిక చేసుకోవాలి. అయితే.. ఇప్పట్లో నియోజకవర్గ ఇన్చార్జిని ఎంపిక చేసుకునే అవకాశాలు కనిపించటం లేదు. ఎందుకంటే.. పార్టీ మండల కమిటీ అధ్యక్ష పదవుల ఎంపిక ప్రక్రియలోనే అసంతృప్తి, ఆగ్రహం తీవ్ర స్థాయిలో వ్యక్తమవుతోంది.

పిఠాపురం రూరల్ లో పార్టీ అధ్యక్ష పదవికి అయిదుగురు ఆశావహులు ఉన్నట్లు జనసైనికులు చెబుతున్నారు. వీరిలో తోలేటి శిరీష, పిల్లా శివ శంకర్, వెన్నా జగదీష్, బొజ్జా రామ ప్రసాద్, గోపు సురేష్ పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఈ అయిదుగురిలో ఒకరిని మండల శాఖ అధ్యక్షునిగా ఎంపిక చేసుకోవాలి. అయితే.. పిల్లా శివ శంకర్ ను ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ బలపరుస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. ఎంపీ తాలూకా..అని కొందరు విస్తృతంగా ప్రచారం చేస్తుండటంతో..మిగిలిన అభ్యర్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే యూ కొత్తపల్లి మండలంలో రావు అక్షయ్, వేగిశెట్టి సూర్య నిఖిల్, వీ ధనరాజు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. కాకపోతే రావు అక్షయ్ ఎంపీ తంగెళ్ళ అభ్యర్థి అన్నట్టు ప్రచారం జరుగుతోంది. గొల్లప్రోలు రూరల్ కు వచ్చేసరికి అమరాది వల్లీ రామకృష్ణ, జ్యోతుల శ్రీనివాస్ మండల శాఖ అధ్యక్ష పదవికి ప్రయత్నిస్తునట్టు సమాచారం. వీరిలో అమరాదికి ఎంపీ ఉదయ్ అభయ హస్తం ఇచ్చినట్లు చెబుతున్నారు. పిఠాపురం టౌన్ కు వచ్చేసరికి కూరాకుల అరవింద్, చెల్లుబోయిన సతీష్ పేర్లు వినిపిస్తున్నాయి. వీరిలో కూరాకుల అరవింద్ ఎంపీ ఉదయ్ మద్దతిస్తున్నారనే ప్రచారం వినిపిస్తోంది. అలాగే గొల్లప్రోలు టౌన్ కు మామిడాల సూరిబాబు, మద్రి దొరబాబు, గరగ తాతాజీ జనసేన మండల కమిటీ అధ్యక్ష పదవుల కోసం యత్నిస్తున్నారు. మామిడాలకు బసవా చిట్టిబాబు మద్దతు ఉన్నట్టు చెబుతున్నారు. ఈ బసవా జనసేన జిల్లా నేతలతో చనువు ఉండటంతో మామిడాలకే మండల అధ్యక్ష పదవి ఖాయమని ప్రచారం చేస్తున్నారు.

అంటే జనసేన పార్టీ మండల అధ్యక్ష పదవి దక్కాలంటే..కాకినాడ ఎంపీ మద్దతో, జిల్లా పార్టీ అధ్యక్షుడి ఆశీస్సులు తప్పక ఉండాలని, అటువంటి వారికే పదవులు వరిస్తాయని అంటున్నారు. అటువంటప్పుడు ఆ నాయకులే ఫలానా వాడు మండలాధ్యక్షుడు..మిగిలిన వారు మూసుక్కూర్చోండని చెప్పేస్తే సరిపోతుంది కదా..గ్రామ, వార్డు, బూత్ కమిటీ ఇన్చార్జులని హడావిడి ఎందుకని జనసైనికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. పార్టీ మండల అధ్యక్ష పదవికి ఇంత రాజకీయం అవసరమా?, ఎంపీ జోక్యం చేసుకోవాలా? అని నిలదీస్తున్నారు.

పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ మండల అధ్యక్ష ఎంపిక ప్రక్రియలో పార్టీ కీలక నేతలు తెర వెనుక రాజకీయ మంతనాల విషయం జనసేనాధిపతి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్ళాలని ఒక వర్గం నిర్ణయించుకున్నట్టు సమాచారం. నిష్పక్షపాతంగా జనసేన మండల అధ్యక్ష ఎన్నికలు జరగకుంటే తమ సభ్యత్వాలను రద్దు చేసుకుని, పార్టీకి దూరంగా ఉండాలని కూడా నిర్ణయించుకున్నట్టు ప్రచారం జరుగుతోంది.

బహుశా జనవరి నెలలో పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని పిఠాపురం టౌన్, రూరల్, గొల్లప్రోలు టౌన్, రూరల్, ఉప్పాడ కొత్తపల్లి మండలాలకు పార్టీ అధ్యక్ష ఎన్నికలైతే నిర్వహించాలనేది ఆ పార్టీ అధిష్టానం యోచన. పారదర్శకంగా..అందరికీ ఆమోద యోగ్యమైన రీతిలో మండల శాఖ అధ్యక్షుడి ఎంపిక ఉండాలని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశించినట్లు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో చూస్తే..అధ్యక్షుడు పవన్ ఆదేశాలకు, దిగువన నేతల చర్యలకు అస్సలు పొంతన లేదు. నాయకుడి మాటలు మాటలే..దిగువ స్థాయిలో చూస్తే 'తమ మనుషులు, తమ వర్గం' అంటూ వర్గ విభేదాలకు ఆజ్యం పోస్తున్నట్టు కనిపిస్తోందని పిఠాపురం జనసైనికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ విషయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకుంటారా?, ఆ పార్టీ కేంద్ర ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి రామ్ ఎటువంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపై జన సైనికులు ఆసక్తిగా వేచి చూస్తున్నారు.



## దేవాలయాల అదనపు ఈఓగా ధనలక్ష్మి బాధ్యతల స్వీకరణ

**పిఠాపురం, మనసులో మాట జనవరి 1:** స్థానిక చారిత్రక పుణ్యక్షేత్రమైన శ్రీ కుంతీ మాధవ స్వామి వారి గ్రూప్ దేవాలయాల అదనపు కార్యనిర్వహణాధికారిగా బొడ్డేపల్లి ధనలక్ష్మి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది ఆమెకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వసతులు కల్పించడమే తన ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. దేవాలయ పవిత్రతను కాపాడుతూ, అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రానున్న పండుగలు, విశేష పర్వదినాల్లో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అధికారులు, అర్చక బృందం సిబ్బంది పాల్గొని కార్యనిర్వాహణాధికారిని ధనలక్ష్మి కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జనవరి నుంచి రూ.20లకే కేజీ గోధుమ పిండి పంపిణీ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా పోషకాహార భద్రతను బలోపేతం చేయడం, ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) లబ్ధిదారులలో ఆహార వైవిధ్యం పెంపొందించడం, మెరుగైన పోషక ఫలితాలు సాధించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రం రాజమహేంద్రవరం అర్బన్ పరిధిలోని అన్ని చౌక ధరల దుకాణాలలో జనవరి 2026 మాసం నుంచి ప్రతి రైస్ కార్డుకు 1 కేజీ గోధుమ పిండి ప్యాకెట్‌ను కేవలం రూ.20లు ధరకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకం అమలుకు గాను రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలోని చౌక ధరల దుకాణాలకు మొత్తం 62.400 మెట్రిక్ టన్నుల గోధుమ పిండి కేటాయించినట్లు తెలిపారు. రాజమహేంద్రవరం అర్బన్ ఏరియాలో మొత్తం 105 రేషన్ షాపులు ఉండగా, వాటి పరిధిలో 83,482 రైస్ కార్డులు ఉన్నట్లు తెలిపారు. కావున రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలోని రైస్ కార్డుదారులందరూ ప్రస్తుతం అందజేస్తున్న రేషన్ సరుకులతో పాటు రూ.20లు చెల్లించి 1 కేజీ గోధుమ పిండి ప్యాకెట్‌ను పొందవలసిందిగా జిల్లా పౌరసరఫరాల శాఖ ద్వారా విజ్ఞప్తి చేస్తోందని జేసీ వై మేఘా స్వరూప్ తెలిపారు.

## ఆధ్యాత్మికతతోనే ఉన్నత లక్ష్యాల సాధన ఉమర్ అలీషా





**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 1:** పిఠాపురం పట్టణ శివారు చిత్రాడ మార్గంలో గల విశ్వవిజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జీవిత ఆశయం సాధించడానికి మానసిక శక్తి, మనోధైర్యం, మానసిక సంకల్పంతో కూడిన ఆధ్యాత్మిక తాత్త్విక జ్ఞాన శక్తి అవసరం అని పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా సద్గురువర్యులు అన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జనవరి 1వ తేదీ గురువారం ఉదయం 9:30 గంటలకు విశ్వవిజ్ఞాని, పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా సద్గురువర్యుల అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన జ్ఞానమహాసభలో పీఠాధిపతి అనుగ్రహ భాషణం చేస్తూ మనసును స్థాయి పరుచుకునే తత్వము ఆధ్యాత్మిక తత్వమని, మన జీవితంలో ఏర్పడుతున్న చిన్న చిన్న వివాదాల నుండి తొలగి, నిరంతరం సుఖసంతోషాలతో జీవించడానికి మంచి చెడుల విశ్లేషణతో కూడిన మానసిక స్థితిని ఆధ్యాత్మిక తత్వం ద్వారా ఏర్పరచుకోవాలని ప్రబోధించారు. మనలో ఉన్న లోపాలను సవరించుకోకుండా ఎన్ని కార్యకలాపాలు చేసినా లాభం ఉండదని, మనలోని లోపాలను తొలగించుకునే విధానం ఆధ్యాత్మిక తత్త్వమని అన్నారు. మానవత్వాన్ని బోధించేదే మతం అని, మానవత్వాన్ని హరించేది మతం కాదు, రాక్షసత్వం అని అభివర్ణించారు. మన శరీరంలో గుండె, కిడ్నీలు మొదలైన అవయవాలు నిరంతరం శ్రమిస్తూ ఉన్నట్లుగా మన జీవితంలో మనమంతా ఆశయం వైపు పట్టుదలతో ప్రయత్నం చేసి, సాధించాలనే తపనతో ప్రయత్నించినప్పుడు ఆశయాన్ని సాధించి ఆనందం పొందవచ్చని తెలిపారు. మానసిక వ్యవస్థలో అనారోగ్యం ఏర్పడినట్లయితే అది శారీరకంగా, మానసికంగాను ఇబ్బందులకు గురిచేస్తుందని, మనసును తాత్త్విక జ్ఞాన శక్తితో నింపుకోవడానికి సద్గురు మార్గంలో త్రయీ సాధన ఆచరించాలని ప్రబోధించారు. పర్యావరణ పరిరక్షణ నిమిత్తం గురు దక్షిణగా ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటి ప్రకృతిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అమెరికా నుండి విచ్చేసిన శ్రీ కిరణ్ ప్రభ మాట్లాడుతూ ఈ పీఠం నిర్వహిస్తున్న బాలవికాస్ కార్యక్రమాలను కొనియాడారు. త్యాగం గురించి ప్రసంగిస్తూ ఈ పీఠంలో ట్రస్ట్ తరఫున చేసే కార్యక్రమాలను శ్లాఘించారు. మరొక అతిథి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శ్రీ డా.కొండా నరసింహారావు, శ్రీమతి అలివేలు మంగాదేవి దంపతుల శంఖారావంతో సభ ప్రారంభమైంది. కార్యక్రమంలో తాత్త్విక బాల వికాస్ చిన్నారులు ఉర్వీష, వర్షిణి, కైవల్య జ్యోతి, నవ్యశ్రీ, భవిజ్ఞశ్రీ ప్రసంగాలు అందరినీ అలరించాయి. శ్రీమతి ఉమాముకుంద నేతృత్వంలో సంగీత విభావరి కీర్తనలు అందరినీ రంజింప చేశాయి. మదర్ ఇండియా ఇంటర్నేషనల్ ఛైర్మన్ శ్రీ పిల్లి తిరుపతిరావు మరియు వారి బృందం సద్గురువర్యులను సత్కరించారు. ఉమర్ అలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా పీఠాధిపతుల దివ్య హస్తాల మీదుగా మహిళా యువతకు డ్రెస్ పంపిణీ చేశారు. అలాగే శ్రీ దంగేటి రామకృష్ణ గారి సహకారంతో పీఠాధిపతుల చేతుల మీదుగా ధాన్యపు కుచ్చుల పంపిణీ చేశారు. నూతన సంవత్సర విశేషాలను శ్రీ వై. ఉమేష్ కుమార్ సభకు తెలియజేయగా, అవధాని యర్రంశెట్టి ఉమామహేశ్వరరావు సభా వ్యాఖ్యానం చేశారు. కార్యక్రమానంతరం వివిధ ప్రదేశాల నుండి వచ్చిన అశేష భక్తజనులు సద్గురువర్యుల దర్శనం పొంది భోజన ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సభ్యులు శ్రీ ఏ.వి.వి. సత్యనారాయణ, శ్రీ పింగళి ఆనంద్ కుమార్, శ్రీ రేఖ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా 105మంది సద్గురువర్యాల నుండి మహా మంత్రోపదేశం పొందారు.



## గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**గోకవరం (మనసులో మాట), జనవరి 1 :** నూతన సంవత్సరం సందర్భంగా గోకవరంమండల ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ని గురువారం పలువురు అధికారులు, వైసీపీ నాయకులు, అభిమానులు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల మండల అభివృద్ధి అధికారి గోవింద్, డిప్యూటీ ఎండిఓ, పలువురు సచివాలయ సిబ్బంది, పంచాయతీ అధికారులు, జట్టు కార్మిక సంఘాలు, వైసిపి కార్యకర్తలు, నాయకులు ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబును కలసి అభినందించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కొత్త సంవత్సరం గోకవరం మండల ప్రజలందరికీ మేలు జరగాలని ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు వచ్చిన వారందరికీ అభినందనలు తెలిపారు

## రాష్ట్రపతి చేతుల మీదుగా సోర్ ప్రామాణిక పత్రాన్ని అందుకున్న ఎంపీ హరీష్ బాలయోగి




**అమలాపురం (మనసులో మాట) జనవరి 1..** రాష్ట్రపతి భవన్ లో గురువారం నిర్వహించిన నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపక మంత్రిత్వ శాఖ నిర్వహించిన స్కిల్లింగ్ ఫర్ ఏఐ రెడీనెస్ (SOAR) లెర్నింగ్ మాడ్యూల్స్ ప్రామాణిక పత్రాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి అందుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ, రాబోయే దశాబ్దంలో కృత్రిమ మేధస్సు(AI) దేశ జీడీపీ, ఉపాధి అవకాశాలు మరియు మొత్తం ఉత్పాదకతలో కీలక పాత్ర పోషించనుందన్నారు. విద్యార్థులు సాంకేతికత, జ్ఞానం మరియు నైపుణ్యాలను సమాజ సేవకు వినియోగించి, సవాళ్లకు పరిష్కారాలు కనుగొని, ఇతరులను సాధికారత కలిగించేలా ఉపయోగపడుతుందన్నారు. ఈ నూతన సంవత్సరం తొలి రోజున ఈ కార్యక్రమంలో పాల్గొనడమే కాకుండా రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా ఈ పత్రాన్ని అందుకోవడం సంతోషంగా ఉందని ఎంపీ హరీష్ బాలయోగి పేర్కొన్నారు.

## ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు





**ఏలూరు, జనవరి 1 (మనసులో మాట)..** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ కార్యాలయంలో చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ అధ్యక్షతన 2026 నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంలు అందజేశారు. నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు తీసుకు రావాలని ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధి, గ్రామీణ మౌలిక సదుపాయాల బలోపేతం, ప్రజా సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు అయ్యేందుకు అంకితభావంతో అధికారులు, సిబ్బంది పనిచేయాలని సూచించారు. ప్రజల సహకారం, అధికార యంత్రంగా సమన్వయముతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.



## టిడిపి నేతల ఇంట అంగరంగ వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

### పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ జీను మణిబాబు

**జగ్గంపేట (మనసులోమాట) జనవరి 1..** జగంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండటంతో జగ్గంపేటలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షుడు జీను మణిబాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య వెలేరే అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొత్త కొండబాబు తదితరుల ఇళ్ల వద్ద నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పలువురు ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, పలువురు అధికారులు, పల సంఘాలు, వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. టిడిపి యువనేత వెలిశెట్టి బుజ్జి పుట్టినరోజు సందర్భంగా జీను మణిబాబు జగ్గంపేట గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికులందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఈ సంవత్సరం అంతా ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, టిడిపి కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు దుస్తులు పంపిణీ చేసిన తహసిల్దార్ విద్యాపతి



**అయినవిల్లి (మనసులో మాట) జనవరి 1..** నూతన సంవత్సర శుభ సందర్భంగా అయినవిల్లి మండలంలో వీఆర్ఏలుగా పనిచేస్తున్న వారందరికీ తాహసిల్దార్ విద్యాపతి నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. గురువారం అయినవిల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏలకు నూతన సంవత్సరం పురస్కరించుకుని వారికి నూతన వస్త్రాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు ఇంతవరకు ఏ తహసిల్దార్ మాకు నూతన వస్త్రాలు ఇవ్వలేదని ఎంతో పెద్ద మనసు చేసుకొని మాకు ఈ నూతన సంవత్సరంలో నూతన వస్త్రాలు అందించిన మీరు ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆశీర్వదించారు.

## నారా లోకేష్ యువజన ఫౌండేషన్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**కాకినాడ(మనసులో మాట) జనవరి 1..** పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్న నారా లోకేష్ యువజన ఫౌండేషన్ కార్యాలయంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు పేదవారి సమక్షంలో ఘనంగా గురువారం నిర్వహించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బును జిల్లా అధ్యక్షులు బత్తుల సూర్య ప్రసాద్ ప్రత్తిపాడు పౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్, రూరల్ అధ్యక్షులు మండపాక నాగబాబు, కాలాడి వెంకటేష్, కమిటీ సభ్యులు, మహిళలు,అభిమానులు గజమాలతో సత్కరించి కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర కమిటీ ఏర్పాటు చేసిన జాయింట్ బిర్యానీ అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజీ ద్వారా పేదలకు పంపిణీ చేశారు. అదే విధంగా కాకినాడ రూరల్ మండపాక నాగబాబు టీం గుంటముక్కల కామేశ్వరరావు వారి కుమార్తె ఏర్పాటుచేసిన దుప్పట్లు పేదలకు పంపిణీ జరిగింది. సుబ్బు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారా లోకేష్ సభజన ఫౌండేషన్ కమిటీ సభ్యులు మండపాక వీర వెంకట సత్యనారాయణ అన్నపూర? కుమారి ఝాన్సీ భారీ ఎత్తున మహిళలు అభిమానులు పాల్గొన్నారు

### నూతన ఆలోచనలతో

# 'నన్నయ'ను మరింత అభివృద్ధి చేద్దాం

### - వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** నూతన సంవత్సరంలో నూతన ఆలోచనలతో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయాన్ని మరింత అభివృద్ధి చేద్దామని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ హాజరై 2026 యూనివర్సిటీ క్యాలెండర్ ను ఆవిష్కరించి సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలోనే ఎక్కువ అనుబంధ కళాశాలలతో అతి పెద్ద విశ్వ విద్యాలయమైన ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయ కుటుంబానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2025వ సంవత్సరంలో మూడు నూతన భవనాలు విశ్వ విద్యాలయంలో ప్రారంభించామని, యోగాంధ్రాతో రికార్డులు సాధించామని, నారీఫెస్ట్, ఫుడ్ ఫెస్ట్, భాషా, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని నింపామని, జాతీయ అంతర్జాతీయ సదస్సులు నిర్వహించి అకడమిక్ గా ముందుకు సాగామని చెప్పారు. ఈ నూతన సంవత్సరంలో రెట్టింపు ఉత్సహంతో అకడమిక్ అభివృద్దే లక్ష్యంగా ముందుకు తీసుకు వెళ్ళడంలో అందరూ సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం సిబ్బంది అంతా ఒకే కుటుంబంగా పని చేసినప్పుడు మంచి ఫలితాలు వస్తాయని తెలియజేశారు. తరువాత విశ్వ విద్యాలయం అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విశ్వవిద్యాలయ శ్రేయోభిలాషులు వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కేవీ స్వామి, విశ్వ విద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా టిడిపి అధికార ప్రతినిధి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన టిడిపి, జనసేన శ్రేణులు



**జగ్గంపేట (మనసులోమాట) జనవరి 1..** జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి రేఖా బుల్లి రాజు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, అధికారులు విచ్చేశారు. విచ్చేసిన వారందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేఖ బుల్లి రాజు మాట్లాడుతూఆశలు, ఆకాంక్షల నడుమ ప్రజలు 2026వ సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారని అన్నారు. గడియారంలో అర్ధరాత్రి 12 గంటలు కనిపించగానే బాణసంచా వెలుగులు, కేరింతలతో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్నంటాయని యువత కేక్‌లు కట్ చేసి, నృత్యాలతో హోరెత్తించారు. మరోవైపు, వైకుంఠ ఏకాదశి కూడా కలిసిరావడంతో వేలాది మంది భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలతో కొత్త ఏడాదిని ప్రారంభించారని రేఖ బుల్లి రాజు అన్నారు. ఈ సందర్భంగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కు నియోజవర్గంలోని కూటమి నాయకులు ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ, రాబోయే 2026వ సంవత్సరంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ నాయకత్వంలో జగ్గంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజపూడి చుట్టుపక్క గ్రామాల నుంచి అధిక సంఖ్యలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రౌతు నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### - రౌతుకు శుభాకాంక్షల వెల్లువ



**రాజమహేంద్రవరం మనసులో మాట), జనవరి1:** మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు, రుడా మాజీ చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు ఇంట నూతన సంవత్సర వేడుకలు సందడిగా జరిగాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. రౌతుసేన ఆధ్వర్యంలో గజమాల వేసి న్యూ ఇయర్ గ్రీటింగ్స్ తెలిపారు. ఉదయం వేదపండితులు రౌతు సూర్య ప్రకాశరావుకు వేదాశీస్సులు అందజేశారు. రౌతు సేన ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. సీనియర్ నేత రౌతు సూర్య ప్రకాశరావుకు రాజమండ్రి సిటీ, రూరల్ లో అభిమానులు, కార్యకర్తలు, నాయకులతో పరిచయాలు ఉండటంతో వారంతా కొత్త సంవత్సరం ప్రారంభం రోజున భారీ సంఖ్యలో తరలివచ్చి ఆయనపై తమకు గల అభిమానం, గౌరవం చాటుకున్నారు. వచ్చిన వారందరిని రౌతు ఆప్యాయంగా పలకరిస్తూ సాదర స్వాగతం పలికారు. కార్యక్రమంలో రౌతు వరుణ్, మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష?, పెదిరెడ్ల శ్రీనివాస్, మాజీ ఫ్లోర్ లీడర్ పోలు విజయలక్ష్మి, మార్తి లక్ష్మి, అశోక్ కుమార్ జైన్, నందెపు శ్రీను, తలుపూరి ప్రసాద్, చెక్కా వెంకటేశ్వరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు తవ్వా రాజా, ఒంటెద్దు సూరిబాబు, అందనాపల్లి సత్యనారాయణ, మంచాల బాబ్జీ, ఇందిరా, సత్యనగర్ అనంత లక్ష్మి, కరీం ఖాన్, షేక్ హుస్సేన్ అలీ, సాయిబాబా, ఆరవ సురేష్ మానె దొరబాబు, బాలక ృష?, ఏ ఎస్ రవీంద్ర, సుధీర్ బాబు, కృష?వేణి, బొంత శ్రీహరి, పెంకే సురేష్, సుధారాణి, రాజు, కురిమిల్లి శ్రీను, మరడాపు శ్రీరాములు, దూర్వాసుల సత్యనారాయణ, కంది రాఘవ, రొక్కం త్రినాధ్, బిల్డర్ చిన్న, మింది నాగేంద్ర, గేడి అన్నపూర?రాజు, మార్గాని బుజ్జి, దుంగా సురేష్, యజ్జరపు మరిడయ్య, కోరుమిల్లి శ్రీను, యజరపు శ్రీను, కాటం రజనీకాంత్, పితాని కుటుంబరావు తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## టిడిపి నేతల ఇంట అంగరంగ వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

### పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ జీను మణిబాబు



**జగ్గంపేట (మనసులోమాట) జనవరి 1 ..** జగంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండటంతో జగ్గంపేటలో జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షుడు జీను మణిబాబు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్ వి ఎస్ అప్పలరాజు, ఆర్యవైశ్య వెలేరే అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కొత్త కొండబాబు తదితరుల ఇళ్ల వద్ద నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. పలువురు ప్రజాప్రతినిధులు, పలువురు నాయకులు, పలువురు అధికారులు, పల సంఘాలు, వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. టిడిపి యువనేత వెలిశెట్టి బుజ్జి పుట్టినరోజు సందర్భంగా జీను మణిబాబు జగ్గంపేట గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికులందరికీ నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఈ సంవత్సరం అంతా ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, టిడిపి కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రఘోత్తమ తీర్థ ఆరాధన



**కాకినాడ (మనసులో మాట) జనవరి 1 ..** ఉత్తరాది మఠ యతివరేన్యులు లు శ్రీ రఘోత్తమ తీర్థుల ఆరాధన మహోత్సవ కార్యక్రమాలు స్థానిక మధ్వసభ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించబడింది .తొలుత చొల్లంగి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ రఘోత్తమ తీర్థ మృతిగా బృందావనానికి విశేష పంచామృతాభిషేకము పుష్పాలంకరణ పట్టు వస్త్రాల సమర్పణ మధ్వ పురోహితులు యాతగిరి మద్వేష్ ఆచార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ రఘోత్తమ తీర్థుల తైల వర? చిత్రపటంతో కోపల్లె శేషగిరిరావు ఆధ్వర్యంలో భక్తులందరూ ప్రదక్షిణ పూర్వకంగా ఊరేగింపు కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్తరాది మఠ పీఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ ఆదేశానుసారం కోటి సార్లు దేశవ్యాప్తంగా శ్రీ రఘోత్తమ తీర్థ స్తోత్ర పారాయణ కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. శ్రీహరి వాయు స్తుతి మరియు శ్రీ రఘుత్తమ తీర్థ స్తోత్ర సామూహిక పారాయణ కార్యక్రమాన్ని భక్తులు చేశారు. అనంతరం రామారావు పేట లో ఉన్న మధ్వసభలో కమిటీ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలతో అలంకార బ్రాహ్మణ పూజలో భాగంగా యాతగిరి పరశురా ఆచార్యులు, చిల్లరగే హనుమంత ఆచార్, యాతగిరి మద్వేష్ లను సత్కరించారు. స్వామీజీ ఆదేశానుసారం లక్ష బ్రాహ్మణ భోజనం కార్యక్రమంలో భాగంగా మధ్వగృహస్థులందరూ పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాచూరి శేషగిరిరావు, వేముగంటి రాము, డాక్టర్ యాతగిరి పరశురాం, డాక్టర్ సుసర్ల వెంకటరమణ టంకశాల సత్యనారాయణ మూర్తి, అధరాపరపు మూర్తి ,సుసర్ల చలపతి ,పన్యాల బుజ్జి ,జమ్మి కృషా?రావు ,రామ్మూర్తి, కోటి అనంతయేశ్వర రావు ,యాతగిరి రఘోత్తమ పలువురు పాల్గొన్నారు.




## జడ్పిటిసి బిందు మాధవి రఘురాం ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**జగ్గంపేట (మనసులోమాట) జనవరి 1..** జగ్గంపేట మండల జడ్పిటిసి ఒమ్మి బిందు మాధవి రఘురాం వివేకానంద పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మండల పరిధిలో కార్యకర్తలు ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడానికి అధిక సంఖ్యలో హాజరయ్యారు ఈ సందర్భంగా జెడ్పిటిసి బిందు మాధవి రఘురాం మాట్లాడుతూ అనేక గ్రామాల నుంచి ప్రజలు కార్యకర్తలు వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినందుకు వీరందరికీ ఎళ్లీళ్లేణపడి ఉంటానని ఆమె అన్నారు ఈ ఏడాదిలో ప్రతి ఒక్కరు మంచి భవిష్యత్తును కోరుకుంటూ వారు వారి వ్యాపారాలలో వ్యవసాయ పనులలో నిమగ్నమై ఉండాలని ఆమె కోరారు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆమె పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నీలపల్లి అప్పారావు. మూర్తి. తాతాజీ. భాను. విద్యార్థులు వివేకనంద స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాసంశెట్టి ఇంట 'నూతన సంవత్సర' సందడి

### -కార్మిక నాయకుడు, ఐఎన్టీయూసీ కార్మికుల శుభాకాంక్షలు



**లరాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** ఐఎన్టీయూసీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వాసంశెట్టి గంగాధరరావు ఇంట గురువారం ఘనంగా ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కార్మిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి గంగాధరరావుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందజేసి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు చెప్పారు. ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు, ఆటో డ్రైవర్లు, కార్మికులు తరలిరావడంతో గంగాధరరావు నివాసం కొత్త సంవత్సరం రోజున కళకళలాడింది. ఈ సందర్భంగా వాసంశెట్టి కేక్ కట్ చేశారు. తనకు శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## వాకర్స్ క్లబ్ ఉద్యాన వనములో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కాకినాడ (మనసులో మాట) జనవరి 1..** బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర మెడికల్ ఎడ్యుకేషన్ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఎం. రాఘవేంద్రరావు కేకు కట్ చేసి మాట్లాడారు. 2026 సంవత్సరం అందరికీ మంచి జరగాలని కోరుతున్నట్లు తెలిపారు. వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, ఏడుకొండలు, ఎం. సుబ్రహ్మణ్యం, ధన సాగర ప్రసాద్, మణి , గోపి ,సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడనగరఅభివృద్ధి - సుందరీకరణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

### - ఇన్చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ



**కాకినాడ (మనసులో మాట) జనవరి 1..** రానున్న రోజుల్లో కాకినాడ నగరాన్ని అభివృద్ధితో పాటు సుందరీకరణగా తీర్చిదిద్దేందుకు నగర ప్రజలందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ ఇన్చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నగర ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం కాకినాడ రామారావుపేటలోని కమిషనర్ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణను అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాస్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, టీపీఆర్ఓ శైలజతో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నూతన సంవత్సరంలో ప్రతి అధికారి, సిబ్బంది మరింత ఉత్సాహంతో విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు చివరి గడప వరకు చేరేలా సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నగర అభివృద్ధి, పరిశుభ్రత, సుందరీకరణ కార్యక్రమాల్లో ప్రజల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. కార్పొరేషన్ కార్యాలయ సెక్షన్ హెడ్‌లు, నగరంలోని పలు డివిజన్లకు చెందిన సచివాలయ ఉద్యోగులు, శానిటేషన్ సూపర్వైజర్లు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారు ఇన్చార్జీ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణకు పుష్పగుచ్చాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# అవయవదానం పోస్టర్ ను ఆవిష్కరించిన సిటీ, రూరల్, రాజానగరం ఎమ్మెల్యేలు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** నూతన సంవత్సరం సందర్భంగా రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు), రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామక ృష? లను కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పిఎంపి అసోసియేషన్) సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రచురించిన అవయవదానం పై అవగాహనా పోస్టర్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు తోరాటి ప్రభాకరరావు, జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం, మండల అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ ఖాన్, కార్యదర్శి మట్టా రమేష్, రాజానగరం మండల అధ్యక్షుడు బుడ్డిగ అప్పారావు, కార్యదర్శి కాపా సత్యనారాయణ, ఏ సురేష్ బాబు, సుంకర శ్రీనివాస్, కోల లక్ష్మీనారాయణ, మేక జానకీరామయ్య, డీ వీర్రాజు, వీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా కి అంతరాయం

**ముమ్మిడివరం(మనసులో మాట) జనవరి 1:** శుక్రవారం ఉదయం 9 గంటలు నుండి మధ్యాహ్నం 5 గంటల వరకు ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలో ఆర్.డి.ఎస్.ఎస్ పనులు నిమిత్తం 11 కేవీ ముమ్మిడివరం ఫీడర్ ను రెండు ఫీడర్లు చెయ్యటానికి కొత్త పోల్స్,లైన్ వేయటానికి విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రాంబాబు తెలిపారు.

విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు ముమ్మిడివరం, కొత్తలంక, కర్రివానిరేవు, గాడిలంక, అన్నంపల్లి, చింతపల్లి లంక, చిన్న కొత్తలంక, గేదెలంక, కోమానపల్లి, వరగల్లంక వడ్డిగూడెం, గోదాసివారిపాలెం కావున విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గ్రహించి డిపార్ట్మెంట్ కి సహకరించవలసినదిగా కోరారు

# యువత భాగస్వామ్యంతోనే రాష్ట్రాభివృద్ధి

**- బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడే రామచంద్ర యాదవ్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** యువత భాగస్వామ్యంతోనే రాష్ట్రాభివ ృద్ధి సాధ్యమని భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. రాజధాని అమరావతిలో తెలుగు రాష్ట్రాల యువత స్వరం, ఆశల ప్రతీకగా ఎదుగుతున్న బీసీవై వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ని తూర్పు గోదావరి జిల్లా బీసీవై పార్టీ సీనియర్ నేత అత్తిలి రాజు కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువత హక్కులు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, రాష్ట్ర అభివ ృద్ధిలో యువత భాగస్వామ్యంపై కీలకంగా చర్చించినట్టు అత్తిలి రాజు తెలిపారు. యువతను కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా, విధాన నిర?యాల్లో భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారన్నారు. యువత చైతన్యంతోనే రాష్ట్రానికి సుస్థిర భవిష్యత్తు సాధ్యమవుతుందనే విశ్వాసాన్ని రామచంద్ర యాదవ్ వ్యక్తం చేశారని అత్తిలి రాజు తెలిపారు.

# రాష్ట్ర ప్రజలకు కొత్త సంవత్సరంలో కొత్త కానుక

**- సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** కొత్త సంవత్సరంలో తమ కూటమి ప్రభుత్వం ప్రజలకు రేషన్ షాపుల ద్వారా కొత్త కానుక ఇస్తోందని, దానిలో భాగంగానే అతి తక్కువ ధరకు చెక్కి గోధుమ పిండిని అందించే కార్యక్రమాన్ని ఈ రోజు నుంచే ప్రారంభించిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రేషన్ షాపుల ద్వారా కిలో రూ.20లకే చెక్కి గోధుమ పిండిని అందించే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టగా రాజమహేంద్రవరంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ 11వ డివిజన్లోని వీఎల్ పురం పార్కు వద్ద ఉన్న రేషన్ షాపు వద్ద ఆ కార్యక్రమాన్ని నాయకులతో కలిసి ప్రారంభించారు. అర్హులకు వాటిని అందజేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ బయట మార్కెట్లో అధిక ధరకు విక్రయిస్తున్న గోధుమ పిండిని కూటమి ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ప్రజలందరికీ అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో కిలో రూ. 20లకే అందిస్తోందన్నారు. గోధుమ పిండిని తమకు అందుబాటులోకి తీసుకురండి అని ప్రజలు చేసిన విన్నపాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ కొత్త ఏడాది ఆరంభం నుంచి గోధుమ పిండిని రేషన్ షాపుల ద్వారా అందిస్తోందన్నారు. ఇది మంచి ప్రభుత్వం అనేందుకు ఇదొక నిదర్శనమన్నారు. కొద్దిగా ఆలస్యమైనప్పటికీ ప్రజలకు ఏం ఉపయోగమో ఆ పనులే కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. జనవరి 1వ తేదీన బ్యాంకులకు సెలవు కారణంగా పెన్షన్ దారులు ఇబ్బంది పడకూడదన్న ఆలోచనతో ముందురోజే డిసెంబరు 31వ తేదీనే లబ్దిదారులకు పెన్షన్లు అందిచినట్టు గుర్తు చేశారు. డివిజన్ ఇన్ఛార్జ్ కంటిపూడి రాజేంద్రప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షుడు మజ్జి రాంబాబు, డివిజన్ కమిటీ సభ్యులు, రేషన్ డీలర్స్ అసోసియేషన్ సభ్యులు, పౌర సరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తుమ్మలపల్లి రమేష్ స్వగృహంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు




**జగ్గంపేట (మనసులోమాట) జనవరి 1..** రామచంద్రపురం గ్రామంలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారి స్వగ ృహంలో సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రోగ్రాం ఇన్ కమిటీ ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి సాయి చందు పర్యవేక్షణలో అత్యంత ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.జగ్గంపేట నియోజకవర్గ జనసేన నాయకులు,కూటమి నాయకులు,కార్యకర్తలు గురువారం నూతన సంవత్సరం పురస్కరించుకుని కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామంలోని జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ స్వగ ృహానికి విచ్చేసి రమేష్ కు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గం లోని గోకవరం, గండేపల్లి, జగ్గంపేట, కిర్లంపూడి మండలాల నుంచి భారీ సంఖ్యలో జనసేన కార్యకర్తలు హాజరయ్యారు. విచ్చేసిన కార్యకర్తలు, ప్రజలందరికీ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నూతన సంవత్సరం లో ప్రజలందరికీ అన్ని రకాలుగా కలిసి రావాలన్నారు, రైతులకు సమయానికి వర్షాలు కురిసి ఆనందంగా ఉండాలని,కూటమి ప్రభుత్వం ద్వారా ఈ సంవత్సరంలో మరిన్ని అభివ ృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రజలందరికీ మరొక్కసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఎంపీటీసీలు, పంచాయతీ ప్రెసిడెంట్లు,జిల్లా కార్యదర్శులు, మండల అధ్యక్షులు,జనసేన నాయకులు,జనసైనికులు, నియోజకవర్గ అధికారులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలు జగనన్న పాలన కోరుకుంటున్నారు

**- ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలలో మాజీ ఎంపీ మార్గాని భరత్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** రాష్ట్రంలో ప్రజలు కేవలం అతి కొద్ది కాలంలోనే కూటమి ప్రభుత్వంపై అసంత ృప్తి వ్యక్తం చేస్తున్నారని, మళ్ళా జగనన్న పాలన ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారని మాజీ ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ అన్నారు. రాజమహేంద్రవరం నగర వైసీపీ కార్యాలయంలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు నడుమ నూతన సంవత్సర వేడుకలలో మార్గాని భరత్ పాల్గొన్నారు. నగర ప్రజలు, రాష్ట్ర ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్య ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఈ సందర్భంగా భరత్ ఆకాంక్షించారు. ఈ సమయంలో వైఎస్ జగన్ పాలనలో ప్రజలు ఉండి ఉంటే ఎన్నో అభివ ృద్ధి కార్యక్రమాలు, అలాగే ఆడపడుచులకు వాళ్ళ ఖాతాలో డబ్బులు జమ అయ్యి పండుగను కొత్త సంవత్సరాన్ని అందరూ ఆనందంగా జరుపుకుని ఉండే వారని భరత్ అన్నారు. జగనన్న పార్టీ ప్రజల శ్రేయస్సు కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం, అక్కా చెల్లెమ్మల సాధికారత కోసం పోరాడుతూనే ఉంటుందన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు మేము అందుబాటులో ఉంటామని, రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలకు మరల జగనన్న ప్రభుత్వం వచ్చి మంచి రోజులు రావాలని ఈ కొత్త సంవత్సరం సందర్భంగా మార్గాని భరత్ ఆకాంక్షించారు. ఈ వేడుకలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని భరత్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ టీకేవీ ఇంట నూతన సంవత్సర సంబరాలయ

**- తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు**





**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి ఇంట కోలాహలం నెలకొంది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చి డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ అరిగెల అరుణకుమారి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కాకర్ల హరిబాబు, రాజమండ్రి సిటీ అధ్యక్షుడు బాలేపల్లి మురళి, రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ జేటీ రామారావు, నిడదవోలు నియోజకవర్గం కోఆర్డినేటర్ భద్రం దొర, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నగర నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, సభ్యులు, రాజమహేంద్రి విద్యా సంస్థల ఉద్యోగులు, రాజమహేంద్రి రెడ్డి సంక్షేమ సంఘం ఆఫీస్ బేరర్స్, సభ్యులు, రాజమహేంద్రి ఆటో ఫైనాన్స్ అసోసియేషన్ ఆఫీస్ బేరర్స్, ఫైనాన్స్ ఓనర్లు, స్టేట్ ఆటో ఫైనాన్షియస్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగరాజు, వారి సమస్యల్లో పనిచేసే ఉద్యోగులు, సీతంపేట శెట్టిబలిజ సంఘం నాయకులు, తదితరులు వచ్చి శాలువాలు, పూలదండలు, పువ్వుల బొకేలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు విశ్వేశ్వర రెడ్డికి తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ టీకే విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరం ఆంధ్ర రాష్ట్ర ప్రజల జీవితంలో ఆనందం, సంతోషాలు నింపాలని, ప్రజలు కన్న కలలు నిజమ వ్వాలని, అనుకున్నది సాధించాలని ఆకాంక్షించారు. ప్రజలకు, వారి కుటుంబ సభ్యులకు, మన భారత దేశానికి ఈ సంవత్సరం సుఖ సంతోషాలు, శ్రేయస్సు, సమ ృద్ధి, సౌభాగ్యాలు కలగాలని ఆ భగవంతుడిని కోరుకుంటున్నట్టు టీకే విశ్వేశ్వర రెడ్డి తెలిపారు.

# ఎల్ఐసి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**పిఠాపురం,( మనసులో మాట) జనవరి 1:** నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పిఠాపురం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎల్ఐసి శాఖ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం నిర్వహించారు. కార్యాలయ ఆవరణలో రంగురంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సరం, స్వాగతం, సుస్వాగతం తో పాలసీదారులకు స్వాగతం పలుకుతూ ముగ్గులు వేశారు. బ్రాంచ్ మేనేజర్ జూపూడి రాము బ్రాంచ్ కార్యాలయంలో ఎల్ఐసి టీం భారీ కేకును కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2026 సంవత్సరం అందరికీ శుభం జరగాలని, అష్ట ఐశ్వర్యాలు కలగాలని, వ్యాపారం మరింత అభివ ృద్ధి చెంది ప్రతి ఒక్క ఎల్ఐసి ఏజెంట్ ఆర్థిక అభివ ృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమం అనంతరం స్వీట్లు పంచుతూ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ వంకా శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు సుబ్రహ్మణ్యం, రూప ,వర్ధిని దేవి, ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కే ఏడుకొండలు, రామరాజు, డెవలప్మెంట్ ఆఫీసర్లు శ్రీనివాస్, ప్రసాద్, శివ, పనీంద్ర ,చాముండేశ్వరి, పావని, ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు లోకా రెడ్డి రామక ృష?, కె వి వి సత్యనారాయణ, ట్రెజరర్ కొత్త రాంబాబు, డివిజనల్ ఈసీ మెంబర్ బివిస్ ప్రకాశరావు, ఏజెంట్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# యానాంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**- ఎమ్మెల్యే అశోక్ కు శుభాకాంక్షలు వెల్లువ**

**యానాం (మనసులో మాట), జనవరి 1:** యానాంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక గోపాల్ నగర్ లో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ను పలువురు ప్రముఖులు, పోలీస్, రెవిన్యూ, పి డబ్ల్యూడీ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, గొల్లపల్లి అభిమానులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దుస్సాలువాలతో సత్కరించి, పుష్ప గుచ్ఛాలు అందించారు. సుంకరపాలెం వర్తక సంఘం ప్రతినిధులు భారీ గజమాలతో అశోకుని సత్కరించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పుదుచ్చేరి ప్రభుత్వ డిల్లీ ప్రతినిధి మల్లాడి క ృష?రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటంశెట్టి రామ్మూర్తి, అర్ధాని దినేష్ లతోపాటు, తోటరాజు తదితరులను పలువురు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పరిపాలనాధికారి అంకిత్ కుమార్ తదితర అధికారులకు వివిధ శాఖల అధికారులు సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర సందర్భంగా పట్టణంలోని ప్రముఖ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

# తాళ్లరేవులో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**తాళ్లరేవు (మనసులో మాట), జనవరి 1:** నూతన సంవత్సర వేడుకలు గురువారం తాళ్లరేవు మండలంలో ఘనంగా జరిగాయి. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాయుడు సునీత గంగాధర్ లకు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుష్పగుచ్చాలిచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ సునీత న్యూ ఇయర్ కేకు కట్ చేసారు. అదేవిధంగా జెడ్పీటీసీ సభ్యులు దొమ్మేటి సామ్యూల్ సాగర్, వైయస్సార్సీపి మండల అధ్యక్షుడు కాదా గోవిందకుమార్, మండల సర్పంచ్ ల సమాఖ్య అధ్యక్షుడు టిల్లపూడి నాగేశ్వరరావు, సుంకరపాలెం మాజీ సర్పంచ్ మోపురి శ్రీనివాస కిరణ్, మోపురి వెంకటేశ్వరరావు లకు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్కుమార్లకు శుభాకాంక్షలు తెలిపేందుకు మండలంనుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. అదేవిధంగా తాసిల్దార్ పితాని త్రినాధరావు, ఎంపీడీఓ బి లక్ష్మణరావు, మండల ప్రజా పరిషత్ పరిపాలనాధికారి కె.సత్యన్నారాయణ, డిప్యూటీ ఎంపీడీవో లు వీ జే వి రమణ, సిహెచ్ ప్రకాష్ లకు వివిధ శాఖల అధికారులు సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు. సచివాలయ సిబ్బంది, యుటిఎఫ్ ఎస్ టి యు సంఘాల నాయకులు, యానిమేటర్లు పాల్గొన్నారు.

# కలెక్టర్ విజ్ఞప్తికి స్పందించిన కార్పొరేషన్ ఉద్యోగులు

**- సంక్షేమ వసతి గృహాల కోసం రూ.50 వేల విరాళం**



**కాకినాడ (మనసులో మాట) జనవరి 1..** జిల్లా కలెక్టర్ షణ్మోహన్ విజ్ఞప్తికి స్పందిస్తూ కాకినాడ నగరపాలక సంస్థ ఉద్యోగులంతా ఔదార్యాన్ని చాటుకున్నారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం కాకినాడ కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ను మర్యాద పూర్వకంగా కలిసి సంక్షేమ వసతి గ ృహాల్లో కనీస వసతుల కల్పనకు అవసరమైన రూ.50 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి. సత్యనారాయణ, అదనపు కమిషనర్ కేటి సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కే. శ్రీనివాస్, ఎస్ఈపీ వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ప ృథ్వి చరణ్, డీసీపీ క ృషా?రావు, ఏసీపీ శ్రీధర్, స్మార్ట్ సిటీ ఏఈ సత్య తదితరులు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.కలెక్టర్ పిలుపుమేరకు సంక్షేమ వసతి గ ృహాలకు కనీస సదుపాయాలు కల్పించే కార్యక్రమంలో భాగస్వాములవ్వడం గర్వకారణమని పేర్కొంటూ, కార్పొరేషన్ ఉద్యోగులంతా కలిసి ఈ విరాళాన్ని అందజేశారు. ఈ ఔదార్యానికి జిల్లా కలెక్టర్ కార్పొరేషన్ ఉద్యోగులను అభినందించారు.

# జిబిఆర్ డిగ్రీ కళాశాలలో కొత్త సంవత్సర వేడుకలు



**అనపర్తి (మనసులో మాట) జనవరి 1:** స్థానిక జి బి ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆంగ్ల సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించడం, ముగ్గుల పోటీలలో సుమారు 20 టీములు పాల్గొనగా ప్రథమ, ద్వితీయ, తృతీయ కన్సిలేషన్ బహుమతుల తో పాటు టీమ్ లో పాల్గొన్న ప్రతీ టీమ్ కి బహుమతులు ప్రధానం చేసినారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.పి అబ్బాయిరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి ఆర్ ఎల్ స్వామి, చింతా ఆనంద్, అధ్యాపకులు కే రామకృష్ణ మూర్తి ,హరి నారాయణ,లిఖిత, జ్యోతి, ప్రమీల, కృష్ణవేణి, జి ఎస్ ఎన్ మూర్తి, ఇతర అధ్యాపక అధ్యాపకమేత్తర బృందం పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## గోకవరం మండలం జన సైనికులు వీర మహిళలు జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి కి శుభాకాంక్షలు వెలువ

**గోకవరం (మనసులో మాట), జనవరి 1:** జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ కి వారి స్వగ్రామం రామచంద్రపురం లో గురువారం నూతన సంవత్సర, సంక్రాతి శుభాకాంక్షలు, అభినందనలు వెల్లువెత్తాయి. గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కూటమి నాయకురాలు చల్లా రాజ్యలక్ష్మి , మండలంలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తుమ్మలపల్లి రమేష్ కి సాలువతో సత్కరించి, పువ్వుల బొకేతో నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు

## కాకినాడ జిల్లా నూతన డిప్యూటీ డైరెక్టర్ ఆర్ వి ఎస్ రామచంద్రరావు



**కాకినాడ (మనసులో మాట )జనవరి 1.** సమాచార పౌర సంబంధ శాఖ కాకినాడ జిల్లా నూతన డిప్యూటీ డైరక్టరు డిఐపిఆర్ఓ గా ఆర్. వి. ఎస్. రామచంద్రరావు గురువారం ఉదయం పూర్తి అదనపు బాధ్యతలు చేపట్టారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో సమాచార శాఖలో వివిధ హోదాలలో ఆయన సేవలు అందించారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం స్టేట్ ఇన్ఫర్మేషన్ సెంటర్ అసిస్టెంట్ డైరక్టరుగా పనిచేస్తున్న రామచంద్రరావు గత నెల 31వ తేదీన పదవీవిరమణ చేసిన డి. నాగార్జున స్థానంలో పూర్తి అదనపు భాధ్యతలపై కాకినాడ డిప్యూటీ డైరక్టర్ గా నియమితులైయ్యారు. పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయనకు పదవీవిరమణ చేసిన డిడి డి.నాగార్జున, కార్యాలయ సిబ్బంది అభినందలు తెలియ జేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది, మీడియా సహకారంతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం కల్పించి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా కృషి చేస్తానన్నారు. అలాగే జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన వారందరికీ సత్వరం, సమగ్రంగా అందేలా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఆయన కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహణ్ సగిలి, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, డిఆర్ఓ లను మర్యాద పూర్వకగా కలిసినూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు.

## వెయ్యి లీటర్ల అక్రమ డీజిల్ పట్టివేత

### - ఇద్దరు అరెస్ట్



**తాళ్లరేవు (మనసులో మాట), జనవరి 1:** కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నుంచి ఆంధ్రా ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్న వెయ్యి లీటర్ల డీజిల్ను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు కోరంగి ఎస్ఐ పి. సత్యన్నారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు గొల్లప్రోలు గ్రామానికి చెందిన వెన్న శ్రీను, కర్రి అశోక్ యానాంలోని ఒక పెట్రోలు బంకులో వెయ్యి లీటర్ల డీజిల్ను పీపాల్లో నింపుకుని వ్యానుపై తరలిస్తుండగా. పి.మల్లవరం చెక్పోస్టు వద్ద పోలీసులకు పట్టుబడ్డారు. సరైన పత్రాలు లేకపోవడంతో డీజిల్ తోపాటు టాటావ్యానును స్వాధీనం చేసుకుని సీజ్ చేసారు. ఎవరైనా యానాం నుంచి పెట్రోల్, డీజిల్ను అక్రమంగా తరలిస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ సత్యన్నారాయణ తెలిపారు. ఈ దాడిలో కోరంగి పోలీసులు. రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నిషేధిత గుట్కా విక్రయాలు - పట్టించుకోని అధికారులు

### ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం - గుట్కా వాడటం వల్ల కాన్సర్ వొచ్చే ప్రమాదం





**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 1:** ప్రజల ప్రాణాలకు హాని కలిగించే పొగాకు ఉత్పత్తులను ఆహార భద్రత చట్టం కింద 2006లో అప్పటి ప్రభుత్వం నిషేధించింది.

అయినా పట్టణాలనుంచి పల్లెల వరకు నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. కొందరు వ్యాపారులు నిబంధనలను పక్కన పెట్టి పక్క రాష్ట్రం ఒడిశా ఆంధ్రా లో పలు జిల్లాలకు సరఫరా చేసుకుని అక్కడి నుంచి మండలాలకు, పల్లెలకు పంపిణీ చేస్తున్నారు. ఇలా చేతులు మారేకొద్దీ వాటి ధరలు కూడా అమాంతం పెంచి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. పక్కనే ఉన్న ఒడిశా నుంచి వైజాగ్ మీదుగా కాకినాడ, కోనసీమ జిల్లాలకు అక్రమంగా గుట్కా రవాణా చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే గుట్కాను ప్రభుత్వం నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేసినప్పటికీ విక్రయాలు యథాతథంగా సాగుతున్నాయి. ముమ్మిడివరం నియోజకవర్గం లో ముమ్మిడివరం తో పాటు మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో గుట్కా, పాన్పరాగ్, ఖైనీ ప్యాకెట్లను రహస్యంగా విక్రయిస్తూనే ఉన్నారు. ఒడిశా రాష్ట్రంలోని రాయగడ నుంచి గుట్కా, ఖైనీ ప్యాకెట్లు తెస్తున్న ముఠా.. స్థానికంగా కొంతమంది వ్యాపారుల అండదండలతో యథేచ్ఛగా విక్రయాలు సాగిస్తున్నారు. గుట్కా ప్యాకెట్లు తరలిస్తూ తరచూ పలువురు పట్టుబడుతున్నా..విక్రయాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో నేడు ముమ్మిడివరం నియోజక వర్గం గుట్కా వ్యాపారానికి అడ్డాగా మారింది

**చడీచప్పుడు లేకుండా విక్రయాలు:**

ముమ్మిడివరం, కాట్రేనికోన, మురమళ్ల తో పాటు మండలం లోని వివిధ గ్రామాల్లో కిరాణా షాపులు, ఫ్యాన్సీ షాపులు, బడ్డీ దుకాణాల్లో గుట్కా ప్యాకెట్లు, ఖైనీ ప్యాకెట్లు చడీచప్పుడు లేకుండా కూరగాయల బుట్టలు, బస్తాలు, చిన్న చిన్న సంచులలో భద్రపరుచుకుని విక్రయిస్తున్నారు. పోలీసులు తనిఖీ చేసే సమయంలో కూడా ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు ముందుగానే పప్పుధాన్యాల బస్తాల్లో, కూరగాయల బుట్టల్లో భద్రపరుస్తున్నారు. గుట్కాలకు అలవాటుగా మారిన వారు అధిక ధరలు పెట్టి వాటిని కొంటూనే ఉన్నారు. దీంతో ప్రజల ఆరోగ్యాలతో అక్రమార్కులు చెలగాటమాడుతున్నారు.

**అనారోగ్యం బారిన పడుతున్న జనం:**

ముమ్మిడివరం నియోజకవర్గం, మండలంతో పాటు జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో సైతం నిషేధిత పొగాకు ఉత్పత్తులను తిని పలువురు అనారోగ్యం బారిన పడుతున్నారు. ఎక్కువగా యువకులు ఖైనీ, గుట్కాలను తిని ఆరోగ్యాన్ని నాశనం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా మానిక్చంద్, డీలక్స్, మిరాజ్, పాన్పరాగ్, రాజాఖైనీ, ఖైనీ వంటి బ్రాండ్లకు చెందిన గుట్కాలు జోరుగా విక్రయిస్తున్నారు. ఒడిశా నుంచి అక్రమంగా తరలించే బండిళ్లలో తీసుకువచ్చి ఒక్కో ప్యాకెట్ను రూ.15 నుంచి రూ.25వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

**ప్రాణాంతకమైన వ్యాధులు:**

గుట్కా తింటే నోటి నుంచి జీర?వ్యవస్థ వరకు అన్నింటిపైనా ప్రభావం పడుతుంది. దానివల్ల ప్రాణాంతకమైన జబ్బులబారిన పడే ప్రమాదం ఉంది. కేన్సర్, గుండెజబ్బులు, నోటి కేన్సర్, గొంతు కేన్సర్ వంటి భయంకరమైన రోగాలు వస్తాయి. పళ్లు అరిగిపోయి గారపడతాయి. నాలుక రుచి మొగ్గలు నశిస్తాయి. వాటి వల్ల ప్రాణనష్టం కూడా జరిగే ఆస్కారం ఉంది.

### జనసేన ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ స్వగృహంలో....

## న్యూ ఇయర్ వేడుకలు.. భారీగా తరలి వచ్చిన జనం..



**కపిలేశ్వరపురం (మనసులో మాట) జనవరి 1..** నియోజకవర్గ ప్రజలు తనపై చూపిస్తున్న అభిమానానికి సర్వదా కృతజ్ఞుడిని అయి ఉంటానని రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్, మండపేట నియోజకవర్గ జన సేన ఇన్ ఛార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ పేర్కొన్నారు. కపిలేశ్వరపురం మండలం వల్లూరు గ్రామం గురువారం జన సంద్రం గా మారింది. మండపేట నియోజక వర్గ వ్యాప్తంగా ఉన్న ప్రజలు వల్లూరు తరలి వచ్చారు. వేగుళ్ళ లీలా కృష్ణ స్వగృహంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. మండపేట మండలం జన సేన అధ్యక్షులు కుంచె దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. మండపేట ఎంపీ ఎస్ స్కూల్, జూనియర్ కళాశాల అధినేత వల్లూరి చిన్నారావు, మాజీ కౌన్సిలర్ చుండ్రు రాంబాబు, వాసా రవి కిరణ్, బండి గోవిందు తదితరులు లీలా కృష్ణ ను సత్కరించారు. పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తమ క్యాలెండర్ లను లీలా కృష్ణ తో ఆవిష్కరింపజేశారు. ఈ సందరరేగా లీలా కృష్ణ మాట్లాడుతూ నియోజక వర్గం అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. మహిళలు భారీ సంఖ్యలో తరలి వచ్చి లీలా కృష్ణ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మేక సూరిబాబు, జన సేన జిల్లా ప్రధాన కార్యదర్శి సరకుల అబ్బులు, మండపేట జన సేన టౌన్ అధ్యక్షులు నామాల చంద్రరావు, మండపేట మండల జన సేన అధ్యక్షులు కుంచె ప్రసాద్, కపిలేశ్వరపురం మండల జన సేన అధ్యక్షులు తుట్టపు నాగరాజు, రాయవరం మండల జనసేన అధ్యక్షులు వల్లూరి సత్య ప్రసాద్ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు, ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ, మునిసిపల్, వాణిజ్య పన్నుల శాఖ, విద్య శాఖ, అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. టీడీపీ, జనసేన బీజేపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## తేతలి మంగయమ్మ నర్సిరెడ్డి వృద్ధాశ్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ అధ్యక్షుడు వై శ్రీను పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి




**అనపర్తి (మనసులో మాట) జనవరి 1:** తూర్పు గోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం, అనపర్తి లో గల తేతలి మంగయ్యమ్మ నర్సిరెడ్డి వృద్ధాశ్రమంలో, రాష్ట్ర జనసేన పార్టీ నాయకులు, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ అధ్యక్షులు వై. శ్రీను పుట్టిన రోజు వేడుకలు, అనపర్తి నియోజకవర్గ సమన్వయ కర్త రావాడ నాగు ఆధ్వర్యంలో, గణం గా నిర్వహించడం జరిగింది.ముందుగా అనపర్తి గ్రామ దేవత వీరులమ్మ అమ్మవారిని దర్శించుకుని, వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు, పండ్లు నిత్య అవసర సరుకులు పంపిణీ చేసిన అనంతరం, కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలొ మండలం పార్టీ అధ్యక్షులు ఇందల వీరబాబు,ఎన్. ఆర్.కె. ప్రసాద్, గిరిజాల సత్తిబాబు, యానాల కొండయ్య, టి. ఆదినారాయణ, కె. రామారావు, మురళీ, ఎలుగుబంటి సత్య సురేంద్ర,ఏ. శివ, కోర్ల సతీష్,బాలు, కాపవరం చిన్న, దుర్గ ప్రసాద్, సుబ్రమణ్యం, జనసేన నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమం లో పాల్గొనారు

### నేటి నుంచి ఫిబ్రవరి 28 లోగా

# లైఫ్ సర్టిఫికెట్ల సమర్పణ తప్పనిసరి

### - రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు డీటీవో ఎన్ సత్యనారాయణ విజ్ఞప్తి

### - సబ్ ట్రెజరీ కార్యాలయంలో లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు తరలి వచ్చిన ప్రభుత్వ పెన్షన్ దారులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నత పదవుల నుంచి వివిధ స్థాయిలలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, కుటుంబ పెన్షన్ పొందుతున్న వారు తప్పని సరిగా జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 వరకు లైఫ్ సర్టిఫికెట్ (జీవన్ ప్రమాణ్) సమర్పించాల్సి ఉంటుందని తూర్పు గోదావరి జిల్లా ఖజానా అధికారి ఎన్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం స్థానిక జిల్లా ఖజానా కార్యాలయంలో లైఫ్ సర్టిఫికెట్ ధ్రువీకరణ ప్రక్రియను ఆయన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డీటీవో సత్యనారాయణ మాట్లాడుతూ నిర్దేశిత గడువులో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించని పక్షంలో పెన్షన్ చెల్లింపుల్లో అంతరాయం కలిగే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్ను జీవన్ ప్రామాణ్ అప్లికేషన్, జీవన్ ప్రామాణ్ ఫేస్ అప్లికేషన్ ద్వారా ఆన్లైన్లో గానీ, లేదా సంబంధిత ఉప ఖజానా కార్యాలయంలో ప్రత్యక్షంగా హాజరై గానీ సమర్పించవచ్చని తెలిపారు. ఇప్పటికే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించిన వారు కూడా జనవరి 1 నుంచి ఫిబ్రవరి 28 లోపు మరో సారి తప్పని సరిగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఎవరికైన బయోమెట్రిక్ సమస్యలు, ఆరోగ్య కారణాలు లేదా మంచానికి పరిమితమైన పరిస్థితుల్లో ఉన్న పెన్షనర్లు తమ వివరాలను ముందుగా సంబంధిత ఉప ఖజానా కార్యాలయానికి తెలియజేస్తే, ఖజానా సిబ్బంది స్వయంగా వారి నివాసానికి వెళ్లి లైఫ్ సర్టిఫికెట్ ధ్రువీకరణ చేపడతామని ఆయన తెలిపారు. ఈ సందరరేగా పెద్ద సంఖ్యలో పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, కుటుంబ పెన్షన్ దారులు హాజరు కావడం ఆనందకరమని డీటీవో సత్యనారాయణ తెలిపారు. ధ్రువీకరణకు వచ్చిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవ మర్యాదలు అందించాలని సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేసినట్లు, అందుకు అనుసరించి ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పెన్షనర్లు, కుటుంబ పెన్షన్ పొందుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, నిరీ?త గడువులో లైఫ్ సర్టిఫికెట్ సమర్పించి పెన్షన్ చెల్లింపుల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని డీటీవో ఎన్ సత్యనారాయణ కోరారు.



## గొల్లపూడి త్రిమూర్తులు పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు రగ్గులు, దుప్పట్లు పంపిణీ..

**ఏలేశ్వరం (మనసులో మాట) జనవరి 1..** ఏలేశ్వరం పట్టణంలోని వృద్ధులకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు గొల్లపూడి త్రిమూర్తులు పుట్టినరోజు సందరరేగా గురువారం దుప్పట్లు,రగ్గులు పంపిణీ చేశారు.ఈ సందరరేగా త్రిమూర్తులు మాట్లాడుతూ పట్టణంలోని సుమారు 50 మంది వృద్ధులకు దుప్పట్లు రగులు పంపిణీ చేయడం జరిగిందని, అలాగే సొసైటీ ఆఫీస్ వద్ద ఎప్పటినుంచో అనారోగ్యంతో బాధపడుతున్న అచ్చిబాబుకు బియ్యం,నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగిందన్నారు.ఇలా చేయడం వల్ల మనసుకు చాలా ఆనందంగా ఉందని,మానవసేవే మాధవసేవ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిహెచ్సి చైర్మన్ వాగు రాజేష్,బుగత శ్రీనివాస్, వివేకానంద సేవాసమితి సభ్యులు, డొక్క సీతమ్మ సేవా సమితి సభ్యులు,వాగు బద్రిస్,పసుపులేటి శ్రీను,నానాజీ,రాకేష్, బుజ్జిబాబు, ప్రసాద్,నాలం శ్రీను,శంకర్,సిరి కృష, గోవిందు,పి.రాజు,దివాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**గండేపల్లి (మనసులో మాట) జనవరి 1..** గండేపల్లి మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. మండలంలో వివిధ పార్టీల నాయకులు ఆయా గ్రామాల్లో ఉత్సాహభరితంగా కేకులను కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. మురారిలో యువ నాయకులు జాస్తి వసంత్ ఇంటి వద్ద, ఎంపీపీ చలగళ్ళ దొరబాబు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అదే విధంగా ఎన్టీరాజాపురం గ్రామంలో జడ్పిటిసి సభ్యులు పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల అధికారులు, అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్య పాల్గొన్నారు. సింగరంపాలెం గ్రామంలో సీనియర్ టిడిపి నాయకులు కోర్పు లచ్చయ్య దొర ఇంటి వద్ద, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మరియు కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్ రావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు గ్రామంలో అన్ని సంఘాల నాయకులు పాల్గొని ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జెడ్ రాగంపేట గ్రామంలో కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలకు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబరాన్ని అంటిన సంబరాలు

### - నూతనోత్తేజం తో వేడుకలు చేసుకున్న ప్రజలు



**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 1:** కొత్త సంవత్సరంలోకి అడుగిడిన వేళ నూతనోత్తేజం ఉట్టిపడింది. ముమ్మిడివరం నియోజకవర్గం లో న్యూఇయర్ వేడుకలు అంబరాన్నంటాయి. డిసెంబర్ 31న విందు, వినోదాలతో ఆనందంగా సందడి చేశారు. 2025కు వీడ్కోలు పలుకుతూ 2026కు స్వాగతం పలికారు. హోటళ్లు, బేకరీ దుకాణాలన్నీ కిటకిటలాడాయి. కొన్ని పాఠశాలల్లో ముందస్తుగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. బుధవారం రాత్రి 12 గంటల తరువాత ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ న్యూఇయర్ విషెస్ చెప్పుకొన్నారు. గురువారం ఆలయాలకు, చర్చికి భక్తులు భారీగా దర్శనం చేసుకున్నారు ఈ నేపథ్యంలో నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.స్థానిక ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు ను అధికారులు, కూటమి కార్యకర్తలు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ముమ్మిడివరం మండలం లో టీడీపీ కార్యాలయం, వైసీపీ కార్యాలయం, జనసేన కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ పాఠశాలల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు

## వేణుగోపాల స్వామి ముక్కోటి ఫలాల వితరణ



పిఠాపురం మనసులో మాట జనవరి 1:స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయంలో వార్షిక ధనుర్మాస వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ముక్కోటి ఏకాదశి పర్వదినం నాడు స్వామివారికి విశేషంగా అలంకరించిన వివిధ రకాల ఫలాలను గురువారం భక్తులకు ప్రసాదంగా వితరణ చేశారు.ముందుగా ఆలయ అర్చకులు విజయ జనార్ధనాచార్యులు ఆధ్వర్యంలో విశేష ఫలాలకు నీరాజనం, మంత్రపుష్పాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారిణి (ఈవో) ధనలక్ష్మి చేతుల మీదుగా భక్తులకు ఈ ఫలాలను పంపిణీ చేశారు. స్వామివారి అలంకరణలో వినియోగించిన ఫలాలను స్వీకరించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు రామాభాస్కరరావు, అప్పలరాజు, కిరణ్, దేవస్థానం సిబ్బంది సత్యనారాయణ ఇతర భక్తులు పాల్గొన్నారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులలో విశేష స్పందనను పొందుతున్నాయి



# కొత్త సంవత్సరంలో సమాజ హితాన్ని కోరే పనులు చేయాలి


- పది మందికీ ఆదర్శంగా నిలవాలి
- విష సంస్కృతిని ఎవ్వరూ ప్రోత్సహించకూడదు
- జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ నరసింహ కిశోర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** కొత్త సంవత్సరంలో మన ఆలోచనలు, మన నడవడిక, మన చర్యలు సమాజం హర్షించేలా ఉండాలని, సమాజ హితం కోరే పనులు చేయాలని జిల్లా ఎస్పీ డీ నరసింహ కిశోర్ అన్నారు. బుధవారం నగరంలోని జాంపేట పోలీసు కన్వెన్షన్ హాలులో నిర్వహించిన మీడియా సమావేశంలో 'వార్షిక నేర నివేదిక-2025' ఎస్పీ నరసింహ కిశోర్ వివరించారు. ఈ సందర్భంగా తొలుత తూర్పు గోదావరి జిల్లా ప్రజలకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయం ముగిసిన వెంటనే మద్యం షాపులు, బార్లు, రెస్టారెంట్లు విధిగా క్లోజ్ చేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై చట్ట ప్రకారం భారీ జరిమానాలతో పాటు, వారం రోజుల వరకు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. మద్యం సేవించిన వారు ఆల్కహాల్ లెవెల్ 30 శాతం కంటే తక్కువ ఉన్నప్పుడే ఉన్న ప్రదేశం నుంచి వెళ్ళాలని, ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. బైకులపై విన్యాసాలు, రేసింగ్ లు వంటివి చేసిన వారిపై షీట్లు తెరుస్తామని, హైవేలు, రోడ్లపై ర్యాష్ డ్రైవింగ్, జిగ్ జాగ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మైనర్లు తల్లిదండ్రుల సపోర్ట్ లేకుండా రాత్రి సమయంలో తిరగరాదని, రోడ్లపై, బహిరంగ ప్రదేశాలలో కేక్ కటింగ్ లు, మందు గుండు సామాగ్రి కాల్చడం వంటివి పూర్తిగా నిషేధమని చెప్పారు. అర్ధరాత్రి 1.30 గంటల తర్వాత రోడ్లపై ఎటువంటి సరైన కారణం లేకుండా తిరగరాదని, న్యూ ఇయర్ వేడుకల్లో ఈవెంట్‌ల వద్ద సీసీ టీవీ కెమెరాలు తప్పని సరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అక్కడ ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త వహించాల్సిన బాధ్యత నిర్వాహకులదే అన్నారు. అర్ధరాత్రి వేళ రోడ్లపై ఎటువంటి వేడుకలకు అనుమతి లేదని, బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించే వేడుకల్లో సౌండ్ సిస్టమ్‌లు, లౌడ్ స్పీకర్ల వినియోగం నిషేధం. శబ్ద కాలుష్యంపై కఠినంగా వ్యవహరిస్తాం అన్నారు. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించామని, శక్తి టీం బృందాలను మఫ్టీలో రంగంలోకి దింపామని ఎస్పీ నరసింహ కిశోర్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవడానికి తూర్పు గోదావరి జిల్లా పోలీసులు అన్ని రకాల బందోబస్తు ఏర్పాట్లను, డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేశామన్నారు. అన్ని ప్రధాన రహదారులు, ముఖ్యమైన జంక్షన్ల వద్ద "పికెట్ లు, చెక్‌పోస్టులు" ఏర్పాటు చేశామని, "టు వీలర్, ఫోర్ వీలర్ వాహనాలతో ప్రత్యేక గస్తీ" ఏర్పాటు చేసినట్టు తెలిపారు. న్యూ ఇయర్ వేడుకల ముసుగులో పేకాట, కోడి పందాలు, జూదము వంటివి నిర్వహించినా, ఆడినా, అశ్లీల నృత్యాలు నిర్వహించినా అటువంటి వారిపై ప్రత్యేక బృందాల ద్వారా రైడ్ లు నిర్వహిస్తామని, పోలీస్ కంట్రోల్ రూమ్ నుంచి సీసీ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేస్తున్నామని ఎస్పీ నరసింహ కిశోర్ వెల్లడించారు. జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ప్రజలు, మీడియా మిత్రులందరూ తమ పూర్తి సహాయ సహకారాలు జిల్లా పోలీసులకు అందించారన్నారు. 2025 సంవత్సరంలో జిల్లాలో క్రింది స్థాయి సిబ్బంది నుంచి అధికారుల వరకు అందరూ కష్టపడి పని చేశారన్నారు. జిల్లాలో 2024 సంవత్సరంతో పోలిస్తే 2025 సంవత్సరంలో 15 శాతం నేరాలు తగ్గాయని ఎస్పీ తెలిపారు. వార్షిక నివేదిక అనంతరం 2025 సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ అందజేసి అభినందించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్బీఎం మురళీకృష్ణ బదిలీపై వెళుతున్న సందర్భంగా జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ ఘనంగా సన్మానించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు.

# పండగ మాటున సైబర్ ఉచ్చు

## - లింక్ నొక్కేరో డబ్బులు మాయం - గిఫ్ట్ లంటూ మోసం





**ముమ్మిడివరం (మనసులో మాట) జనవరి 1:** నూతన సంవత్సరం అనగానే ప్రతి ఒక్కరూ వారి ఎస్ఎంఎస్, వాట్సాప్, టెలిగ్రామ్ యాప్‌లలో వచ్చే లింక్‌లు, ఏపీకే ఫైళ్లను డౌన్‌లోడ్ పరిపాటిగా మారింది. అయితే ఇలాంటి చర్యలతో వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలు ఖాళీ అయిపోతాయనే విషయాన్ని మరవరాదని పోలీసులు హెచ్చరిస్తున్నారు. హ్యాపీ న్యూ ఇయర్ 2026 అని అందే సందేశాల లింక్‌లను ఎలాంటి పరిస్థితుల్లోనూ తెరవరాదని సూచిస్తున్నారు. అవసరమైతే నేరుగా బంధుమిత్రులకు ఫోన్ చేసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకోవాలని, సందేశాలతో అప్రమత్తంగా ఉండాలని అంటున్నారు.

**గిఫ్ట్ ఓచర్లతో బురిడీ:**

నూతన సంవత్సరం రాకతో ఇదే అదనుగా అమాయకులపై సైబర్ నేరగాళ్లు ఉచ్చు విసురుతున్నారు. ఈ క్రమంలో వాట్సాప్‌లకు న్యూ ఇయర్ విసెస్ చెబుతూ గిఫ్ట్ ఓచర్ గెలుచుకున్నారని వచ్చే లింక్‌లు, ఏపీకే ఫైళ్లను ఎలాంటి పరిస్థితుల్లోనూ తెరవకుండా ఉండడమే మేలు. పొరపాటున ఆ లింక్‌లను క్లిక్ చేస్తే వ్యక్తిగత బ్యాంకు ఖాతా మొత్తం ఖాళీ కావడమే కాక, మొబైల్‌లోని కాంటాక్ట్ నంబర్లు, ఫొటోలు, వీడియోలు, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలు, ఇతర వివరాలు మొత్తం సైబర్ నేరగాళ్ల చేతికి చేరుతాయి. అనంతరం సైబర్ నేరగాళ్లు చేసే బ్లాక్‌మెయిల్‌కు తలొగ్గి ఆర్థికంగా నష్టపోయే ప్రమాదముంది.

**ఈ రెండు రోజులు లింక్‌లకు దూరం:**

న్యూ ఇయర్ అంటూ వాట్సాప్, టెలిగ్రామ్, ఎస్ఎంఎస్‌లకు వచ్చే లింక్‌లు, ఏపీకే ఫైళ్లను తెరవకుండా రెండు రోజులు దూరంగా ఉండాలి. ట్రావెల్ గ్యాడ్జెట్స్, గిఫ్ట్ ఓచర్లు, వస్తువులపై 50 శాతం డిస్కౌంట్, ఈ సందేశం నలుగురికి పంపితే రీచార్జ్.. ఇలా రకరకాలుగా సైబర్ నేరగాళ్లు వల పన్ని బ్యాంక్ ఖాతాలను లూటీచేస్తారు. ఇలాంటి తరుణంలో ఈ రెండు రోజులు ఎలాంటి లింక్‌లు క్లిక్ చేయకుండా ఉండడమే మేలు.

## జనవరి ఒకటి నుండి రేషన్ కార్డులో అదనంగా

# కేవలం రూ. 20 కే కేజీ గోధుమపిండి..

## - రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్



**కాకినాడ (మనసులో మాట )జనవరి 1..** రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కార్డుదారులందరికీ ప్రతినెల బియ్యం, నిర్దేశించిన జిల్లాలలో రాగులు, జొన్నలు ఉచితముగా చెక్కర సబ్సిడీ ధరలపై రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయబడుచున్నది. వీటికి అదనముగా మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం జనవరి 1 తేది నుండి అన్ని జిల్లాల ముఖ్య కేంద్రాలతో పాటు మన కాకినాడ పట్టణంలో ఉన్నరేషన్ కార్డుదారులకు చెక్కి గోధుమ పిండిని ఒకకార్డుకు కిలో చొప్పున,(రూ. 20) లకు పంపిణీ చేయడం జరుగుతుంది. రాష్ట్ర పౌర సరఫరా సంస్థ చైర్మన్ తోట సుదీర్ కాకినాడ చౌక దుకాణాల నుండి కార్డుదారులకు చెక్కి గోధుమ పిండిని లాంఛనంగా ప్రారంబించడం జరిగినది. చైర్మన్ తోట సుదీర్ మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో చెక్కి గోధుమపిండి ధర కిలోకు రూ. 45 నుండి రూ. 80 వరకు ఉండగా, రేషన్ దుకాణాల ద్వారా కేవలం రూ. 20 మాత్రమే అందించటం జరుగుతోందని , అంటే బహిరంగ మార్కెట్ ధరతో పోలిస్తే తక్కువ రేటుకే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని, కార్డుదారులందరూ సద్వినియోగపరచు కోవలేనని తెలిపారు. ఈ చెక్కి గోధుమ పిండి నందు కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్, ఆహార తంతు, బికాంప్లెక్స్ విటమిన్లు మరియు ఇనుము, మెగ్నీషియం, జింక్ వంటి ఖనిజాలతో సమృద్ధిగా ఉండి శరీరానికి దీర్ఘకాల శక్తిని అందిస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది మరియు గుండె ఆరోగ్యం, డయాబెటిస్ నియంత్రణ, ఎముకల బలాన్ని కాపాడటానికి ఉపకరిస్తుంది. పూర్తి గోధుమ పిండితో తయారైన ఆహారం ఆరోగ్యకరమైనది మరియు అన్ని వయసుల వారికి అనుకూలమైనపోషకాహారంగా ఉపయోగపడుతుంది. ఈ ప్రారంభ సమావేశంలో , కాకినాడ జిల్లా పౌర సఫార అధికారి, ఆర్ ఎస్ ఎస్ సత్యనారాయణ రాజు, పౌర సరఫరా ఉప తహసిల్దార్ , శ్రీనివాస్, జనసేన పార్టి నాయకులు స్వామి , సత్య , రెడ్డం రాజ ఇతరులు పాల్గొన్నారు.

## జనసేన నాయకుల ఆధ్వర్యంలో

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**పిఠాపురం, మనసులో మాట జనవరి 1 :** స్థానిక ఆర్ఆర్బీ హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో పిఠాపురం జనసేన పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు) వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . పిఠాపురం నియోజకవర్గ వ్యాప్తంగా గల వివిధ శాఖలకు చెందిన అధికారులు నాయకులు కార్యకర్తలతో క్రీడా ప్రాంగణం అంతా కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గం గా అభివృద్ధి చేయడానికి ప్రియతమ నేత పవన్ కళ్యాణ్ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ తరఫున పిఠాపురం నియోజకవర్గ ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం శాశ్వత ఎమ్మెల్యేగా ఎన్నికవుతారు అంటూ హితవు పలికారు. నాయకులు కార్యకర్తలు అభిమానులకు విందును జనసేన నాయకులు ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాడివేడిగా పురపాలక సంఘ ప్రత్యేక సమావేశం

- పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై తీవ్రంగా మండిపడిన కౌన్సిల్ సభ్యులు
- మున్సిపల్ మేనేజర్ హరి మోహన్ తీరును నిరసిస్తూ ఆయనను సరెండర్ చేయాలంటూ ప్రతిపాదించిన కౌన్సిల్ సభ్యులు
- 28వ వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలంటే చైర్పర్సన్ పోడియం ముందు బైఠాయించి నిరసన తెలిపిన వార్డు కౌన్సిలర్ రాయపురెడ్డి పావని
- 2025- 26 లో సవరించిన బడ్జెట్ అంచనాలు 2026 -27 కోసం కేటాయించిన బడ్జెట్ అంచనాలను ఆమోదించిన సభ్యులు.



**పిఠాపురం (మనసులో మాట), జనవరి 1:** పిఠాపురం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ గండేపల్లి సూర్యవతి రామారావు అధ్యక్షతన ప్రత్యేక బడ్జెట్ సమావేశం బుధవారం జరిగింది. 2025 -26లో సవరించిన బడ్జెట్ అంశాలను మరియు 2026 -27లో కేటాయించిన అంశాలను సభ్యులంతా ఆమోదించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో పలువురు సభ్యులు మున్సిపల్ అధికారుల తీరుపై మండిపడ్డారు. పట్టణంలో పారిశుధ్యం అధ్వానంగా ఉందంటూ విరుచుకుపడ్డారు. పారిశుధ్య నిర్వహణపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం తగదన్నారు. అలాగే మున్సిపల్ మేనేజర్ హరి మోహన్ ను తక్షణమే సరెండర్ చేయాలని సభ్యులంతా ఏకగ్రీవంగా పిలుపునిచ్చారు. మున్సిపల్ మేనేజర్ సచివాలయ ఉద్యోగులను వేధిస్తున్నాడని, కార్యాలయంలో అనవసరపు రాద్ధాంతాలు సృష్టిస్తున్నాడని తెలిపారు. 28వ వార్డు సభ్యురాలు రాయపరెడ్డి పావనీ చైర్ పర్సన్ పోడియం ముందు నేల పై కూర్చుని తక్షణమే తమ వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నట్లు తెలిపారు. సమావేశం పూర్తయి సభ్యులంతా వెళ్లిపోయినప్పటికీ కూడా రాయపు రెడ్డి పావని అక్కడే కూర్చుని తమ నిరసనను కొనసాగించడంతో జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు కౌన్సిల్ హాల్ కి చేరుకుని ఆమెకు హామీ ఇచ్చారు. వచ్చే నెలలో ఖచ్చితంగా కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎజెండాకు తీసుకువచ్చి ఆ అంశాన్ని ఆమోదింపజేసి నిర్మాణ పనులు వేగంగా చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.





# ఘనంగా చైర్ పర్సన్ జన్మదిన వేడుకలు

**పిఠాపురం, ( మనసులో మాట) జనవరి 1:** పిఠాపురం పట్టణ ప్రథమ పౌరురాలు, మున్సిపల్ చైర్‌పర్సన్ గండేపల్లి సూర్యవతి రామారావు జన్మదిన వేడుకలు గురువారం ఆమె స్వగృహంలో అత్యంత వైభవంగా జరిగాయి. జనవరి 1వ తేదీన ఆంగ్ల నూతన సంవత్సరం ఆమె పుట్టినరోజు ఒకే రోజు కావడంతో వేడుకలు రెట్టింపు ఉత్సాహంతో సాగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, వివిధ వార్డుల కౌన్సిలర్లు ఆమెను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి చైర్‌పర్సన్ సూర్యవతితో పాటు ఆమె భర్త, వైసిపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు గండేపల్లి బాబీకి శుభాకాంక్షలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్‌ను సూర్యవతి కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పట్టణ అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తున్న చైర్‌పర్సన్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పలువురు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులు గండేపల్లి అభిమానులు పాల్గొన్నారు.

# తుమ్మల పల్లి కి జనసేన నాయకులు శుభాకాంక్షలు



**గోకవరం (మనసులో మాట), జనవరి 1:** గోకవరం మండలం జన సేన నాయకులు, కార్యకర్తలు గురువారం ర్యాలీ గా వెళ్లి జగ్గంపేట జన సేన పార్టీ ఇన్చార్జి తుమ్మల పల్లి రమేష్ కు నూతన సంవత్సర వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల జన సేన నాయకులు పదిలం మురళి, నవనాసి విష్ణు, దోసపాటి సుబ్బారావు, ఉంగరాల శివ, గుల్లింకల నాని, మైపాల పాండు, నక్క రామరాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్మ అభిమానులతో

# కిక్కిరిసిన టిడిపి వేడుక ప్రాంగణం



**పిఠాపురం మనసులో మాట జనవరి1:** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి పిఠాపురం ఇన్‌ఛార్జి వర్మ ఆధ్వర్యంలో ఈఏడాది నూతన సంవత్సర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం పాదగయ క్షేత్రంలో పూజలు అనంతరం ఉప్పాడ బస్టాండు వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్దకు వర్మ చేరుకున్నారు. ఉదయం 9 గంటల నుండి ప్రారంభమైన అభిమానుల తాకిడి మధ్యాహ్నం 3 గంటల వరకూ కొనసాగుతూనే ఉంది. పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు, పిఠాపురం రూరల్, పిఠాపురం పట్టణంతోపాటు, కొత్తపల్లి మండలం నుండి ఊహించని అభిమానులు రావడంతో నూతన సంవత్సర వేడుకల సభా ప్రాంగణం జనంతో కిక్కిరిసిపోయింది. బయట పోలీసులు ట్రాఫిక్ నియంత్రించేందుకు అష్టకష్టాలు పడాల్సి వచ్చింది. చిన్నమాంబ పార్కు వెనుక ఉన్న ప్రాంగణానికి రెండు మార్గాల నుండి పెద్ద ఎత్తున అభిమానులు రావడంతో జన సందడి నెలకొంది. పుష్పగుచ్ఛాలతో వర్మకు అభిమానులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అన్ని శాఖల అధికారులు, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చారు. మరోపక్క పలు సామాజిక సంఘాల కార్యకర్తలు, యూనియన్ల నాయకులు, దాదాపు చాలా రంగాలకు చెందిన కార్మికులు వర్మ శిబిరానికి వచ్చి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. వచ్చిన వారికి వర్మ విందును ఏర్పాటు చేశారు

## అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయానికి

# పోటెత్తిన భక్తులు

**అయినవిల్లి (మనసులో మాట) జనవరి 1..** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని అయినవిల్లి స్వయంభు శ్రీ సిద్ధి వినాయక స్వామి వారిని ఆలయానికి భక్తులు పోటెత్తారు .గురువారం సుదూర ప్రాంతాల నుండి భక్తులు వేకువ జామునుండి అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకోవడానికి క్యూ లైన్లో పోటెత్తారు. కోరిన కోరికలు తీర్చే అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారి దర్శనం చుకున్న భక్తులు ఈఏడాది కాలంలో తమ కుటుంబంలో ఉన్న సమస్యలు తొలగిపోవాలని కోరుకున్నట్లు భక్తులు తెలిపారు. నూతన వాహనాలు, ద్విచక్ర వాహనాలకు పూజలు చేయించడానికి భక్తులు క్యూ కట్టారు. స్వామివారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు. ఉచిత అన్నదాన ప్రసాద ట్రస్ట్ కు భక్తులు విరాళాల సమర్పించారు.





## 2026 కు గణిత చదరంతో స్వాగతం

**గండేపల్లి.(మనసులో మాట), జనవరి 1:** ఆదిత్య యూనివర్సిటీ క్యాషియర్ జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత తోటకూర గంగాధర్ కుమారుడు తోటకూర వి.ఎస్.ఎస్. సాయి వంశీ నూతన సంవత్సరం వేడుకులను పురస్కరించుకొని ఎటు కూడిన 2026 వచ్చే విధంగా గణిత చదరం రూపొందించి తన శుభాకాంక్షలు తెలియజేస్తూ..నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సాయి వంశి మాట్లాడుతూ తనకు ఇష్టమైన గణిత చదరం ద్వారానే క్రొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఈ 2026 లో ప్రజలందరికీ మేలు జరగాలని, విద్యార్థులు అందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలనీ వంశీ తెలిపారు.మాయ చదరం:నిలువ వరుసల లోని అంకెల మొత్తం,అడ్డువరుసలలోని అంకెల మొత్తం,కర్ణాల మొత్తం ఇలా పలు విధాలుగా ఏ నాలుగు సంఖ్యలు కూడిన మొత్తం 2026 వచ్చే విధంగా రూపొందించి సాయి వంశీ స్వాగతం పలికారు.

## ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ



**గండేపల్లి (మనసులో మాట), జనవరి 1:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపిడిఓ కర్రి హరికృష్ణ సత్యరెడ్డి తెలిపారు.బుధవారం మల్లేపల్లి లో పించన్లు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాలలో పింఛన్లు పంపిణీ పనితీరు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మల్లేపల్లి సర్పంచ్ దొమ్మా శ్రీను,డిప్యూటీ ఎంపిడిఓ ఐ.ఎన్.శ్రీనివాస్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మురికి కాలువలో పడి ఇంటర్ విద్యార్థి మృతి



**పిఠాపురం, (మనసులో మాట), జనవరి 1:** స్థానిక అగ్రహారానికి చెందిన ఇంటర్ విద్యార్థి మంగళవారం రాత్రి సమయంలో స్కూటీపై వెళుతూ వైన్ షాపు ముందున్న మురికి కాలువలో పడి దుర్మరణం చెందాడు. ఈ విషాద ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పట్టణ ఎస్సై మణికుమార్ తెలిపిన వివరాల మేరకు,మృతుడు పీతాల సంపత్ కుమార్ (18), భాను కుమార్ కుమారుడు. అతను పిఠాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. రాత్రి సుమారు 11 గంటల సమయంలో, సంపత్ కుమార్ తన హోండా యాక్టివా స్కూటీపై అగ్రహారం నుండి వై జంక్షన్ వైపు వెళ్తున్నాడు. ఈ క్రమంలో, వైన్ షాపు ఎదురుగా ఉన్న మురికి కాలువలో స్కూటీతో సహా ప్రమాదవశాత్తూ పడిపోయాడు. కాలువలో మునిగిన అతనిపై స్కూటర్ ఉండిపోవడంతో మురికిలో చిక్కుకుని అక్కడికక్కడే మరణించాడు.సమాచారం అందుకున్న పోలీసు లు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. బుధవారం పిఠాపురం ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందజేశారు.

### చారిత్రక రాజమండ్రి పేరును “రాజమండ్రి“ గా మార్చుచేసి

# నగర వాసుల ఆత్మగౌరవాన్ని కాపాడండి

**- 2027 రాజమండ్రి పుష్కరాల సందర్భంగా పేపర్ మిల్లును ముందుగా మూసి వేయించండి**


**- రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్పీసీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ నివేదిక**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** అసాంఘిక రాజ రాజ నరేంద్రుని అభిలాష మేరకు ఏర్పడిన రాజమహేంద్రవరం పేరును “రాజమండ్రి“ గా పేరు మార్చి అధికారిక ప్రకటన చేసి ప్రస్తుత రాజమండ్రి ప్రజల ఆత్మగౌరవానికి బాసటగా నిలవాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ కోరారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేడా శ్రీనివాస్ మాట్లాడుతు 2027 జూలై 23న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజమండ్రికి పుష్కరాలు నిర్వహించేందుకు ముహూర్తం ఖరారు చేశారన్నారు. ఈ దఫా రాజమండ్రి పుష్కరాలు ప్రయాగ్ రాజ్ లో నిర్వహించిన కుంభ మేళా తరహాలో ప్రపంచ వ్యాప్తంగా 10 కోట్ల మంది భక్తులు హాజరవుతారని ప్రభుత్వ అంచనాలు చెబుతున్నాయన్నారు. 2015 రాజమండ్రి పుష్కరాల్లో జరిగిన పొరపాట్లు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లుతో పాటుగా దైవ భక్తి , అనుభవం గల అధికారులను రాజమండ్రి పుష్కరాలకు నియమించాలన్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రాముఖ్యత గల రాజమండ్రి పుష్కరాలకు ప్రభుత్వం ఆరోగ్య భద్రతా ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలన్నారు. రాజమండ్రి ప్రజల అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్ పేపర్ మిల్లును పుష్కరాలకు 3 నెలల ముందస్తుగానే మూసివేయించాలన్నారు. కోట్లాది మంది భక్తులు గోదావరి స్నానాలు ఆచరిస్తారని, మిల్లు ద్వారా విడుదలయ్యే అతి ప్రమాదకర రసాయనాలు గాలి, నీటిలోను కలుషితమయ్యి భక్తులు ఆరోగ్యాలు క్షీణించే ప్రమాదాలు సంభవిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాయు కాలుష్యం కూడా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తాయన్నారు. భక్తులు రద్దీ పెరిగే కొద్ది ప్రయాగ్ రాజ్, కేరళ, కర్ణాటక లో కొత్త కొత్త వైరస్ లు అక్కడ ప్రజలను భయపెట్టాయని, వైద్యులు సైతం చేతులెత్తేసి ప్రాణ నష్టానికి కారణం అయ్యారన్నారు. అలాంటి పరిస్థితులు రాజమండ్రి పుష్కరాల్లో తలెత్తకుండా ఉండాలంటే ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పేపర్ మిల్లును ముందుగా మూసి వేసి ప్రజల ఆరోగ్యాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, భక్తులు రద్దీని ఉగ్రమూకలు గమనించి అవాంఛనీయ విద్రోహ ఘటనలకు కుట్రలు చేసే ప్రమాదం వుందని గమనించాలన్నారు. నిఘా వ్యవస్థలను పూర్తి స్థాయిలో పటిష్ఠ పరచాలన్నారు. గత 2015 సంవత్సరంలో రాజమండ్రి పుష్కరాలలో ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు అప్పటి అధికారుల సమాచారం మేరకు రాజమండ్రి గా ఉన్నటువంటి పేరును “రాజమహేంద్రవరం“ గా రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీ వేదికగా పేరు మార్చి ప్రకటన చేశారన్నారు. నిజానికి ప్రస్తుత రాజమండ్రి అతి పురాతనమైన సాహితీ నగరంగా పేరుందని, కళలకు , ధార్మిక సేవలకు, దేశభక్తి గల యుద్ధ నైపుణ్యాలకు ఎంతగానో పేరు గాంచిన నగరం రాజమండ్రి అన్నారు. యజ్ఞ - యాగాలకు పుట్టినిల్లు రాజమండ్రి అని గ్రహించాలన్నారు. నన్నయ్య, తిక్కన వంటి ఎందరో కవులు సంచరించిన నేల రాజమండ్రి అని, రాజ రాజ నరేంద్రుని కాలం కన్నా ముందు 2000 సంవత్సరాల పైబడిన పురాతన గొప్ప చరిత్ర ప్రస్తుత రాజమండ్రిదని, రాజమండ్రి నగరాన్ని ఎవరో ఈనాం గానో, బహుమానం గానో, దయతోనో ఇచ్చిన నగరం కాదని ప్రభుత్వం పెద్దలు భావించాలన్నారు. రాజమండ్రి పేరుకు చివర “వరం“ అని చేర్చి రాజమహేంద్రవరం అంటు రాజమండ్రి ప్రజల ఆత్మగౌరవాన్ని గాయ పరచటం అన్యాయమైన చర్య అని, రాజ రాజ నరేంద్రుని అభిలాష మేరకు ఏర్పడిన రాజమహేంద్రవరానికి రాజమండ్రి పురాతన చరిత్రకూ ఎట్టి సంబంధం లేదని స్పష్టం చేశారు. కూతురితో సమానమైన కన్న కొడుకు భార్య చిత్రాంగి పై చెడు దృష్టితో మనసు పారేసుకుని సొంత బిడ్డ సారంగుడును హతమార్చిన నీచ చరిత్ర రాజ రాజ నరేంద్రుడిదని, అతని కాలం నాటి కన్నా ముందు కాలం రాజమహేంద్రవరాన్ని క్షత్రియులు, రాజులు, నవాబులు, మొగలులు, నైజాం, డచ్చి వారు, ఆంగ్లేయులు వరకు పాలించిన ఆ నాటి “రాజమండ్రి“ “రాజమందిర్“ అను నామాలతో ఎంతో ఘనంగా ప్రసిద్ధి గల నగరం రాజమండ్రి అని అధికారిక వర్గాలు గుర్తించాలన్నారు. ఈ మేరకు రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ నుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పలు సూచనలతో ఒక నివేదికను సమర్పించటం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఆర్పీసీ నేతలు పెండ్యాల కామరాజు, కొత్తపల్లి భాస్కర రామం, డీవీ రమణమూర్తి, దోషి నిషాంత్, బర్ల ప్రసాద్, ఆర్ కే చెట్టి, ఎండీ హుస్సేన్, వర్ధనపు శరత్ కుమార్, దుడ్డే త్రినాథ్, కారుమూరి యుగంధర్, గుడ్ల దుర్గా ప్రసాద్, బసా సోనియా, మేడిచర్ల శ్రీనివాసరావు, కొప్పాడ రామరాజు, వాడపల్లి జ్యోతిష్, ద్వాదశి శ్రీనివాసరావు, కొల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రముఖ నాయకులకు కంబాల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**సాలువాలతో సత్కరించి, రామసేన (2026) డైరీలు, క్యాలెండర్లు, స్వీట్ బాక్స్‌లు అందజేత**





**గోకవరం (మనసులో మాట), జనవరి 1:** ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రముఖ నాయకులను విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు స్వయంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడంతో పాటు వారిని సాలువాలతో సత్కరించి, రామసేన (2026) డైరీలు, క్యాలెండర్లు, స్వీట్ బాక్స్ లు అందజేశారు. కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాలోని పలువురు ప్రజా ప్రతినిధులు, భారతీయ జనతా పార్టీ ప్రముఖ నాయకులను విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బుధవారం కలిసి, నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ లక్ష్మీ ప్రసన్న, జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), ఏపీ స్టేట్ అడ్వైజరీ బోర్డు అండ్ చైల్డ్ లేబర్ చైర్మన్ వేటుకూరి సూర్యనారాయణ రాజు, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు అనిమిరెడ్డి మాల కొండయ్య, కాకినాడ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీవత్సవాయ వరాల బాబు, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, బీజేపీ రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి, సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరిలను మర్యాదపూర్వకంగా కలిసి సాలువాలతో సత్కరించి, రామసేన (2026) డైరీలు, క్యాలెండర్లు, స్వీట్ బాక్స్ లను అందజేశారు. వారికి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ప్రముఖులతో పలు అంశాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కంబాల యువసేన అధ్యక్షుడు ఉంగరాల మణిరత్నం, అంబటి శ్రీను, తాటికొండ సురేష్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆదం మణికంఠ తదితరులు పాల్గొన్నారు

### మన్యం చరిత్రలో చెరగని ముద్ర

# ముఖ్యమంత్రి చంద్రబాబుది

**- పోలవరం జిల్లా ఏర్పాటు పై ఆదివాసులు హర్షం - ఎమ్మెల్యే శిరీషదేవి ఆధ్వర్యంలో పాలాభిషేకం**



**రంపచోడవరం (మనసులో మాట), జనవరి 1:** మన్యవాసుల చరిత్రలో చెరగని ముద్రగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉంటారని కూటమి సర్కార్ కి కృతజ్ఞతగా ఉంటామని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవి అన్నారు. రంపచోడవరం ఎన్టీఆర్ కూడలిలో బుధవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద పోలవరం జిల్లా ఏర్పాటు చేసినందుకు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కూటమి సర్కార్ పేరుతో కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ హర్షం వ్యక్తం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె కూటమి సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చే క్రమంలో రాజీ లేకుండా సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మాట ఇచ్చి నెరవేర్చే వ్యక్తి అన్నారు. ఆయన చరిత్రలో ఒక సువర్ణధ్యాయం ఉంటారన్నారు. రంపచోడవరం నియోజకవర్గం ప్రజల పాలిట దేవుడుగా ఉంటారని కొనియాడారు. మన్యం చరిత్రలో ఆయన చేసే సంస్కరణలు ఎప్పటికి మర్చిపోలేని విధంగా ప్రయోజనకారిగా ఉంటాయన్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కూటమి సర్కార్ కి మన్యవాసులు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చిన్నం బాబూరమేష్ సీతంశెట్టి వెంకటేశ్వరరావు వంతల రాజేశ్వరి నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస యాదవ్ రాష్ట్ర ఎస్టీకమిషన్ డైరెక్టర్ గొర్లె సునీత రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాని ఏ పి ఐ ఐ సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు ఏ ఎం సి చైర్మన్ లోతా లక్ష్మణరావు మండలపార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు అడబాల బాపిరాజు బీజేపీ రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి జనసేన నాయకులు కుర్ల రాజశేఖర్ రెడ్డి పాపోలు శ్రీనివాస రావు నియోజకవర్గం ఎస్టీ విభాగం అధ్యక్షులు పండా చెల్లన్న దొర, సీతపల్లి దేవస్థానం డైరెక్టర్ సిద్ధా వెంకన్న దొర,ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు షేక్ చోటు, మాజీ సర్పంచ్ నిరంజనీ దేవి బీసీ విభాగం నాయకులు ఎంపీటీసీ కరక వెంకటరమణ మాజీ ఎంపీపీ తీగలప్రభ రైతు విభాగం నాయకులు కనిగిరి రాంబాబు కంగల పోశమ్మ మండలపార్టీ అధ్యక్షులు పుల్లయ్య భాస్కర రావు,రమణారెడ్డి ఆదివాసీ సంఘాల ప్రతినిధులు వెదుళ్ల లచ్చిరెడ్డి గొర్లె చిన నారాయణ ఉద్యోగ సంఘాల నేతలు బోండ్ల వర ప్రసాద్ ఎల్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## విశ్వహిందూపరిషత్ మాజీ అధ్యక్షులు సుబ్బారావు చిరస్మరణీయుడు

**గండేపల్లి (మనసులో మాట), జనవరి 1:** హిందూ మతం ప్రచారం కోసం అభివృద్ధి,సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి జిల్లా విశ్వహిందూ పరిషత్ మాజీ అధ్యక్షుడు మేక సుబ్బారావు అని ఆర్ఎస్ఎస్ నాయకులు కొనియాడారు.జెడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్ లో బుధవారం విశ్వహిందూ పరిషత్ మాజీ అధ్యక్షులు మేక సుబ్బారావు దశదినకర్మ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ నాయకులు,విశ్వహిందూ పరిషత్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం కోసం ఇటుకలను సేకరించి అయోధ్య పంపించిన మహోన్నత వ్యక్తి సుబ్బారావు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మేక సుబ్బారావు కుమారుడు వైద్యుడు గంగాధర్ రావు, ఆర్ఎస్ఎస్ నాయకులు ఓలేటి సత్యనారాయణ,ఖండవల్లి సూర్యనారాయణలు, విశ్వహిందూ పరిషత్ నాయకులు శివశంకర్, చిక్కం సత్యనారాయణ, ముత్యాల గంగాధర్,కటకం కిరీటి, సుబ్బారావు స్వామి,నాగేంద్ర చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**ఏలేశ్వరంలో ఎస్ ఎఫ్ ఐ అవగాహన సదస్సు ఎస్ఎఫ్ఐ నాయకులు విపిన్ కుమార్, షన్మోహన్, యశ్వంత్ లు**



**ఏలేశ్వరం (మనసులో మాట), జనవరి 1:** కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలంలో బుధవారం నాడు విద్యార్థులకు మద్యం మరియు మత్తు పదార్థాల పట్ల అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో యువత మరియు విద్యార్థి లోకం విచక్షణ కోల్పోయి వ్యసనాల బారిన పడకుండా ఉండేందుకు ఎస్.ఎఫ్.ఐ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ సందర్భంగా నాయకులు విపిన్ కుమార్ మాట్లాడుతూ అక్షరం ఆయుధంగా ఎదగాల్సిన విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. చదువుపై దృష్టి సారించి, సమాజ మార్పులో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం విద్యార్థులందరూ క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడుపుతామని, మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని చేతులు చాచి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు ఎస్.ఎఫ్.ఐ నాయకులు విపిన్ కుమార్ కార్యకర్తలు షణ్ముఖ్ యశ్వంత్ పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**దూడల శంకరనారాయణ, భాజపా నాయకుడు**



**కాజులూరు (మనసులో మాట), జనవరి 1:** సమాజంలో ఐక్యత, సాంస్కృతిక విలువల పరిరక్షణ మరియు సేవాభావాన్ని పెంపొందించడంలో సమ్మేళనాలకు ప్రత్యేక స్థానం ఉందనీ ఈ నేపథ్యంలో నిర్వహించబడే హిందూ సమ్మేళనం కూడా ఒక సామాజిక వేదికగా నిలుస్తుందనీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భాజపా రామచంద్రపురం నియోజకవర్గ ఇన్చార్జి దూడల శంకరనారాయణ కోరారు. బుధవారం మండలంలోని కుయ్యేరుశివాలయంలో హిందూ సమ్మేళన పాంప్లెట్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా దూడల శంకర్ నారాయణ మాట్లాడుతూ జనవరి 4 వ తారీఖున కుయ్యేరు లో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంత హిందూ బంధువులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సంప్రదాయాలు, ఆచారాలు, ఆలోచనలు పంచుకునే అవకాశం ఇలాంటి ఇందు సమ్మేళనాల కార్యక్రమాల ద్వారా లభిస్తుందనీ హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలంటే ముందుగా శాంతి, క్రమశిక్షణ, పరస్పర గౌరవం వంటి విలువలను పాటించాలనీ సమ్మేళనం లక్ష్యం సమాజంలో ఐక్యతను బలపరచడం, యువతలో సాంస్కృతిక అవగాహన పెంపొందించడం, సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతను తెలియజేయడం కావాలన్నారు.విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై చర్చలు జరగడం ద్వారా సమ్మేళనం సమాజానికి ఉపయోగకరంగా మారుతుందన్నారు. ఇలాంటి సమ్మేళనాలు రాజ్యాంగ విలువలకు అనుగుణంగా, శాంతియుతంగా నిర్వహించబడితేనే నిజమైన విజయం సాధిస్తాయనీఅన్ని వర్గాల ప్రజలు సహకరించి, క్రమబద్ధంగా పాల్గొన్నప్పుడు మాత్రమే సమ్మేళనం ఆశించిన లక్ష్యాలను చేరుకుంటుంది. ప్రత్యేకంగా యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం ద్వారా సమాజానికి సానుకూల సందేశం వెళ్లుతుందనీ తెలిపారు.

## ఉప్పాలమ్మ ఆభరణాలు లెక్కింపు



**కాకినాడ (మనసులో మాట), జనవరి 1:** .కరప మండల కేంద్రం కరపలోని శ్రీ ఉప్పాలమ్మ అమ్మవారి ఆభరణాలను దేవాదాయశాఖ బుధవారం లెక్కించి ఆ శాఖ రికార్డులలో నమోదు చేశారు .దేవాదాయ శాఖ ఈ ఆలయ నిర్మాణం కోసం సిజిఎఫ్ నుంచి రూ 40 లక్షలు మంజూరు చేసింది. మిగిలినవి విరాళాలతో కట్టారు. అదేవిధంగా దాతలు ఆభరణాలు విరాళంగా ఇచ్చారు. ఈ నేపథ్యంలో అమ్మవారి ఆభరణాలను దేవాదాయశాఖ రికార్డులలో నమోదు చేసేందుకు ఆ శాఖ జువెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ అసిస్టెంట్ కమిషనర్ విళ్ళ పళ్ళంరాజు బుధవారం విచ్చేశారు .ఆలయ సింగిల్ ట్రస్టీ గా వ్యవహరిస్తున్న దేవాదాయశాఖ ఈఓ వడ్డాది సత్తిబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆలయ కమిటీ సమక్షంలో ఆభరణాలు లెక్కించారు. వీటిని రికార్డుల్లో నమోదు చేస్తున్నామని జెవివో పళ్లంరాజు తెలిపారు అదేవిధంగా వెంటనే వాటిని ఇన్సూరెన్స్ చేయిస్తున్నామని తెలిపారు. గతంలో ఓసారి ఆయన ఆభరణాల లెక్కింపునకు రాగా కమిటీ సభ్యులు లేకపోవడంతో పరిశీలించి వెళ్లిపోయారు. బుధవారం అధికారికంగా దేవాదాయశాఖ వీటిని రికార్డుల్లో నమోదు చేయడం ద్వారా దేవుని ఆభరణాలు ఆ శాఖకు చెందినట్లుగా అయిందని తెలిపారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## సంక్షేమ వసతి గృహాల్లో 120 ఎల్ఈడి ట్యూబ్ లైట్ అందజేసిన ఇంజనీరింగ్ దంపతులు

**కాకినాడ (మనసులో మాట), జనవరి 1:** జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి మేరకు రోడ్డు భవనాల శాఖలో డీఈఈ గా పనిచేస్తున్న బి.శ్రీనివాసరావు, ఏఈఈ గా పనిచేస్తున్న డి.మహాలక్ష్మి దంపతులు ఔదార్యంతో ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కు సంక్షేమ వసతి గృహాల్లోకి అవసరమైన రూ.10,800 విలువైన 20 వాట్స్ 120 ఎల్ఈడీ ట్యూబ్ లైట్స్ ను అందజేశారు.

## కాకినాడలోని టిడిపి కార్యకర్తల కృషి
# అమోఘం
### ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు అందించిన సిటీ ఎమ్మెల్యే వనమాడి



**కాకినాడ (మనసులో మాట), జనవరి 1:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కృషి అమోఘమని గత వైసిపి ప్రభుత్వం ఎన్ని బెదిరింపులకు గురిచేసిన అక్రమ కేసులు బనాయించిన తట్టుకొని కూటమి ప్రభుత్వ అధికారం చేపట్టడంలో తెదేపా శ్రేణులు కీలకపాత్ర పోషించారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక కాకినాడ సిటీ శాసనసభ్యులు క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ కార్యకర్తలకు ప్రశంస పత్రాల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యకర్తలను జాతీయ పార్టీ గుర్తించి కష్టపడి మంచిగా సేవలశీదించి మన పార్టీ యాప్లో నమోదు చేసిన వారిని జాతీయ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ విద్య, ఐ టి శాఖమంత్రి నారా లోకేష్ ప్రశంసా పత్రాలు మంజూరు చేసి పంపించడం జరిగిందని పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలు అందరికీ గుర్తింపు ఉంటుందని జాతీయ పార్టీ ఆదేశించిన కార్యక్రమాలను చాలా చురుకుగా చేసి గుర్తింపు పొందడం చాలా అభినందనీయమని, ఇలాంటి ప్రశంసలు అందుకోవటం గర్వకారణం అన్నారు. ఇకముందు కూడా ప్రజా సేవలో ముందుకు సాగాలని కోరారు. మీలాంటి ఉత్తమ కార్యకర్తలు ఉండటం తెలుగుదేశం పార్టీకి గర్వకారణమని కొనియాడారు. అనంతరం జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు లోకేష్ బాబు సంతకం చేసి ఫ్రేమ్ లతో వచ్చిన ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రాలను 48 మంది కార్యకర్తలకు కొండబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు వనమాడి మోహన వర్మ గదుల సాయిబాబా తుమ్మల రమేష్ పలివెల రవి అనంత కుమార్ ఎస్.కె రహీం పంతాడి రాజు ఒమ్మి బాలాజీ గుజ్జు దుర్గ లక్ష్మణరావు పాల్గొన్నారు.

## నూతన ఏడాది కానుకగా పుస్తకాలు ఇవ్వండి
### ఆర్భాటాలకు దూరంగా విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి - కలెక్టర్ కృతికా శుక్లా




**పల్నాడు,(మనసులో మాట), జనవరి 1:** నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న తనను కలవడానికి వచ్చే వారు పుష్పగుచ్చాలు, పండ్లు, స్వీట్లు, శాలువాలు తీసుకురావద్దని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ప్రజలను కోరారు.వాటికి బదులుగా ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను విరాళంగా అందించాలని ఆమె సూచించారు.సేకరించిన పుస్తకాలను జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల లైబ్రరీలకు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.నూతన సంవత్సరాన్ని ఆర్భాటాలతో కాకుండా, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలతో ప్రారంభించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ఓటర్లు చూపు... జనసేన వైపు

### - ఓట్లు ఉన్నాయ్... నాయకులే లేరు! - కోనసీమ లో నాయకత్వం లోపం
### - అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాలలో ఇంచార్జ్ లు కరువు!




**ముమ్మిడివరం (మనసులో మాట), జనవరి 1:** ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వ ఏర్పాటుకు కీలక పాత్ర పోషించిన జనసేన పార్టీ 2025లో ఏ విధంగా ముందుకు సాగింది? 2024లో 21 స్థానాల్లో విజయం దక్కించుకున్న దరిమిలా..ఈ ఏడాది ఏవిధంగా పార్టీ అభివృద్ధికి.. ప్రజలకు చేరువ అయ్యేందుకు ప్లాన్ చేశారు? అనే విషయాలు ఆసక్తి కర చర్చ ప్రజల్లో ఉంది. ఈ విషయాలపై మనసులో మాట స్పెషల్ ఫోకస్....గత ఐదేళ్ల జనసేన పార్టీ గ్రాఫ్‌తో పోల్చుకుంటే.. 2025లో మాత్రం బలమైన పునాదులే పడ్డాయని చెప్పాలి. పార్టీ పరంగానే కాకుండా.. పార్టీ అధినేత పరంగా కూడా ప్రజలకు చేరువ అయ్యేందుకు ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పార్టీగా 2025లో జనసేన ఎదిగింది.వైసీపీ, టీడీపీ, బీజేపీలకు దూరంగా ఉండేవారు.. జనసేన వైపు చూశారు. తద్వారా చాలా మంది నాయకులు జనసేన పార్టీ కండువా కప్పుకొన్నారు. దీంతో గ్రామీణ స్థాయిలో పార్టీ ప్రభావం గతంతో పోల్చితే పెరిగింది. అయితే.. నగరాలు పట్టణాల పరంగా మాత్రం ఇంకా.. ఒడిదుడుకులు కొనసాగుతున్నాయి. ఉదాహరణకు కొత్తపేట,రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాలలో జనసేనకు ఉన్న కార్యకర్తలు నాయకులు,.. ముమ్మిడివరం అమలాపురం వంటి ప్రధాన రాజకీయ ప్రభావం చూపించే నియోజకవర్గాలలో లేక పోవడం గమనార్హం. దీంతో ఈ ఏడాది ఆయా ప్రాంతాల్లోనూ నాయకత్వాన్ని పెంచుకునే దిశగా అడుగులు వెయ్యాలిఎస్సీ,ఎస్టీ లలో పెరుగుతున్న గ్రాఫ్:ఎస్టీ, ఎస్సీలకు పార్టీ మరింత చేరువ కావడం. ప్రభుత్వ పరంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు.. పార్టీ పరంగా అందిస్తున్న చేయూతవంటివి ఆయా సామాజిక వర్గాల ప్రజల్లో జనసేనపై గ్రాఫ్‌ను పెంచుతున్నాయి. ఇది పార్టీకి కలిసి వస్తున్న ప్రధాన అంశం.నిన్న మొన్నటి వరకు వైసీపీకి మాత్రమే అనుకూలంగా ఉన్న రంపచోడవరం, పాడేరు, అరకు.. వంటి గిరిజన ప్రాబల్యం ఎక్కువగా ఉన్న జిల్లాలు, నగరాలువంటి చోట్ల ఇప్పుడు జనసేన కార్యకర్తలు పెరుగుతున్నారు. ఇది పార్టీకి 2026సంవత్సరాల్లో ఓటు బ్యాంకు రాజకీయాల పరంగా చూస్తే.. మేలు జరుగుతుందన్న వాదన ఉంది.జనసేన ఇంచార్జ్ లు ఏరి:జనసేన పార్టీ కి సామాజిక పరంగాను, పవన్ కళ్యాణ్ అభిమానులు పరంగా కోనసీమ జిల్లాలో ముమ్మిడివరం, అమలాపురం నియోజకవర్గాల అత్యంత బలమైనవి జనసేన కి. అమలాపురం లో 2024 అసెంబ్లీ ఎన్నికల వరకూ శెట్టిబత్తుల రాజబాబు నియోజకవర్గం ఇంచార్జ్ గా వ్యవహారించారు. అనివార్య కారణాలతో పార్టీ నుండి వైసీపీ పార్టీ లోకి వెళ్లారు. అప్పటి నుండి జనసేన పార్టీ కి శాశ్వత ఇంచార్జ్ ఎవరూ లేరు. అలానే ముమ్మిడివరం లో 2019 లో పితాని బాలకృష్ణ అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి సుమారుగా 35 వేల ఓట్లు తెచ్చుకున్నారు. 2024 లో కూటమి గా ఏర్పడడం తో ముమ్మిడివరం అసెంబ్లీ సీటు పొత్తులో భాగంగా టీడీపీ కి ఇవ్వడం తో బాలకృష్ణ వైసీపీ పార్టీ లో జాయిన్ అవ్వడం తో ముమ్మిడివరం లో జనసేన కి ఇంచార్జ్ లేకుండా పోయారు. అమలాపురం, ముమ్మిడివరం జనసేన పార్టీ కి బలమైన నియోజకవర్గాలు. అలాంటి నియోజకవర్గాలపై జనసేనాని ఎందుకు శాశ్వత ఇంచార్జ్ లను నియమించలేకపోతున్నారో జన సైనికులకు అంతు పట్టని విషయం.పార్టీ ని బలోపేతం చెయ్యాలి:పార్టీలో సంస్థాగతంగా ఉన్న లోపాలను సరిచేసేందుకు ఈ ఏడాది లో బలమైన నిర్ణయాలు తీసుకున్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని డెవలప్ చేసేందుకు కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టడానికి సన్నాహాలు చేస్తున్నారని సమాచారం. వీరిలోనూ మహిళలకు ప్రాధాన్యం పెంచడం ద్వారా.. 2026లో జనసేన గ్రామాలకు.. పట్టణాలకు విస్తరించే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటుంది.అయితే.. వీటిని ఈ ఏడాది సమర్థవంతంగా ఇంప్లిమెంటు చేయడం ద్వారా.. ప్రత్యామ్నాయ పార్టీ నుంచి ప్రత్యామ్నాయ శక్తిగా కూడా పార్టీని డెవలప్ చేసేందుకు అవకాశం ఉంటుందని పార్టీ అధినేత, కార్యకర్తలు పెట్టుకుంటున్నారు. మొత్తంగా బలమైన ప్రణాళికకు 2026లో జనసేన పునాదులు వేసుకుంటుంది

# మరో మూడు నెలల్లో కార్పొరేషన్ ఎన్నికలు తప్పవు

### - ఎవరు అడ్డుకున్నా ఆగవు-టీడీపీ నుండే మేయర్ అభ్యర్థి - చెప్పినవీ.. చెప్పనవీ కూటమి చేస్తుంది
### - చంద్రబాబు, లోకేష్‌లు చాలా కష్టపడుతున్నారు
### - కంపెనీలు తెచ్చేందుకు.. ఉద్యోగాల కల్పనకు కృషి-టీడీపీ రాష్ట్ర పధాన కార్యదర్శి గన్ని కృష్ణ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), డిసెంబరు 31:** రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ ఎన్నికలు మరో మూడు నెలల్లో నిర్వహిస్తారన్న సమాచారం తనకు ఉందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, గుడా మాజీ ఛైర్మన్ గన్ని కృష్ణ వెల్లడించారు. స్థానిక గన్నీస్ శుభమస్తు కల్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గన్ని కృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల పరీక్షల సమయంలో ఎన్నికలు నిర్వహించరాదన్న ఉద్దేశంతో పంచాయితీలు, స్థానిక సంస్థల ఎన్నికలను పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యాక నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందన్నారు. అదే విధంగా స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం కార్పొరేషన్ ఎన్నికులను కూడా జరిపించే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నారన్నారు. కార్పొరేషన్ ఎన్నికల జరగకుండా అడ్డుకోవాలని ఎవరూ చూడటం లేదని, ఎవరైనా అడ్డుకోవాలని చూసినా ఎన్నికలు ఆగవన్నారు. 2027లో గోదావరి పుష్కరాలు నేపథ్యంలో నగర పాలక సంస్థకు పాలక వర్గం ఉంటే బాధ్యతల్లో వారూ కూడా పాలుపంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. మేయర్ అభ్యర్థి విషయంలో కూటమిలోని మంత్రి దుర్గేష్, ఎంపీ పురంధరేశ్వరిలతో కూడా తాను మాట్లాడానని, కూటమి తరపున మేయర్ అభ్యర్థి టీడీపీ నుండే ఉండాలన్న అభిప్రాయం వక్తం అయ్యిందన్నారు. అంతిమంగా కూటమి నిర్ణయించిన వారే అభ్యర్థిగా ఉంటారన్నారు. ప్రజాభిప్రాయం మేరకే నిర్ణయాలు ఉంటాయన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో చెప్పినవీ, చెప్పనవీ కూడా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రానికి పెట్టుబడుల తీసుకువచ్చి, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లు ఎంతగానో కష్టపడుతున్నారన్నారు. చంద్రబాబు తన స్థాయిని తగ్గించుకుని మరీ రాష్ట్రం కోసం కష్టపడుతున్నారన్నారు. రాష్ట్ర కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చాలా కామ్‌గా పనిచేసుకుని వెళుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం దాదాపు 60 హామీలను అమలు చేసిందన్నారు. పింఛన్‌దారులు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో 31వ తేదీనే పింఛన్లు అందించడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం పట్ల అంకిత భావంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కొత్త పింఛన్లుతో పాటు మహిళలకు నెలకు రూ.1500ల ఆర్థిక సాయం అందించే హామీని త్వరలోనే నెరవేర్చనుందన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటి చక్కబెట్టుకుని వస్తుందన్నారు. స్వయం ప్రకటిత ప్రతిపక్ష నేత రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీలో డజను మందే మిగిలినప్పటికీ ప్రజలను భయభ్రాంతులను చేసే విధంగా ప్రకటనలు చేస్తున్నారని ఆరోపించారు. ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకు రాష్ట్రంలోని ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారని, చాలా నష్టపోయారన్నారు. 11 సీట్లు పెట్టుకుని తాము అధికారంలోకి వచ్చేస్తామన్న ప్రగల్భాలు పలుకుతున్నారని, తాము అధికారంలోకి వస్తే రప్ఫారప్ఫా నరికేస్తామంటూ డైలాగ్‌లతో ప్రజలను భయభ్రాంతులుకు గురిచేస్తున్నారన్నారు. మాకు ఓటు వేస్తే మీ అంతు తేలుస్తా అన్న రీతిగా జగన్ మోహన్ రెడ్డి ప్రకటనలు ఉన్నాయన్నారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తాను చేయాల్సిన బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని, పిలిచిన ప్రతి కార్యక్రమానికి హాజరు అవుతున్నానన్నారు.

## ప్రెస్ క్లబ్ ఎన్నికలు న్యాయంగా నిర్వహించాలి : జేఏసీ వినతి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** స్థానిక ప్రెస్ క్లబ్ ఎన్నికలను సక్రమంగా, పారదర్శకంగా నిర్వహించడంతో పాటు ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ బుధవారం గుడా మాజీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర పధాన కార్యదర్శి గన్ని కృష్ణను జేఏసీ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. స్థానిక మోరంపూడి శుభం గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం అనంతరం జేఏసీ ప్రతినిధులు గన్ని కృష్ణను కలిసి ఎన్నికల వ్యవహారంపై తమ ఆందోళనలు తెలియజేశారు. త్వరలో నిరాహార దీక్ష చేపట్టనున్నట్టు తెలిపారు. ఆ దీక్షకు మద్దతు తెలియజేయాలని గన్ని కృష్ణను కోరారు. విలేకరుల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ తోడుంటానని, సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా గన్ని కృష్ణ భరోసా ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు.

## అగ్ని ప్రమాద బాధితులకు భరోసాగా బాధ్యత సేవా సంస్థ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** ఇటీవల రాజమహేంద్రవరం రూరల్ కడియాలు లంక గ్రామ పంచాయతీ దోసాలమ్మ కాలనీలో సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన యాల్లంశెట్టి సముద్రుడు, లక్ష్మీ కుటుంబాలకు బాధ్యత సేవా సంస్థ బియ్యం, వంట సామాగ్రి, దుస్తులు, నగదు, అందజేశారు. మండల వ్యవసాయ సలహా సంఘం మాజీ అధ్యక్షుడు ఈలి గోపాలం బాధితులకు 25 కేజీల బియ్యం, దుస్తులు, వైఎస్ఆర్సీపీ నాయకుడు ఆరేటి వెంకట్రావు రూ.2వేలు సహాయంగా అందించారు ఈ సందర్భంగా బాధ్యతా సేవా సంస్థ అధ్యక్షుడు, వైఎస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు మాట్లాడుతూ బాధితులు తమ జీవిత కాలం కష్టపడి సంపాదించి ఇల్లు నిర్మించుకుందామని ఉంచుకున్న రూ. 4.5 లక్షలు ఈ అగ్ని ప్రమాదంలో కాలి బూడిద అవటం చాలా దురదృష్టకరమన్నారు. ఇటువంటి దురదృష్టకర సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు ప్రభుత్వం, బ్యాంకులు తగిన విధంగా స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. బాధితులు ధైర్యంగా ఉండాలన్నారు. మానవత్వంతో సహాయం చేసిన దాతలకు గిరజాల బాబు ధన్యవాదాలు తెలిపారు.




## పిల్లలపై మత్తుపదార్థాల ప్రభావాన్ని తిప్పికొడదాం
### - యూటీఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి మత్తుపదార్థాల వ్యతిరేక అవగాహనా ఉద్యమం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** విద్యార్థుల జీవితాలపై విష ప్రభావాన్ని చూపిస్తున్న మత్తు పదార్థాలకు వ్యతిరేక అవగాహనా ఉద్యమ కార్యక్రమాన్ని యూటీఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా చేబడుతోందని తూర్పు గోదావరి జిల్లా యూటీఎఫ్ అధ్యక్షుడు ఈవీవీఎస్ఆర్ ప్రసాద్ అన్నారు. స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో బుధవారం 'భావి భారత పౌరులను గంజాయి మహమ్మారి నుంచి కాపాడుకుందాం' పేరిట కరపత్రం విడుదల చేశారు. ఈ కరపత్రాలను అన్ని పాఠశాలలకు, ఆవాస ప్రాంతాలకు పంచుతున్నామన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ షరీఫ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా ఈ అవగాహనా ప్రచార ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొని మత్తు పదార్థాల దుష్ప్రభావాలు గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి ఎన్ అరుణ కుమారి మాట్లాడుతూ కొందరు అక్రమ వ్యాపారుల ప్రభావంతో రాష్ట్రంలో అభం, శుభం తెలియని ఎంతోమంది గంజాయికి భానిసలుగా మారుతున్నారన్నారు. ఈ కోవలో విద్యార్థులు కూడా ఉండటం చాలా బాధాకరమన్నారు. యూటీఎఫ్ గౌరవ అధ్యక్షుడు వీ వెంకటరమణ, ఉపాధ్యక్షుడు ఆర్ రూపస్ రావు, కోశాధికారి పీ శ్రీనివాస్ మూర్తి తదితరులు విద్యార్థులు గంజాయికు ఎలా బానిసలు అవుతున్నారు, వారిని ఎలా విముక్తులు చేయవచ్చు, తల్లిదండ్రుల పాత్ర ఏమిటి అన్న అంశాలపై విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు ఈ శ్రీమణి, ఎన్ భవాని, సీహెచ్ దయానిది, చిలుకూరి శ్రీనివాసరావు, కే రమేష్ బాబు, పీ సురేంద్ర కుమార్, డీ మనోజ్ కుమార్, సాహెబ్ ఎస్ ఎస్ మనోహర్ కుమార్, కే నాగభూషణం, ఎం నరేష్, కుటుంబ సంక్షేమం ప్రతినిధి కేవీఎస్ ప్రకాష్ రావు, ఆడిట్ ప్రతినిధి ఎం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ పీ జయకర్ తదితరులు పాల్గొన్నారు.

## అధిక సంతృప్తినిచ్చేదే ఉపాధ్యాయ వృత్తి..
### - డీఐ బీ దిలీప్ కుమార్
### డీఎంహెచ్ స్కూల్ లో ప్రభాకర రావు పదవీ విరమణ చేస్తున్న ప్రభాకరరావుకు ఘన సత్కారం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), జనవరి 1:** అన్ని ఉద్యోగాలలోకెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో సంతృప్తిని ఇస్తుందని అర్బన్ రేంజ్ డీఐ బీ దిలీప్ కుమార్ అన్నారు. స్థానిక డీఎంహెచ్ స్కూల్ లో గణిత ఉపాధ్యాయుని గా పనిచేసి పదవీ విరమణ చేస్తున్న లావేటి ప్రభాకర రావు సన్మాన సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. సుదీర్ఘ కాలం ప్రభాకరరావు ఉపాధ్యాయునిగానే గాక, నగర పాలక సంస్థ లోనూ, విద్యా శాఖలోనూ అమూల్యమైన సేవలను అందజేశారని కొనియాడారు. డీఎంహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎస్ రవికుమార్ మాట్లాడుతూ ప్రభాకరరావు విద్యార్థులకు చదువుతో పాటు వివిధ పోటీ పరీక్షలకు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సాహన్నిచ్చే వారన్నారు. విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు ఈవీజీఎన్ అప్పారావు, సత్యనారాయణ మూర్తి, ఎంవీ రామారావు, డీఎంహెచ్ స్కూల్ విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఎన్ రాజా ప్రశాంత్, మున్సిపల్ కార్పోరేషన్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ బుద్దా శ్రీను, డీఎంహెచ్ క్లస్టర్ సెక్రెటరీ పరస జగన్నాధరావు, సీఆర్ఎం టీ జయంతి శాస్త్రి, ఉపాధ్యాయులు వెంకట్, శాస్త్రి, విశ్రాంత పీడీ సునీల్ కుమార్, స్వరూప రాణి, స్వర్ణలత, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో భారీ చోరీ కేసు చేదించిన పోలీసులు
### 21.05 లక్షల నగదు, 210 గ్రాముల బంగారం స్వాధీనం
### కాకినాడ డిఎస్పి మనీష్ దేవరాజ్ పటేల్ వెల్లడి




**కాకినాడ (మనసులో మాట), జనవరి 1:** కాకినాడ జిల్లాలోని కరప పోలీస్ స్టేషన్లో ఇటీవల చోటు చేసుకున్న భారీ చోరీ కేసును పోలీసులు ఛేదించారు. 24 గంటల్లోనే నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతడి వద్ద నుంచి 21.05 లక్షల నగదు 210 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను కాకినాడలోని డీఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ బుధవారం కార్యాలయంలో విలేకరులకు వివరించారు. కాకినాడ పర్లోపేటకు చెందిన సుంకర తేజ ( 22) వృత్తి మేస్త్రీగా పని చేస్తూ, వివిధ ఇళ్లలో చోరీలకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. నగర పరిధిలోని కాకినాడ ××× టౌన్ ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన పలు కేసులకు సంబంధించి 13 కేసుల్లో ఇతడే నిందితుడని నిర్ధారించారు. ముద్దాయి తేజ పర్లోపేటలో ఉన్నాడని రూరల్ ఇన్స్పెక్టర్ డిఎస్ చైతన్య కృష్ణకు సమాచార రావడంతో కరప పోలీసులు అతన్ని పట్టుకున్నట్లు కాకినాడ డీఎస్పీ మనీష్ దేవరాజ్ పాటిల్ తెలిపారు. ముద్దాయి తేజను కోర్టులో హాజరుపరిచారు. ఇప్పటివరకు 13 చోరీలకు పాల్పడినట్లు డీఎస్పీ గుర్తించారు. ముద్దాయిని పట్టుకోవడం పట్టుకొని చోరీ సొత్తు రికవరీ చేయడంలో ప్రతిభ కనపరిచిన రూరల్ సీఐ డిఎస్ చైతన్యకృష్ణ కరప ఎస్సై టి సునీత హెచ్సీలు జి నర్సింగరావు సిహెచ్వి నారాయణరెడ్డి పిసీ జీకే సురేష్ కుమార్ తదితరు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ
కర్నూలు | అనంతపురం
చిత్తూరు | కడప

శుక్రవారం 2 జనవరి 2025


# ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలుమంత్రి హరీష్ బాబు



**ధర్మవరం జనవరి 01 (మనసులో మాట)..** పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు కునూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి ధర్మవరం నియోజకవర్గం నలుమూలల నుంచి ప్రజలు, బీజేపీ పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వచ్చిన వారు హరీష్ బాబు కుపుష్పగుచ్ఛాలతో, శాలువాలతో ఘనంగా సత్కరించి, పుస్తకాలు, పెన్నులు, పూల మొక్కలు, ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయం అంతా పండుగ వాతావరణాన్ని తలపిస్తూ ఉత్సాహంగా మారింది. నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుతూ, కొత్త సంవత్సరాన్ని ఆశావహంగా స్వాగతించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలు, కొత్త అవకాశాలను తీసుకురావాలి అని తెలిపారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలతో, పార్టీ శ్రేణుల సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి కోసం మరింత కట్టుబాటుతో పని చేస్తాం అని, ప్రజలకు మరింత చేరువగా ఉండే విధంగా సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తాం అని తెలిపారు.అలాగే ధర్మవరం నియోజకవర్గ ప్రజలందరికీ, బీజేపీ పార్టీ నాయకులకు, ఎన్డీఏ కూటమి నాయకులకు, కార్యకర్తలందరికీ నూతన సంవత్సర ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు, మహిళలు, నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన ఎం.వి.ఐ మధుసూదన్

**పలమనేరు జనవరి 1 ( మనసులో మాట):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలమనేరు పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని గురువారం ఉదయం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు శాలువా కప్పి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## పట్టణములో చర్చిలలో నూతన సంవత్సర వేడుకలు.



**ధర్మవరం జనవరి 01 (మనసులో మాట)..** పట్టణంలోని పలు చర్చిలలో నూతన సంవత్సరం 2026 వేడుకలు క్రైస్తవులు తమ తమ చర్చిలలో ఘనంగా పాస్టర్ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. అనంతరం ఏసుప్రభువు బోధనలను తెలియచెప్పుతూ ప్రత్యేక ప్రార్ధనలు కూడా నిర్వహించారు. ఇందులో భాగంగా పోతుకుంట రోడ్డు దుర్గా నగర్ లోని ఎల్ఈఎఫ్ చర్చ్ లో ఈ వేడుకలు క్రైస్తవుల నడుమ అత్యంత వైభవంగా పాస్టర్ మేషక్ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన సంవత్సరం యొక్క ప్రాధాన్యత గూర్చి వారు వివరించారు. అనంతరం ఒకరినొకరు హ్యాపీ న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన - టీడిపి నాయకులు



**పలమనేరు జనవరి 1 ( మనసులో మాట):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని గురువారం ఉదయం సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్ వి బాలాజీ, పట్టణ అధ్యక్షులు కుట్టి, జిల్లా మైనార్టీ అధ్యక్షులు కాజా, ఈడిగ సంఘం అధ్యక్షులు దీపికా కృష్ణమూర్తి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడు, పట్టణ కార్యదర్శి గిరి, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కిరణ్, అందరూ కలసి ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి శాలువా కప్పి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, మదన్, రమేష్, నదీమ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కౌన్సిలర్ బిఆర్సి కుమార్



పలమనేరు జనవరి 1 ( మనసులో మాట): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని గురువారం ఉదయం మున్సిపల్ కౌన్సిలర్ బిఆర్సి కుమార్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు కాజా,గంగవరం అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడు,తోపాటు టిడిపి నాయకులు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి శాలువా కప్పి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ యాదవ్, ఏఎంసి డైరెక్టర్ నదీమ్, తదితరులు పాల్గొన్నారు.

# కిక్కిరిసిన జనసేన పార్టీ కార్యాలయం



**ధర్మవరం జనవరి 01 (మనసులో మాట)..** 2026 నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం అభిమానులు నాయకులు శ్రేయోభిలాషులు పార్టీ కార్యకర్తలు లతో శుభాకాంక్షలు తెలియజేయడానికి పార్టీ కార్యాలయం కిక్కిరిసిపోయింది. వేలాదిగా తరలివచ్చి చిలకం మధుసూదన్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డికి నియోజకవర్గాల ఇన్‌చార్జులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు, కార్యనిర్వాహణ కమిటీ సభ్యులు, నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు వేలాదిగా శుభాకాంక్షలు తెలియజేయడానికి తరలివచ్చారు. పలువురు నాయకులు గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంచుతూ చిలకం మధుసూదన్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, అభివృద్ధితో విరజిల్లాలని చిలకం మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన బీజేపీ తెలుగుదేశం పార్టీల కూటమి నాయకులు, కార్యకర్తలు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు.

# డా. దాసగానపల్లి కుల్లాయప్పకు నూతన సంవత్సర శుభాకాంక్షలు



అనంతపురం, జనవరి 01 (మనసులో మాట)ఎస్సీఎస్టీబీసీమైనార్టీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు పోరాడుతున్న ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షులు డా. దాసగానపల్లి కుల్లాయప్పకు జిల్లా వ్యాప్తంగా ప్రజా సంఘాల నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనంతపురం నగరంలోని లక్ష్మీ నగర్‌లో ఉన్న డా. దాసగానపల్లి కుల్లాయప్ప స్వగృహాన్ని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఎస్సీ జన సంఘం నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల ప్రతినిధులు సందర్శించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పార్టీలకు అతీతంగా ఐక్యంగా హాజరై, ఈ సంవత్సరం కూడా వారి దృఢమైన నాయకత్వంలో దళితబహుజన వర్గాలకు న్యాయం జరిగేలా ఎస్సీ జన సంఘం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అలాగే వారికి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని కోరారు. డా. దాసగానపల్లి కుల్లాయప్ప దశాబ్దాలుగా దళితులపై జరుగుతున్న అన్యాయాలు, అణచివేతలు, వివక్షలకు వ్యతిరేకంగా రాజ్యాంగబద్ధంగా పోరాడుతూ బాధిత వర్గాలకు అండగా నిలుస్తున్న గొప్ప నాయకుడిగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారని నాయకులు తెలిపారు. ఎస్సీఎస్టీబీసీమైనార్టీలకు ఆయన ఆశాజ్యోతిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై శుభాకాంక్షలు తెలియజేయడం డా. కుల్లాయప్ప నాయకత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ జన సంఘం రాష్ట్ర ఇంచార్జ్ మాల్యావంతం రాంప్రసాద్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే కులయప్ప, నాయకులు మేకల రమేష్, పెద్దన్న, చిరంజీవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు. డా. దాసగానపల్లి కుల్లాయప్ప నాయకత్వంలో ఎస్సీ జన సంఘం మరింత బలపడుతూ దళితబహుజన వర్గాల సమస్యలపై పోరాటాన్ని కొనసాగిస్తుందని నాయకులు స్పష్టం చేశారు.

# అన్నదానమే దైవ సేవతో సమానం..

### - రజని రక్త బంధం ట్రస్ట్ అధ్యక్షులు కన్నా వెంకటేష్



**ధర్మవరం జనవరి 01 (మనసులో మాట)..** అన్నదానమే దైవ సేవతో సమానమని రజని, రక్త బంధం ట్రస్ట్ అధ్యక్షుడు కన్నా వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ ఆసుపత్రిలో నూరు మందికి దాతల సహకారంతో అల్పాహారమును పంపిణీ చేశారు. దాతగా విష్ణు ప్రియ, సుప్రీత పేరు మీద వారి తల్లిదండ్రులు రాఘవేంద్ర, అమల వ్యవహరించడం జరిగిందని, అనంతరం వారికి ట్రస్టు తరుపున కృతజ్ఞతలను తెలియజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ తిపేంద్రనాయక్ మాట్లాడుతూ రజిని ట్రస్ట్ రక్త బంధం ట్రస్ట్ రక్త దానములోనూ, వివిధ సేవా కార్యక్రమాలలోనూ ముందంజలో ఉండడం గర్వించదగ్గ విషయమని తెలుపుతూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకుడు, కౌన్సిలర్ కేత లోకేష్, చంద్రశేఖర్ రెడ్డి, ఉదయ్ కుమార్, హరికృష్ణ, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పరిటాల సునీత మరిదికి కన్నీటి వీడ్కోలు



**ధర్మవరం జనవరి 01 (మనసులో మాట)..** ధర్మవరం రెవెన్యూ డివిజన్ పరిధిలోని రాప్తాడు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే పరిటాల సునీత మరిది (చెల్లెలు భర్త) గుంటూరు రామాంజనేయులుకి కన్నీటి వీడ్కోలు పలికారు. ఆత్మకూరు మండలం, పి.సిద్దరాంపురం గ్రామానికి చెందిన గుంటూరు రామాంజనేయులు గత నెల 24వ తేదిన అమెరికాలో గుండెపోటుతో మరణించారు. పరిటాల సునీత చెల్లెలు లక్ష్మీ భర్త అయిన రామాంజనేయులు దంపతులు బెంగళూరులో స్థిరపడ్డారు. వారి పెద్ద కుమారుడు మంజునాథ్ కు ఇటీవల కుమారుడు జన్మించగా గత నెల 13వ తేదీన రామాంజనేయులు దంపతులు అమెరికా వెళ్లారు. కుటుంబ సభ్యులంతా సంతోషంగా గడుపుతున్న సమయంలో రామాంజనేయులు డిసెంబర్ 24వ తేదీ హఠాత్తుగా గుండెపోటుతో మరణించారు. అమెరికా నుంచి రామాంజినేయులు పార్థివదేహం గురువారం తెల్లవారుజామున బెంగళూరులోని కెంపాపుర లోని రాయల్ ఎన్ క్లేవ్ లే అవుట్ లో ఉన్న ఆయన నివాసానికి చేరుకుంది. అక్కడ ఎమ్మెల్యే పరిటాల సునీతతో పాటు ధర్మవరం తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ నివాళు లర్పించారు. రామాంజనేయులుతో ఉన్న అనుబంధాన్ని వారు గుర్తు చేసుకున్నారు. వీరితో పాటు పరిటాల, ధర్మవరపు, గుంటూరు వారి కుటుంబ సభ్యులతో పాటు బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు తరలివచ్చి ఆయనకు నివాళులర్పించారు. ధర్మవరం నియోజకవర్గము నుండి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు వెళ్లి నివాళు లర్పించారు.అనంతరం మధ్యాహ్నం 12గంటలకు హెబ్బాల్ సమీపంలోని ఎస్టీమ్ మాల్ ప్రక్కన ఉన్న హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# దాతలకు ఘన సత్కారం..

### - క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి)



**ధర్మవరం జనవరి 01 (మనసులో మాట)..** పట్టణంలోని తొగట వీధిలో గల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయంలో గత కొన్ని సంవత్సరాలుగా దాతల సహకారంతో వృద్ధులకు, అనాధలకు, ఒంటరి మహిళలకు నెలకు 200రూపాయలు చొప్పున పింఛను పంపిణీ చేస్తున్నామని క్యాంపు చైర్మన్ దాసరి వెంకటేశులు (చిట్టి) తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆలయంలో 150 మందికి 200 రూపాయలు చొప్పున పెన్షన్ను పంపిణీ చేశారు. ఇంతవరకు దాతల సహకారంతో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఐదు మంది దాతలను ఘనంగా పింఛన్దారుల నడుమ ఘనంగా సత్కరించారు. చిట్టి మాట్లాడుతూ మేము ఇచ్చే పెన్షన్ అతి తక్కువ డబ్బు అయినా, ఏదో ఒకదానికి వాడుకునే అవకాశం నేటి కాలంలో ఉందన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆలయం కమిటీ ఆధ్వర్యంలో కూడా ప్రతినెలా ఉచిత వైద్య శిబిరాలతో పాటు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేస్తున్నట్లు వారి తెలిపారు. దాతలు మాట్లాడుతూ ఆలయ కమిటీ వారు చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు ఎందరికో స్ఫూర్తిని ఇస్తాయని తెలుపుతూ, మమ్ములను ఈ విధంగా అమ్మవారి సన్నిధిలో సన్మానించుట అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాసరి మంజునాథ్, చందా ప్రసాద్, బండారు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పలమనేరు సబ్ ట్రెజరీ అధికారికి ఘన సన్మానం

**పలమనేరు జనవరి 1 (మనసులో మాట) :** రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పలమనేరు నియోజకవర్గం పక్షాన పలమనేరు సబ్ ట్రెజరీ ఆఫీసరు కిరణ్ కుమార్ కి శాలువ పూల మాలలతో సంఘం నాయకులు ఘన సన్మానం చేశారు. ఈసందర్భంగా పలమనేరు సబ్ ట్రెజరీ ఆఫీసర్ వారు మాట్లాడుతూ... పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. గురువారం నుంచి ఫిబ్రవరి 28 వరకు జీవన్ ప్రమాణ్ యాఫ్ ద్వారా ఆన్ లైన్లో లైఫ్ సర్టిఫికెట్లు సమస్యపరి ష్కరిస్తామనితెలిపారు. లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించడానికి కార్యాలయానికి వచ్చిన 75 మందికి జీవన్ ప్రమాణ్ యాఫ్ ద్వారా కార్యక్రమాన్ని పెన్షన్ఇన్ చార్జ్ గుణశేఖర్,ఆధ్వర్యంలో పూర్తి చేసినామని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గురు రాజారావు, స్థానిక పెన్షనర్ల నాయకులు గౌస్, గౌడు, క్రిష్ణమూర్తి, మోహన్, గురుసామి నాయుడు వినాయకం నర్సింహులు ప్రకాష్ చంద్రశేఖర్ మస్తాన్ గోవిందయ్య, దొరస్వామి, సుబ్రహ్మణ్యం పొమ్మడి, నిజాం సాహెబ్ ఈశ్వరాచారి, నాగభూషణం, సాంబయ్య, అక్బర్ బాషా, గుణశేఖర్,జ్యోతిశ్వరన్, సెల్వ కుమార్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యేను కలిసిన మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న



**పలమనేరు జనవరి 1 (మనసులో మాట):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని గురువారం ఉదయం ఏఎంసీ చైర్మన్ రాజన్న తో పాటు ఏఎంసీ సెక్రెటరీ వి. సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది అందరూ ఎమ్మెల్యే కి శాలువా కప్పి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్ఞానాంబ, లోకేష్, ఏఎంసి డైరెక్టర్ నదీమ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి



పలమనేరు జనవరి 1 ( మనసులో మాట): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పలమనేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డిని గురువారం ఉదయం మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తోపాటు కార్యాలయ సిబ్బంది అందరూ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి శాలువా కప్పి పూల బొకే అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మేనేజర్ మొహిద్దిన్, ఇందిరా, స్నేహప్రియ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ని కలిసిన బాస్ నాయకులు



**పలమనేరు జనవరి 1 ( మనసులో మాట) :** పలమనేరు బలిజ అభ్యుదయ సేవ సంఘం (బాస్) సభ్యులు పలువురు ముఖ్య నాయకులు అందరూ కలిసి పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలమనేరు శాసనసభ్యులు నూతనకాలు అమర్నాథ రెడ్డిని బాస్ గౌరవాధ్యక్షులు సుధాకర్ తో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాస్ అధ్యక్షులు రూపేష్ ఉపాధ్యక్షులు జిల్లేడు అరుణ్ కుమార్, కార్యదర్శి దైవప్రసాద్, సహాయ కార్యదర్శి కోటీశ్వరులు, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, సుబ్బ నాగయ్య,మంజునాథ్, జనార్ధన్ ,సుబ్బు, వెంకటరమణ ,చంద్ర ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



# పట్టణములో 95 శాతం పెన్షన్లు పంపిణీ చేశాం..

**- మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ.**

**ధర్మవరం జనవరి 1 (మనసులో మాట) :** పట్టణములోని 40 వార్డులలో 17,951 మంది పెన్షనర్లు ఉండగా బుధవారం ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఐదున్నర వరకు 17,076 మంది పెన్షన్ దారులకు పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మికంగా పలుచోట్ల తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. నేరుగా పెన్షన్ దారులతో మాట్లాడడం జరిగిందని ఎవరికి ఎటువంటి లంచము ఇవ్వరాదన్న విషయాన్ని కూడా తెలియజేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన వారికి జనవరి రెండవ తేదీ లోపల ఇంటికి వెళ్లి మా సిబ్బంది పెన్షన్లు పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఓ.. భాస్కర్ రాయల్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవారి గరుడోత్సవం

**ఆలయ అడహాక్ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర్ ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు**



**ధర్మవరం జనవరి 1 (మనసులో మాట) :** పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఈనెల 30వ తేదీ ఘనంగా ముక్కోటి ఏకాదశి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించుకున్న తర్వాత, మరుసటి రోజు బుధవారం ఉదయం ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయంలో శ్రీవారి గరుడోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ చైర్మన్ చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్, ఆలయ ఈవో వెంకటేశులు తెలిపారు. ఈ సందరరేగా గరుడ వాహనంలో స్వామివారిని వివిధ పూలమాలలతో అలంకరించిన తదుపరి వాహనంలో ఆశీనులు చేశారు. తదుపరి అర్చకులు కోనేరా చార్యులు, భాను ప్రకాష్, మకరంద బాబు, చక్రధర్ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ గరుడ సభ కార్యక్రమానికి దాతలైన కీర్తిశేషులు మోకా చిన్న వెంకటసుబ్బయ్య మనవడు ఎం. రాఘవేంద్ర రవితేజ హైదరాబాద్ వారి పేరిటన ప్రత్యేకంగా పూజలు నిర్వహించి ఘనంగా స్వామివారి సన్నిధిలో సత్కరించారు. అనంతరం గరుడోత్సవ కార్యక్రమాన్ని దాతలు ప్రారంభించారు. తదుపరి పట్టణ పురవీధులలో స్వామివారిని అత్యంత వైభవంగా వేదమంత్రాలు మంగళ వాయిద్యాలతో ఊరేగించారు. అన్నమయ్య సేవామండలి అధ్యక్షులు పొరాల్లపుల్లయ్య ఆధ్వర్యంలో అన్నమయ్య సంకీర్తనలు, చెన్నకేశవ స్వామి పాటలు ఆలపించిన వైనం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తాదులు పాల్గొని గరుడోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# 100 శాతం పూర్తి చేసిన పెన్షన్ - కమిషనర్



**పలమనేరు జనవరి 1 (మనసులో మాట) :**రాష్ట్ర ప్రభుత్వం మరియు చిత్తూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని వార్డు సచివాలయాల సెకరెటరీల ద్వారా జనవరి 20 26 మాసపు పెన్షన్లు 31వ తేదీ ఉదయం 6 గంటల నుండి సాధ్యమైనంత త్వరగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి 100 శాతం పంపిణీ చేయాలని ఆదేశించి ఉన్నారు. జనవరి 20 26 మాసపు పెన్షన్లు లబ్ధిదారులకు సంబంధించిన పెన్షన్ మొత్తం వారి వారి ఇంటి వద్దకే వెళ్లి సంబంధిత సచివాలయ సిబ్బంది వెళ్లి పెన్షన్ మొత్తం అందజేశారు. ఈ మాసపు మొత్తం పెన్షన్ 4510 గాను4210 మంది లబ్ధిదారులకు 93.35 శాతం పెన్షన్ పంపిణీ చేయడమైనదని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు.

### వార్డులో కౌన్సిలర్లకు సమాచారం ఇవ్వడంలో

# అధికారులు విఫలం..

## వార్డ్ కౌన్సిలర్లు ధ్వజం





**ధర్మవరం జనవరి 1 (మనసులో మాట) :** పట్టణంలోని 40 వార్డులలో అధికారులు చేపట్టే ప్రతి కార్యక్రమము ఆ వార్డు కౌన్సిలర్లకు తెలియక పోవడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు కమిషనర్ సాయి కృష్ణ,ఇతర అధికారులపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా పట్టణంలో కౌన్సిలర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం చైర్పర్సన్ కాచర్ల లక్ష్మీ అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా పట్టణంలోని పలు సమస్యలపై ఇంతవరకు పరిష్కారం చూపని సంబంధిత విభాగ అధికారులపై మరోసారి కౌన్సిలర్లు మండిపడ్డారు. అసలు కౌన్సిలర్లకు అధికారులు గౌరవం ఇవ్వరా? అని ప్రశ్నించే సాయికి దిగడం సిగ్గుచేటు అన్నారు. అనంతరం సాయి ప్రకాష్ అజెండాలోని 41 అంశాలను చదివి వినిపించారు. తదుపరి కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్ ,కోఆప్షన్ నెంబర్ రామక ృష?లు మాట్లాడుతూ పట్టణంలోని అభివ ృద్ధి కార్యక్రమాలు ఎప్పుడు జరుగుతున్నాయో? ఎప్పుడు జరగటం లేదో? ప్రజలు చెపితే తప్ప మాకు తెలియటం లేకపోవడం ఎంతవరకు సమంజసమని వారు మండిపడ్డారు. అదేవిధంగా రిజర్వుడ్ స్థలాల్లో మట్టిని కొంతమంది తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని, గత సమావేశంలో చెప్పినా కూడా వాటికి పరిష్కారం చూపకపోవడంలో గుట్టు ఏంటి అని ప్రశ్నించారు. అదేవిధంగా మున్సిపల్ స్థలాలను కూడా కబ్జాలకు గురవుతున్న విషయాన్ని మరోసారి కమిషనర్ దృష్టికి తెచ్చారు. అధికారులు చర్యలు తీసుకుంటామని సమాధానం ఇచ్చారు. వివిధ కార్యక్రమాలపై పెట్టిన ఖర్చుపై కౌన్సిలర్లు ఇంజనీరింగ్ ఇంజనీరింగ్ అధికారులను అడుగగా, అధికారులు సమాధానాలు చెప్పలేక ఊరుకుండుపోవడం పద్ధతి కాదు అని తెలిపారు. అంతేకాకుండా పట్టణములో 12,000 మందికి పైగా లేఅవుట్లో ఇల్లు కట్టుకున్నారని వారికి చిరునామా లేకపోవడంతో బతకాలతో పాటు ఓటు తదితర హక్కులను కోల్పోయే ప్రమాదం ఉంది, వాటిపై వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని వారు మండిపడ్డారు. లే అవుట్లను మాత్రమే మున్సిపాలిటీ లో కలపాలని వారు డిమాండ్ చేశారు. టౌన్ ప్లానింగ్ అధికారి అలివేలమ్మ మాట్లాడుతూ కాలనీ విషయముపై కోర్టులో కౌంటర్ దాఖలు చేశామని కోర్టు నుంచి తీర్పు వచ్చేదాకా తాము చర్యలు చేపట్టలేమని తెలిపారు. అనంతరం అజెండాలోని అంశాలపై ఆమోదని నిర?యం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ శంషాద్ బేగం, మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ ఆర్ ఐ, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, శానిటేషన్ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సోమసుందర్ రెడ్డి సేవలు శ్లాఘనీయం

**- ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షుడు ఆనందబాబు**



**పలమనేరు జనవరి 1 (మనసులో మాట) :** పలమనేరు బీసీ బాలుర సంక్షేమ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్గా పనిచేస్తూ పదవీ విరమణ చేసినసోమసుందర్ రెడ్డి సేవలు అత్యంత అభినందనీయమని పలమనేరు ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షుడు ఆనందబాబు అన్నారు. స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ....సోమసుందర్ రెడ్డి తన సేవా కాలంలో 13 సార్లు ఉత్తమ అధికారిగా ఎంపిక కావడం ఆయన విధుల పట్ల చూపిన చిత్తశుద్ధి, క్రమశిక్షణ, అంకితభావానికి నిదర్శనం అని పేర్కొన్నారు. హాస్టల్లో పిల్లల పట్ల ఆయన చూపిన ప్రేమాభిమానాలు క్రమశిక్షణ ఫలితంగా ఎంతో మంది విద్యార్థులు నేడు ఉత్తమ స్థానాల్లో స్థిరపడటం ఆయన సమర్థవంతమైన పనితీరును ప్రతిబింబిస్తుందని అన్నారు. సంక్షేమ శాఖకు ఆయన అందించిన సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షుడు నరసింహులు, కార్యదర్శి నారాయణ, పి.పి.ఎస్ సభ్యులు, ఎన్జీఓ సంఘం సభ్యులు, సంక్షేమ శాఖ అధికారులు, పలువురు ఉద్యోగులు, సాయి గార్డెన్ సిటీ నివాసులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహారం పంపిణీ..

**ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ తిపేంద్ర నాయక్**




**ధర్మవరం జనవరి 1 (మనసులో మాట) :** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహారమును ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ తిపేంద్ర నాయక్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందరరేగా డాక్టర్ తిపేంద్ర నాయక్, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చెన్నారెడ్డి మాట్లాడుతూ క్షయ వ్యాధి తో బాధపడుతున్న వారికి ప్రస్తుతం మందులు మింగుతున్న వారికి సంగో కంపెనీ, ఏపీ అండ్ పి ప్రాంతం గ్యాస్ ఏజెన్సీ వారి తరపున ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. కోడిగుడ్లు వంటనూనె చిక్కిళ్ళు, పౌష్టికి ఆహారంగా అందజేయడం జరిగిందని తెలిపారు. తదుపరి వ్యాధిగ్రస్తులు అధికారులకు క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిబి యూనిట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రియాంక, జిల్లా పిపిఎం కోఆర్డినేటర్ నాగేంద్ర, టిబి సూపర్వైజర్ క్రిష్టప్ప, చంద్రకళ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హెల్మెట్ పై అవగాహన ర్యాలీ




**పలమనేరు జనవరి 1 (మనసులో మాట) :** పలమనేరు పరిరక్షణ సమితి సంస్థ అధ్యక్షుడు నరసింహులు, కార్యదర్శి నారాయణల ఆధ్వర్యంలో పట్టణంలో ఎన్జీఓ హోం నుండి హెల్మెట్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పలమనేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.
ఈ సందరరేగా సీఐ మోహన్ రెడ్డి మాట్లాడుతూ..... జనవరి 1వ తేదీ నుంచి ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు తప్పనిసరిగా శిరస్త్రాణం (హెల్మెట్) ధరించాలని స్పష్టం చేశారు. హెల్మెట్ ధారణ వాహనదారుల ప్రాణ భద్రతకు అత్యంత అవసరమని తెలిపారు.
ఏపీఎన్జీజీవో సంఘం అధ్యక్షుడు ఆనందబాబు మాట్లాడుతూ.... సెల్ఫోన్లో మాట్లాడుతూ వాహనాలు నడపడం, లైసెన్స్ లేని పిల్లలకు వాహనాలు అప్పగించడం, రహదారి నియమాలు పాటించకపోవడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతి వేగం వంటి కారణాల వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలను అప్రమత్తం చేయాలనే ఉద్దేశంతో పలమనేరు పరిరక్షణ సమితి చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం అభినందనీయమని అన్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల గుండా హెల్మెట్లు ధరించి, ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించిన అనంతరం, పి.పి.ఎస్ అధ్యక్షుడు నరసింహులు ర్యాలీలో పాల్గొన్న ప్రజల చేత హెల్మెట్ ధారణ ప్రతిజ్ఞ చేయించి, తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్ రెడ్డితో పాటు పోలీసు సిబ్బంది, పి.పి.ఎస్ సభ్యులు విజయకుమార్ రెడ్డి, పొన్ముడి, విజయకుమార్, రామచంద్ర, రెడ్డప్ప, శ్రీపురం సీతారామయ్య, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



### నేత్రదానం చేయుటలో

# అపోహాలకు తావు ఇవ్వరాదు..

**- ఆర్డీవో మహేష్**

**ధర్మవరం జనవరి 1 (మనసులో మాట) :** నేత్రదానం చేయుటలో అపోహాలకు తావు ఇవ్వరాదని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని విశ్వదీప సేవా సంఘం వార్షికోత్సవం సేవా సంఘం కార్యాలయం నందు ముఖ్యఅతిథిగా ఆర్డీవో విచ్చేశారు. అనంతరం ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ నేత్ర దానం చేస్తే వాటి వలన మరో తరం వారికి మనం ఆదర్శప్రాయులము అవుతామని తెలిపారు. వ్యవస్థాపకులు కోళ్ల మొరం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నేత్ర దానం చేయుటకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి మన భారతదేశంలో ప్రతి సంవత్సరం ఎంతోమంది చూపు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాంటివారికి ఈ నేత్రదానం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. నేత్రదానం ద్వారా వారి జీవితాలు లో వెలుగు నింపిన వారము అవుతామని తెలిపారు. తదుపరి నూతన కార్యవర్గాన్ని ప్రకటించడంతో, అధ్యక్షులుగా గాజుల సురేష్, ఉపాధ్యక్షులుగా టీ. చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శిగా జూజారు రఘు, ఉప కార్యదర్శిగా ప్రభాకర్ రెడ్డి, కోశాధికారిగా ఆదినారాయణ, వీఆర్ఓ గా ఖమ్మం మాధవ తదితర సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నేత్రదాతల కుటుంబ సభ్యులకు సత్కారమును ఆర్డీవో చేతుల మీదుగా చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మధు నాయుడు, వెంకటేష్ ,కేశవరెడ్డి, ఓబులయ్య, ఆక్కులప్ప ,మనోహర్, ధనుంజయ, నాగ వెంకటరమణ, నాగేశం తదితరులు పాల్గొన్నారు.

# రిషి విద్యాలయంలో ఉత్సాహంగా నూతన సంవత్సరం వేడుకలు




**ధర్మవరం జనవరి 1 (మనసులో మాట) :** పట్టణంలోని రిషి విద్యాలయంలో నూతన సంవత్సరం వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందరరేగా విద్యార్థులు నూతన సంవత్సర సంకల్పాలను తెలియజేస్తూ ప్రసంగాలు చేయగా, ఉత్సాహభరితమైన న ృత్య ప్రదర్శనలతో అందరినీ అలరించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఫోటోలతో రూపొందించిన క్యాలెండర్లను పంపిణీ చేశారు. ఈ క్యాలెండర్లు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం మరియు ఆనందాన్ని పెంపొందించాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందరరేగా డీన్ భాస్కర్ సర్ మరియు సీఏఓ రవీంద్ర మాట్లాడుతూ, నూతన సంవత్సరం విద్యార్థులకు జ్ఞానం, క్రమశిక్షణతో పాటు మంచి విలువలు అందించే సంవత్సరంగా ఉండాలని ఆకాంక్షించారు. హెడ్ మాస్టర్ కరణ్ స్వరూప్ సింగ్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి విజయాన్ని సాధించాలని సూచించారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి మరియు ఏఓ రంగా రెడ్డి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలు ఉత్సాహంగా, ఆనందంగా ముగిశాయి.

# టిడిపి ఉపాధ్యక్షురాలు మంజులమ్మకు ఘన సన్మానం



**పలమనేరు జనవరి 1 (మనసులో మాట) :** పలమనేరు నియోజకవర్గం లోని పార్లమెంటరీ జిల్లా ఉపాధ్యక్షు రాలుగా మంజులమ్మను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా కేక్ కట్ చేసి సన్మానించారు. కొలమాసనపల్లి గ్రామంలోని వారి స్వగ ృహం వద్ద ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. సాధారణ కార్యకర్త నుండి జిల్లాస్థాయిలో పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యునికి పేరుపేరునా ఆమె క ృతజ్ఞతలు తెలిపారు. జిల్లాస్థాయిలో పదవి రావడంతో మండల వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి భారీ కేక్ ను కట్ చేసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటరత్నం, సల్వరాజ్, పెద్దబ్బ, సెల్వరాజ్, జగదీష్, డీలర్ రెడ్డప్ప, టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

### రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు( పెన్షనర్లు)

# జనవరి 1నుండి లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

**ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గురు రాజారావు విజ్ఞప్తి**

**పలమనేరు డిసెంబర్ 31( మనసులో మాట):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం లో పని చేసి రిటైర్డ్ అయిన పెన్షనర్ల 2026జనవరి1నుండిమాత్రమే లైఫ్ సర్టిఫికెట్లు నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఖజానా శాఖ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని రిటైర్డ్ ఉద్యోగుల సంఘ అసోసియేట్ అధ్యక్షులు గురు రాజారావు తెలిపారు. స్థానిక పలమనేరు నార్త్ పాఠశాలలో ఆది వారం ఏర్పాటు చేసిన కార్యవర్గసమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులందరు వారు పొందుతున్న పెన్షన్ కొనసాగించాలంటే తాము జీవించినట్లు లైఫ్ సర్టిఫికెట్లు జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా ప్రతి సంవత్సరం జనవరి 1నుండి ఫిబ్రవరి 28 లోగా సమర్పించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు పెన్షనర్ల అందరు సబ్ ట్రెజరీ కార్యాలయాల్లో, అసోసియేషన్ కార్యాలయాల్లో,నెట్ సెంటర్లు, మీ సేవ కేంద్రాల్లో పోస్టాఫీసుల్లోగాని జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా సమర్పించ వచ్చునని తెలిపారు ధ్రువీకరణ ప్రక్రియలో ఆధార్ కార్డు,బ్యాంక్ పాస్ బుక్ బుక్ పిపిఓనంబర్,సిఎఫ్ యంఎస్ నెంబర్, ఓటిపి కోసం మొబైల్, తప్పక తీసుకొని వెళ్ళాలి ఎవ్వరైనా అనారోగ్యం కారణంగా ఖజానా ఆఫీస్ కు రాలేని పక్షంలో ఆఫీసర్ వారికి తెలిపినట్లయితే తగు ఏర్పాట్లు చేస్తారు. ఈకార్యక్రమంలో నాయకులు గౌస్, జ్ఞానాళ్వార్, ఆర్ముగం శెట్టి, గురుసామి నాయుడు, మస్తాన్ నర్సింహులు, అక్బర్ బాషా,మాలతి భద్రమ్మ బాలసుబ్రహ్మణ్యం చెంగులయ్య, పురుషోత్తం, నాగభూషణం, చంద్రశేఖర్, రమేష్ బాబు, వినాయకం, నాగభూషణమ్మ ,జగదీశ్వరయ్య, నిజాం సాహెబ్, స్వామినాథన్, చక్రపాణి శెట్టి, తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి మహోత్సవ వేడుకలు

**- ఆలయ అభివృద్ధి కమిటీ**

**ధర్మవరం జనవరి 1 (మనసులో మాట) ..** పట్టణములోని శ్రీనివాస నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో డిసెంబర్ 28వ తేదీ నుండి 31వ తేదీ వరకు నాలుగు రోజులపాటు అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వైకుంఠ ఏకాదశి తోపాటు ప్రత్యేక వేడుకలు ఆలయ అభివృద్ధి కమిటీ, చెన్నం శెట్టి జగదీశ్వర ప్రసాద్ చెన్నం శెట్టి శ్రీనివాసులు, జింక రాజేంద్రప్రసాద్, చెన్నం శెట్టి రమేష్ కుమార్, భక్తాదులు, దాతుల నడుమ ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 28న కలశపూజ ,రక్షాబంధనం, 29న అమ్మవార్లకు స్వామివార్లకు కుంకుమార్చన, ముప్పయిన ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వారా ప్రవేశం, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. చివరి రోజు బుధవారమున పూరా?హుతి కలస ఉద్వాసన, ప్రత్యేక పూజలు అభిషేకాలు, హోమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ కూడా నిర్వహించడం జరిగిందని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమాలను తిలకించడానికి భక్తాదులు వందల సంఖ్యలో హాజరయ్యారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం



# పబ్బులపై ఈగిల్ టీమ్ దాడులు

## డ్రగ్స్ వాడిన ఐదుగురు డీజేల అరెస్ట్

**హైదరాబాద్, జనవరి 1:** భాగ్యనగరంలో డ్రగ్స్ వినియోగంపై ఈగల్ టీమ్ కఠిన చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో పబ్బులపై నిర్వహించిన ఆకస్మిక సోదాల్లో డ్రగ్స్ వినియోగాన్ని గుర్తించారు. సిటీలోని నాలుగు ప్రముఖ పబ్బుల్లో ఈగల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఐదుగురు డీజేలు డ్రగ్స్ తీసుకొని మ్యూజిక్ ఆపరేట్ చేస్తున్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అధికారుల విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. బఫెలో వైల్డ్ వింగ్స్, షెర్లాక్ ఇల్యూషన్, వేవ్ పబ్‌లలో పనిచేస్తున్న డీజేలు డ్రగ్స్ ప్రభావంలో మ్యూజిక్ నిర్వహిస్తున్నారని అధికారులు నిర్ధారించారు. ఈ ఘటనలో శ్రీధర్, డేవిడ్, తన్వీర్ సింగ్, మణిభూషణం, రవికృష్ణ అనే ఐదుగురు డీజేలను పోలీసులు అరెస్ట్ చేశారు. పబ్బుల్లో యువతను ఆకర్షించే విధంగా డీజేలు డ్రగ్స్ వినియోగిస్తూ మ్యూజిక్ ప్లే చేస్తున్నారని తెలిపారు. పబ్బుల సంస్కృతిలో డ్రగ్స్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భాగ్యనగరంలో డ్రగ్స్ రహిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా తమ సోదాలు కొనసాగుతాయని ఈగల్ అధికారులు స్పష్టం చేశారు. పబ్బుల నిర్వాహకుల పాత్రపై కూడా విచారణ చేపడుతున్నట్లు సమాచారం. ఈ ఘటన నేపథ్యంలో నగరంలోని పబ్‌లపై అధికారులు మరింత నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# సందడిగా లోక్‌భవన్

## గవర్నర్‌కు సీఎం, మంత్రుల న్యూ ఇయర్ విషెష్



**హైదరాబాద్, జనవరి 1:** న్యూ ఇయర్ సందర్భంగా లోక్‌భవన్‌లో వేడుకలు జరిగాయి. గవర్నర్ విష్ణుదేవ్ వర్మను పలువురు కలిసి అభినందనలు తెలిపారు. దీంతో లోక్‌భవన్ సందడిగా మారింది. సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు కలిసి పుష్పగుచ్చం అందించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ,హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ కు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని , ప్రజలకు న్యాయవ్యవస్థ, ప్రభుత్వ ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. పలువురు మంత్రులు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిసి విషెస్ చెప్పారు. మంత్రులు వివేక్ వెంకటస్వామి, సీతక్క, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్ గవర్నర్ కు పుష్ప గుచ్చం ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా పలువురు కాంగ్రెస్, బీజేపీ నేతలు గవర్నర్ కు విషెస్ చెప్పారు.

# రాజకీయ మనుగడ కోసం జలవివాదం

## వరుస ఎన్నికల్లో ఓటమితో తెరపైకి నీటి పంచాయితీ



- ఇరు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు
- బీఆర్ఎస్ హయాంలో నీటి వాటాలు వదులుకున్నారు
- కేసీఆర్, హరీష్ రావుల సంతకాలు బయటపెడతా
- కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతారు
- తెలంగాణ వాటాను మనం వాడుకోలేని దుస్థితికి తెచ్చారు
- అసెంబ్లీలో ఆరోగ్యకరమైన చర్చకు రావాలి
- 'నీళ్లు-నిజాలు' అంశంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్
- మీడియాతో సీఎం రేవంత్ కీలక అంశాలు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 1:** పాలమూరు సహా అనేక విషయాల్లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు జలదోపిడీ అంటూ ఆ పార్టీ నేతలు ఆరోపణలు చేస్తున్నారని సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అండ్ కో తమ ప్రభుత్వంపై కావాలనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమానికి నీళ్లే ప్రధాన కారణమని తెలిపారు.నీటి వాటాలపై చర్చ దృష్ట్యా ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలది సంకుచిత స్వభావమని విమర్శించారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నదీ జలాల అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రజంటేషన్‌కు హాజరై ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై ఏపీ ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి తెస్తున్నామని చెప్పుకొచ్చారు. గతంలో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ నీటి చౌర్యం చేస్తున్న.. తెలంగాణ వాటాను మనం వాడుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషన్ల కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ఆ ప్రాజెక్టును మార్చారని మండిపడ్డారు. తల వదిలేసి తోక దగ్గర నీళ్లు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్ చేశారని విమర్శించారు. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీల ఒప్పందాన్ని కేసీఆర్ చేశారని ఆరోపణలు చేశారు. ఏపీకి 66శాతం నీళ్లు శాశ్వత హక్కు వచ్చేలా కేసీఆర్ సంతకం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ నీటి లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య జలవివాదం సృష్టించి.. తద్వారా లబ్ది పొందాలని భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ప్రధానంగా నీళ్ల హక్కుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. కృష్ణా, గోదావరి జలాలను సక్రమంగా వాడుకుంటే ఎంతో అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచి ఉండేది. నీళ్ల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పీజేఆర్ స్వంత ప్రభుత్వాన్ని నిలదీశారు. గతంలో నీళ్ల విషయంలో ఎన్నో పొరపాట్లు జరిగాయి. ఆ పొరపాట్లను సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి ఏపీకి కృష్ణా జలాల్లో 811 టీఎంసీలు కేటాయించారు. రాష్ట్రం విడిపోయినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు అని చెప్పారు. తెలంగాణకు 299 టీఎంసీలు చాలని అంగీకరిస్తూ పదేళ్ల కాలానికి కేసీఆర్ సంతకం చేశారు. కేసీఆర్ పెట్టిన సంతకం ఏపీకి అడ్వాంటేజ్‌గా మారింది. అప్పుడు ఏపీకి 66శాతం, తెలంగాణకు 34 శాతం జలాలకు ఆయన అంగీకరించారు. తదుపరి బ్రిజేష్ కుమార్ ట్రైబ్యునల్ తీర్పు రాకుండా వాయిదా వేయిస్తున్నారు. నదీపరివాహకం ప్రకారం చూస్తే.. కృష్ణా జలాల్లో తెలంగాణకు 71శాతం రావాలి. నదీ పరివాహకం ప్రకారం జలాలు కావాలని వాదించాల్సి ఉండగా.. కేసీఆర్ అలా అడగలేదు. కృష్ణాలో 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించారని ఇవాళ కేఆర్ఎంబీ అంటోంది. బీఆర్ఎస్ మనుగడ కష్టమని కేసీఆర్ గుర్తించారు.. అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పరాజయం పాలైంది. ఎన్నికల్లో వరుస ఓటములతో భారత రాష్ట్ర సమితి మనుగడ కష్టమవుతోందని కేసీఆర్ గుర్తించారు. మళ్లీ జలవివాదం రేపి, ఇరు రాష్ట్రాల మధ్య వైషమ్యాల సృష్టించి తన పార్టీని బ్రతికించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. దాంట్లో భాగంగా ఒక అబద్దాల సంఘాన్ని ఏర్పాటుచేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపై లేనిపోని అపోహలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. పార్టీని బతికించుకునేందుకు మళ్లీ నీళ్ల సెంటి మెంట్‌ను వాడుకుంటున్నారు. చంద్రబాబు పేరు చెప్పి తెలంగాణలో మళ్లీ పార్టీని బతికించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారు' అని సీఎం విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు కేసీఆర్ ఏడేళ్ల వరకు డీపీఆర్ సమర్పించలేదు. డీపీఆర్ రూపొందించకుండానే రూ.27వేల కోట్లు ఖర్చు చేశారు. డీపీఆర్ రూపొందించలేదు కాబట్టి.. పర్యావరణ అనుమతులు కూడా రాలేదు. అనుమతులు లేని ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని పాలమూరు రంగారెడ్డిపై కేసులు వేశారు. సుప్రీంకోర్టులో కేసులు వేయడంతో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సాగునీటి ప్రాజెక్టు కాదని అఫిడవిట్ వేశారు. తాగునీటి కోసం 7.15 టీఎంసీల సామర్థ్యంతో ప్రాజెక్టు నిర్మిస్తున్నామని కోర్టుకు చెప్పారు. కమీషన్ల కోసం పంపులు, లిఫ్టుల కంపెనీలకు రూ.27వేల కోట్లు చెల్లింపులు చేశారు. ఎత్తిపోతల ప్రాజెక్టుల ద్వారా అయితేనే కమిషన్లు భారీగా వస్తాయని కేసీఆర్ కుట్ర చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకునేలా రూపొందించారు. జూరాల నుంచి అయితేనే లిఫ్టులు ఎక్కువ పెట్టలేమని భావించిన కేసీఆర్ దాన్ని శ్రీశైలానికి మార్చారు. తల దగ్గర నుంచి నీరు తీసుకునేది వదిలేసి తోక దగ్గర నీళ్లు తీసుకునేలా డిజైన్ చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 0.25 టీఎంసీలు మాత్రమే తీసుకునే దుస్థితి ఏర్పడింది. ఏపీ ప్రభుత్వం మాత్రం రోజుకు 13 టీఎంసీలు తరలించేలా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నది. ఏపీలో పనిచేసిన ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా నియమించుకున్నారని ఆరోపిస్తున్నారు. ఆయనకు తెలంగాణలోని ఇరిగేషన్ ప్రాజెక్టులపై పూర్తి అవగాహన ఉన్నది. కేసీఆర్‌కు ఆహ్వానం పలుకుతున్నా.. శాసనసభలో చర్చ చేద్దాం రండి. సభలో మంచి సంప్రదాయాన్ని నెలకొల్పుదాం అని సీఎం అన్నారు. ఇదిలావుంటే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.80 వేల కోట్లు అవసరమని తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టుపై రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినట్లు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చెప్పిందన్నారు. నీటి వాటాలపై అసెంబ్లీలో శుక్రవారం చర్చ జరగనున్న దృష్ట్యా 'నీళ్లు-నిజాలు' అంశంపై ప్రజాప్రతినిధులకు అవగాహన కోసం మంత్రి ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు, ఇతరపథకాలపై ఉత్తమ్ వివరణ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం రూ. 27 వేల కోట్లు ఖర్చు చేసినా ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. ఇప్పుడు ఆ ప్రాజెక్టు పూర్తి చేయడానికి రూ.80 వేల కోట్లకుపైగా కావాలి. రూ.80వేల కోట్ల ప్రాజెక్టుపై రూ.27వేల కోట్లు ఖర్చు చేస్తే 90 శాతం పూర్తయినట్టా? మేం వచ్చాక రూ.7 వేల కోట్లు ఖర్చు చేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి తీయలేదని ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తోందని ఉత్తమ్ మండిపడ్డారు.

# గ్రేటర్ పరిధిలో జిల్లాల విభజన




**హైదరాబాద్, జనవరి 1 :** హైదరాబాద్ మహానగర పాలక సంస్థను పునర్విభజించిన తరహాలోనే గ్రేటర్ పరిధిలో జిల్లాలను మార్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్, పునర్విభజించిన హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల హద్దులు.. జిల్లాల సరిహద్దులు ఒకే విధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా కొన్ని మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉంది. దీనిని బట్టి మరో కొత్త జిల్లా ఏర్పడే అవకాశం ఉంది. కొత్తగా ఏర్పాటైన ఫ్యూచర్‌సిటీ కమిషనరేట్ పరిధికి సమానంగా ఒక కొత్త జిల్లాను ఏర్పాటు చేయనున్నారని తెలిసింది. వీటికి సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ కొద్ది రోజుల్లో విడుదల చేయనున్నట్టు సమాచారం. గ్రేటర్ పరిధిలో కొద్దిరోజుల క్రితం వరకు 3 పోలీస్ కమిషనరేట్లు, మూడు జిల్లాలున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నాలుగు పోలీస్ కమిషనరేట్లుగా మారిన నేపథ్యంలో మూడు జిల్లాల పరిధిని కూడా మార్చాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. హైదరాబాద్, మల్కాజిగిరి జిల్లాల సరిహద్దులను మార్చేందుకు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు వివరాలు సేకరిస్తున్నారని సమాచారం. హైదరాబాద్ జిల్లాలో మార్పులు.. చేర్పులు చోటుచేసుకోనున్నాయి. జిల్లాలో 16 మండలాలున్నాయి. ఇందులో తిరుమలగిరి, మారేడ్‌పల్లి మండలాలను మల్కాజిగిరి జిల్లాలోకి మార్చనున్నారు. అమీర్‌పేట మండలంలోని బేగంపేట ప్రాంతాన్ని కూడా మల్కాజిగిరి జిల్లాలో భాగం చేయనున్నారు. హైదరాబాద్ జిల్లాల సరిహద్దు మండలాలుగా బండ్లగూడ, బహదూర్‌పురలుం డగా... ఇకపై రాజేంద్రనగర్, శంషాబాద్ మండలాలకు విస్తరించనుంది. ఈ మండలాల్లో జీహెచ్‌ఎంసీ పరిధి ఎంత వరకు ఉంటుందో.. అంతవరకు మాత్రమే హైదరాబాద్ జిల్లా పరిధిలోకి రానుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రస్తుతం సైబరాబాద్, మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఉంది. పునర్విభజన అనంతరం మల్కాజిగిరి కమిషనరేట్ పరిధి ఎంతవరకు ఉందో... జిల్లా అంతవరకు విస్తరించనుంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రంగారెడ్డి జిల్లాలోని సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాలు విలీనం కానున్నాయి. మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్(రంగారెడ్డి జిల్లా), కంటోన్మెంట్ (హైదరాబాద్ జిల్లా) శాసనసభ నియోజకవర్గాలు మేడ్చల్ జిల్లా పరిధిలోకి రానున్నాయి. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఉండగా... అది జీహెచ్‌ఎంసీ పరిధి దాటి ఉండడంతో ఈ మండలంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. రంగారెడ్డి జిల్లా పరిధి విస్తృతంగా ఉండడం, జిల్లా పరిధిలో ఐటీ సంస్థలు, పరిశ్రమలు, గేటెడ్ కమ్యూనిటీలుండడంతో అర్బన్, రూరల్ జిల్లాలుగా విభజించనున్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషరేట్ పరిధి మొత్తాన్ని అర్బన్ జిల్లాగా, ఫ్యూచర్‌సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిని రూరల్ జిల్లాగా విభజించనున్నారు. షాద్‌నగర్, శంషాబాద్ రూరల్ మండలం, చేవెళ్ల, ఆమనగల్లు, కేశంపేట, తలకొండపల్లి, మాడ్గుల, యాచారం, మంచాల, కందుకూరు, మహేశ్వరం మండలాలను రూరల్ జిల్లాగా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది.

# చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

## పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు



**హైదరాబాద, జనవరి 1:** ఏపీ, తెలంగాణా రాష్ట్రాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఎన్నడూలేని విధంగా గత నెలరోజుల నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ప్రస్తుతం.. తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దట్టమైన పొంగమంచు కురియడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో నూతన సంవత్సరం రోజు మంచుదుప్పటి పరచుకుంది. దీంతో ఉదయం 9 గంటలు దాటినా సూరీడు దర్శనమివ్వలేదు. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. కోహిర్, సిర్పూర్ ప్రాంతాల్లో నెల రోజులుగా 5 నుంచి 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవు తున్నట్లు అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, జనగాం, మెదక్, రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. నగర శివారు ప్రాంతాల్లోనూ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అక్కడి ప్రాంతాల్లో 8 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక.. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో విపరీతమైన చలి ప్రభావం కనిపిస్తోంది. రాబోయే మూడు రోజుల్లో కోస్తాంధ్ర, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ తీర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని ఐఎండీ అంచనా వేస్తోంది. జనవరి 1 తర్వాత వాతావరణంలో చాలా మార్పులు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం కూడా విపరీతంగా చలి తీవ్రత కనిపిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి చల్లటి పవనాలు వీడయడం వల్లనే ఉష్ణోగ్రతలు తగ్గాయని ఐఎండీ పేర్కొంది.

# భారత్ సార్వభౌమాధికారాన్ని తక్కువ చేసే యత్నం

## చైనా తీరుపై మండిపడ్డ ఎంపీ అసదుద్దీన్



**హైదరాబాద్, జనవరి 1:** భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతలను తొలగించేందుకు తమ దేశం మధ్యవర్తిత్వం వహించిందని చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ పేర్కొనడాన్ని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, లోక్‌సభ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. చైనా చేసిన ఆ వ్యాఖ్యలపై తన సోషల్ మీడియా పోస్టులో స్పందించారు. ఇండోపాక్ ఉద్రిక్తతలను తగ్గించినట్లు చైనా చెప్పడం అవమానకరమని, ఆ వ్యాఖ్యలకు కేంద్ర సర్కారు గట్టి బదులు ఇవ్వాలని అన్నారు. భారతీయ హుందాతనాన్ని, సార్వభౌమత్వాన్ని చైనా తక్కువ చేసి మాట్లాడడం సరికాదు అన్నారు. ఆపరేషన్ సింధూర్ వేళ ఇండోపాక్ మధ్య తీవ్ర సంక్షోభం నెలకొన్నదని, వాణిజ్య బెదిరింపులతో శాంతి నెలకొల్పినట్లు ట్రంప్ చెప్పారని, ఇప్పుడు చైనా మంత్రి కూడా ఇలాంటి ప్రకటన చేయడం భారత్‌ను కించపరచడమే అవుతుందని ఓవైసీ అన్నారు. చైనా వ్యాఖ్యలను భారత్ బలమైన రీతిలో వ్యతిరేకించాలన్నారు. భారత్, పాకిస్థాన్ దేశాలను ఒకే స్థాయిలో పెట్టి, దక్షిణాసియాలో మేటి దేశంగా మార్కులు కొట్టేసేందుకు చైనా ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. చైనా పర్యటనకు వెళ్లిన సమయంలో ప్రధాని మోదీ ఈ విషయాన్నే అంగీకరించారా అని నిలదీశారు. ఇండోపాక్ సమరాన్ని మధ్యవర్తిత్వం ద్వారా ఆపినట్లు చైనా చేసిన వ్యాఖ్యలపై ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం అధికారికంగా ఆ వ్యాఖ్యలను ఖండించాలని, మూడవ దేశం జోక్యం చేసుకోలేదన్న విషయాన్ని చెప్పాలని ఓవైసీ కోరారు.

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

## మెదక్ ఎంపీ రఘునందన్ డిమాండ్



**సిద్దిపేట, జనవరి 1 :** పెండింగ్‌లో ఉన్న సర్పంచుల బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు డిమాండ్ చేశారు. కొత్త సర్పంచులకు నిధులను కేటాయించాలని విన్నవించారు. గురువారం అక్బర్‌పేట, భూంపల్లి మండలంలోని బొప్పాపూర్‌లో ఎంపీ రఘునందన్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఓపెన్ జిమ్, బాలవికాస వాటర్ ఎ÷–లాంట్, సోలార్ స్ట్రీట్ లైట్లను సర్పంచ్ మాధవనేని భాను ప్రసాద్, పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడారు. మహాత్మాగాంధీ కలలు కన్నా గ్రామస్వరాజ్యం సాధించాలని పాలకవర్గానికి సూచించారు. తన పార్లమెంట్ పరిధిలో ఎప్పుడు, ఏ సమస్య వచ్చిన 24 గంటలు తాను అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. వ్యక్తిగత రీత్యా కూడా గ్రామపంచాయతీల ఏర్పాటుకు కృషి చేస్తానని మాటిచ్చారు. బొప్పాపూర్ గ్రామ పంచాయతీ, ఐకేపీ సెంటర్లో లైట్లు, రోడ్ల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటిపై సోలార్‌ను ఏర్పాటు చేసుకుని కరెంట్ ఆదా చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు ఎంపీ రఘునందన్ రావు. మూడున్నరేళ్లలో సోలార్ నుంచి కరెంట్ తయారీ చేసేలా చూడాలని నిర్దేశిరచారు. ఎనగుర్తి నుంచి శిలాజీ నగర్ వరకు డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద 'మన ఊరు – మన బడి' నిధుల్లేవని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సర్పంచులు పనిచేసిన బిల్లులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అమలు చేసే ప్రతి పథకాన్ని ఇక్కడ కూడా అమలు చేసేలా పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు.

# జీఓ 252పై త్వరలో జర్నలిస్టు సంఘాలతో సమావేశం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 1:** జర్నలిస్టులను విభజించి పాలించాలనే ఆలోచనతో అక్రిడిటేషన్లలో కోత విధిస్తూ తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252ను సవరించాలని కోరుతూ పలు జర్నలిస్టు సంఘాల నేతలు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గురువారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించిన అనంతరం, ఆయన జర్నలిస్టు నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జీ.ఓ 252పై ఉన్న అభ్యంతరాలను ప్రభుత్వం గమనిస్తోందని, జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా త్వరలోనే అన్ని జర్నలిస్టు సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందని, అందరి అభిప్రాయాలు తీసుకుని సమగ్రంగా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, కోశాధికారి పి. యోగానంద్, తెలంగాణ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్టుల యూనియన్ (తెంజు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. రమణ కుమార్, రాష్ట్ర సహాయ కార్యదర్శి యార నవీన్ కుమార్, ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బిజిగిరి శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే హైదరాబాద్ నగర్ ప్రధాన కార్యదర్శి సోమేశ్వర్, కోశాధికారి బాపురావు, దెయ్యాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్లు గడిచినా హామీల అమలుపై నిర్లక్ష్యం



- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపాటు
- బీఆర్ఎస్ డైరీని ఆవిష్కరించిన కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 1:** క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రెండు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి వైపు కాదు, తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర డైరీని కెటిఆర్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజలకు, భారతదేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2026 నూతన సంవత్సర సందర్భంగా భావోద్వేగభరిత ప్రసంగం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలి కాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, కేంద్రంతోనూ సమైక్యవాదులతోనూ 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని కేటీఆర్ స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్ల పాటు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కేటీఆర్ కొనియాడారు. జెండాను చేతబట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండాను భూమిలో నిటారుగా పాతి 'ఇది నా జెండా'అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, 'ఆరు గ్యారంటీలు ? 420 హామీలు'పై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కార్యకర్తలను కేటీఆర్ అభినందించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను, ఆడబిడ్డలను ఆయన ప్రత్యేకంగా స్మరించారు. 2026వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ఈ శుభసందర్భంలో ఒకటే విషయం గుర్తుంచుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గెలుపులు, ఓటములు శాశ్వతం కావని, అవి తాత్కాలికమని, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు–ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు. ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చివరగా 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని స్పష్టం చేస్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# మేమూ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తాం

**హైదరాబాద్, జనవరి 1:** నదీ జలాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఉపన్యాసాలు ఇస్తారా అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనుకుంటే బీఅర్ఎస్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సభలో సమాన హక్కులు ఇవ్వాలని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. 'మేము మీ దగ్గర నుంచి ఏమి నేర్చుకోవాలి. చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా' అని అన్నారు. మేడిగడ్డ ఎలా పేల్చామో చెబుతారా. సుంకిశాల ఎలా కూల్చామో చూపిస్తారా. వ్టటెం పంప్ హౌస్ ఎలా ముంచామో వివరిస్తారా. కృష్ణా జలాలపై తెలంగాణ హక్కులన్నింటినీ కేఆర్ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో చెప్పబోతున్నారా. రెండు సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఎకరానికైనా అదనంగా నీళ్లు అందించిందా' అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క చెరువునూ బాగు చేయలేదని, ఒక్క కాలువనూ మరమ్మత్తు చేయలేదని విమర్శించారు.



# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 1:** జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, తన పరిధిలో పరిష్కరించగల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బృందం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సందర్భంగా యూనియన్ రూపొందించిన 2026 మీడియా డైరీని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ, జర్నలిస్టులకు నూతన సంవత్సర కానుకగా సంక్షేమ పథకాలు ప్రకటించాలని ముఖ్యమంత్రిని కోరారు. స్పందించిన ముఖ్యమంత్రి, జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని, అర్హులైన జర్నలిస్టులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, కార్యదర్శులు వి. యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం. వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కిరణ్ కుమార్, అజిత్, చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి, ఉర్దూ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్ మోహియుద్దీన్, వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరీష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం యూనియన్ ప్రతినిధి బృందం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసింది.

# ఎక్సైజ్ శాఖకు న్యూ ఇయర్ కిక్కు

## భారీగా సాగిన మద్యం అమ్మకాలు

## డిసెంబరులో రూ.5,102 కోట్ల మద్యం విక్రయం

**హైదరాబాద్, జనవరి 1:** రాష్ట్రంలో మద్యం అమ్మకాలకు నూతన సంవత్సర జోష్ మరింత కిక్కిచ్చింది. మంగళ, బుధవారాలు రెండు రోజుల్లో ఏకంగా రూ.750 కోట్లకుపైగా మద్యం విక్రయాలు జరిగాయి. డిసెంబరు నెలలో మొత్తమ్మీద రూ.5,102 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. డిసెంబరు నెలకు సంబంధించి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ చరిత్రలో అమ్మకాలు, ఆదాయం ఇదే అత్యధికం కావడం గమనార్హం. అటు.. కొత్త మద్యం వ్యాపారులకు కూడా తొలినెలలోనే కాసుల వర్షం కురిసింది. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు 2024 డిసెంబరులో రూ.3,800 కోట్లు, 2023 డిసెంబరులో రూ.4,297 కోట్లు మాత్రమే. గత ఏడాదితో పోలిస్తే.. ఈసారి రూ.1,300 కోట్లకుపైగా అధికంగా మద్యం విక్రయాలు జరిగాయి. భారీగా మద్యం విక్రయాలు ఉండవచ్చని అంచనా వేసిన ఎక్సైజ్‌శాఖ స్టాక్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. కాగా, రాష్ట్రంలో 2,620 మద్యం దుకాణాలు ఉన్నాయి. కొత్త మద్యం పాలసీ ద్వారా నవంబర్‌లో దుకాణాలను కేటాయించగా.. డిసెంబరు ఒకటో తేదీ నుంచి కొత్త వ్యాపారులు విక్రయాలు ప్రారంభించారు. వారికి డిసెంబరులో స్థానిక సంస్థల ఎన్నికలు రావడం, తర్వాత క్రిస్మస్, ఇప్పుడు నూతన సంవత్సర వేడుకలు కలిసి వచ్చాయి. డిసెంబరు తొలి రెండు వారాల్లో పెళ్లిళ్లు, పర్యాటక ప్రాంతాల్లో ఈవెంట్లతోనూ మద్యం అమ్మకాలు పెరిగాయి. డిసెంబరు 30న ఒక్క రోజే రూ.375 కోట్ల విక్రయాలు నమోదవగా.. 31న సాయంత్రానికే అమ్మకాలు రూ.350 కోట్లు దాటేశాయి.

# తెలంగాణ విద్యా విధానంలో భాగస్వామ్యం చేయాలి

## మంత్రి శ్రీధర్ బాబుకు టి సాట్ సీఈవో వినతి

**హైదరాబాద్, జనవరి 1 :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టబోయే 'నూతన విద్యా విధానం' లో టి-సాట్ నెట్‌వర్క్‌ను భాగస్వామిని చేసే విధంగా చూడాలని ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి కోరారు. మంత్రి శ్రీధర్ బాబును కలిసి 'నూతన విద్యావిధానంలో టి-సాట్ భాగస్వామ్యం' పేరుతో టి-సాట్ రూపొందించిన విధి విధానాల ప్రణాళిక డాక్యుమెంట్ ను సీఈవో అందచేశారు. విద్యా శాఖకు సంబంధించి ప్రాథమిక, ఉన్నత, సాంకేతిక విద్యతో పాటు యూనివర్సిటీ స్థాయిలోనూ టి-సాట్ డిజిటల్ కంటెంట్ అందిస్తోందని సీఈవో వేణుగోపాల్ రెడ్డి మంత్రికి తెలిపారు. విద్యా ఛానళ్ల ప్రసారాల్లో 39 వేల వీడియోలు కలిగి 140 మిలియన్ వ్యూస్ తో దేశంలోనే టి-సాట్ మొదటి స్థానంలో నిలిచి, తెలంగాణలోని సుమారు 80 శాతం చదువరులకు వివిధ రకాల కార్యక్రమాలతో చేరువైందని వివరించారు. ఆధునిక సమాజంలో పూర్తిగా డిజిటల్ మీదే విద్యా వ్యవస్థ ఆదారపడే అవకాశాలున్నందున భవిష్యత్ ను ఆలోచించి టి-సాట్ ప్రత్యేక ప్రణాళికను రూపొందించిందని వేణుగోపాల్ రెడ్డి మంత్రికి వివరించారు. ఇటీవలి కాలంలో 'ఆన్వల్ స్టూడెంట్ కాంపిటేషన్స్-2025' పేరుతో టి-సాట్ నిర్వహించిన పోటీలు గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, అధికార యంత్రాంగాన్ని భాగస్వాములను చేయడమే అందుకు ఉదాహరణ అని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించబోయే నూతన విద్యా విధానంలో టి-సాట్‌ను సైతం భాగస్వామిని చేస్తే డిజిటల్ కంటెంట్ అందించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి టి-సాట్ డిజిటల్ సహకారాన్ని అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఐటి శాఖ పరిధిలో ఉన్న టి-సాట్ నూతన విద్యావిధాన రూపకల్పనలో భాగస్వామిని చేసేలా చూడాలని కోరారు. మంత్రిని కలిసిన సందర్భంగా సీఈవో వేణుగోపాల్ రెడ్డి వెంట టి-సాట్ ఎగ్జుక్యూటీవ్ డైరెక్టర్ ఎండీ సాదిక్ ఉన్నారు.



# సైబరాబాద్ కమిషనరేట్‌లో న్యూ ఇయర్ జోష్

- కేక్ కట్ చేసిన సీపీ డాక్టర్ ఎం. రమేష్
- బేందోబస్తు విజయవంతంపై సిబ్బందికి అభినందనలు




**శేరిలింగంపల్లి - మనసులో మాట:**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కమిషనరేట్‌లోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, జాయింట్ సీపీ (ట్రాఫిక్) డాక్టర్ గజరావు భూపాల్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీపీ రమేష్ మాట్లాడుతూ.. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వర్తించారని కొనియాడారు. ముందస్తు ప్రణాళికతో, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం వల్ల ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని, ఇందుకు కృషి చేసిన సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ఎంత అంకితభావంతో ఉంటారో, వ్యక్తిగత ఆరోగ్యం పట్ల కూడా అంతే శ్రద్ధ వహించాలని సీపీ సూచించారు. కొత్త ఏడాదిలో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, బాలానగర్ డీసీపీ కె. సురేష్ కుమార్, మాదాపూర్ డీసీపీ రితిరాజ్, క్రైమ్ డీసీపీ ముత్యం రెడ్డి, ఎస్బీ డీసీపీ వైవీఎస్ సుధీంద్ర, విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన కర్ణం, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహార్, మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# 'యాక్సిడెంట్ ఫ్రీ' న్యూ ఇయర్

- సైబరాబాద్ పోలీసుల ప్లాన్ సక్సెస్
- ఐటీ కారిడార్‌లో ఫ్రీ షటిల్ సర్వీసులు
- మందుబాబులకు షాక్.. ఒక్క రాత్రే 928 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

**శేరిలింగంపల్లి - మనసులో మాట:**

సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. సైబరాబాద్ పోలీసులు ముందుగానే రూపొందించిన పకడ్బందీ ప్రణాళికలు, నిరంతర నిఘా వెరసి.. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా 'ఇన్సిడెంట్ ఫ్రీ - యాక్సిడెంట్ ఫ్రీ' గా వేడుకలు సజావుగా సాగాయి. డిసెంబర్ 31 రాత్రి సీపీ డాక్టర్ ఎం. రమేష్ తన కార్యాలయం నుంచే నేరుగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ క్షేత్రస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ డాక్టర్ గజరావు భూపాల్, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాల డీసీపీలు రాత్రంతా క్షేత్రస్థాయిలోనే ఉండి బందోబస్తును పర్యవేక్షించారు. మందుబాబులకు చుక్కలు.. 928 కేసులు మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. 55 ప్రత్యేక బృందాలతో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో మొత్తం 928 మందిపై కేసులు నమోదు చేశారు. ద్విచక్ర వాహనాలు - 695, త్రిచక్ర వాహనాలు - 31, ఫోర్ వీలర్స్ - 199, భారీ వాహనాలు ఉ 3, పట్టుబడిన వారిలో 419 మంది రక్తంలో ఆల్కహాల్ మోతాదు 100 ఎమ్జ/100 ఎంశ్రీ దాటగా, 35 మంది వద్ద 300 పాయింట్లు, 5 మంది వద్ద అత్యధికంగా 500 పాయింట్లు దాటినట్లు నమోదైంది. నిందితుల డ్రైవింగ్ లైసెన్సులను స్వాధీనం చేసుకుని, మోటారు వాహనాల చట్టంఉ 1988లోని సెక్షన్ 19 ప్రకారం సస్పెన్షన్ నిమిత్తం ఆర్టీఏలకు పంపనున్నారు. మియాపూర్, ఆర్‌సీ పురం, రాయదుర్గం, గచ్చిబౌలి, కుకట్‌పల్లి, మేడ్చల్, నార్సింగి, రాజేంద్రనగర్, కేపీహెచ్‌బీ స్టేషన్ల పరిధిలో ఎక్కువ కేసులు నమోదయ్యాయి. సత్ఫలితాలిచ్చిన 'ఫ్రీ షటిల్' సర్వీసులు వాహనాల రద్దీని తగ్గించేందుకు 'సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్' ఆధ్వర్యంలో పోలీసులు ఉచిత షటిల్ బస్ సేవలను ఏర్పాటు చేశారు. వేడుకల ప్రాంతాల నుంచి సమీప మెట్రో స్టేషన్లు, క్యాబ్ పికప్ పాయింట్లకు ఈ బస్సులు నడపడంతో రాత్రి 2 గంటల వరకు ట్రాఫిక్ చిక్కులు లేకుండా సాగింది. మద్యం సేవించి వాహనాలు నడపడంపై తమది "జీరో టాలరెన్స్" విధానమని, ఈ స్పెషల్ డ్రైవ్ ఏడాది పొడవునా కొనసాగుతుందని పోలీసులు స్పష్టం చేశారు.

# ధర్మపురిలో దర్గా కూల్చివేత.. తీవ్ర ఉద్రిక్తత

## కరెంట్ స్తంభాల పనుల పేరిట హసన్ షావలి దర్గా, సమాధుల ధ్వంసం

## భగ్గుమన్న ముస్లింలు.. పునరుద్ధరిస్తామని విద్యుత్ శాఖ అధికారుల లిఖితపూర్వక హామీ

**ధర్మపురి - మనసులో మాట:**

ధర్మపురి మండలంలోని కమలాపూర్ రోడ్డు వద్ద గల ముస్లింల శ్మశాన వాటిక (ఖబరస్తాన్)లో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యపు చర్య గురువారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా, వక్స్ బోర్డు లేదా మసీదు కమిటీ అనుమతి లేకుండా పురాతన చరిత్ర కలిగిన 'హసన్ షావలి దర్గా'ను మరియు అక్కడ ఉన్న గోరీలను అధికారులు జేసీబీలతో కూల్చివేశారు.



### అసలేం జరిగింది?

విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో హైటెన్షన్ వైర్లు, స్తంభాల ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం నాడు విద్యుత్ సిబ్బంది ఖబరస్తాన్‌లోని చెట్లను జేసీబీతో వేర్లతో సహా పీకేయడమే కాకుండా, పవిత్రమైన దర్గాను, సమాధులను ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ముస్లిం మైనారిటీలు గురువారం ఘటనా స్థలికి చేరుకుని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారీ ధర్నా నిర్వహించారు.

### పోలీసుల చొరవ.. అధికారుల హామీ

పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ధర్మపురి ఎస్సై మహేష్, కానిస్టేబుళ్లు అక్కడికి చేరుకుని ఆందోళనకారులను సముదాయించారు. ఈ ఘటనపై విచారణ జరపగా.. విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ నరేందర్ తన సమక్షంలోనే ఈ పనులు జరిగినట్లు అంగీకరించారు. దీంతో మైనారిటీలు సదరు అధికారిని సస్పెండ్ చేయాలని, దర్గాను వెంటనే పునర్నిర్మించాలని డిమాండ్ చేశారు. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు జోక్యం చేసుకుని విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. దర్గాను పునరుద్ధరిస్తామని లైన్ ఇన్స్పెక్టర్ నరేందర్ మరియు ఇతర విద్యుత్ శాఖ అధికారులు ఆందోళనకారులకు 'లిఖితపూర్వక ఒప్పంద పత్రం' రాసిచ్చారు. దీంతో మైనారిటీలు ఆందోళన విరమించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) నాయకులు యూనుస్, శ్రీకాంత్ రెడ్డి, అయో రాజేష్, కాంగ్రెస్ నాయకులు రాజు, దినేష్, ముస్లిం మైనారిటీ నాయకులు ఆసిఫ్, రౌఫ్, ఇసాక్, జాంగిర్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బాధితులకు జగ్గారెడ్డి ఆపన్నహస్తం

## ఐదుగురికి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం

## గుట్కా, సిగరెట్లపై టీపీసీసీ నేత ఆగ్రహం

## దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచన



**శేరిలింగంపల్లి - మనసులో మాట:** సంగారెడ్డి నియోజకవర్గంలో క్యాన్సర్ బాధితులకు టీపీసీసీ సీనియర్ నాయకుడు జగ్గారెడ్డి తన ఉదారతను చాటుకుంటున్నారు. నిరుపేదలకు అండగా నిలుస్తూ మరోసారి భారీ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. క్యాన్సర్ మహమ్మారితో పోరాడుతున్న ఐదుగురు బాధితులకు ఒక్కొక్కరికి రూ. 2 లక్షల చొప్పున (మొత్తం రూ. 10 లక్షలు) తక్షణ ఆర్థిక సహాయాన్ని జగ్గారెడ్డి అందజేశారు. గతంలోనూ ఆయన ఎంతో మందికి వైద్య ఖర్చుల కోసం లక్షల రూపాయలు సాయం చేసిన విషయం తెలిసిందే. సహాయం అందించే క్రమంలో.. గుట్కా అలవాటు కారణంగా క్యాన్సర్ బారిన పడిన ఓ బాధితుడిని చూసి జగ్గారెడ్డి చలించిపోయారు. బాధితుడిపై కాస్త ఆగ్రహం వ్యక్తం చేస్తూనే, "గుట్కా, సిగరెట్, మద్యం వంటి దురలవాట్ల వల్ల క్యాన్సర్ బారిన పడి, మీపై ఆధారపడిన భార్యాపిల్లలకు, కుటుంబాలకు అన్యాయం చేయొద్దు" అని హితవు పలికారు. క్యాన్సర్ రావడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ, మన చేతులారా చేసుకునే వ్యసనాల వల్ల జబ్బు కొనితెచ్చుకోవద్దని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. యువత, ప్రజలు దురలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యంగా జీవించాలని జగ్గారెడ్డి కోరారు.

# గోవిందుపల్లి మున్నూరు కాపు అధ్యక్షుడిగా గుర్రం గంగాధర్

## ఉపాధ్యక్షులుగా సమిండ్ల వెంకటేష్

## ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం

## సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడి





**గొల్లపెల్లి - మనసులో మాట:**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం గోవిందుపల్లి గ్రామంలో గురువారం మున్నూరు కాపు సంఘం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మున్నూరు కాపు సంఘం నూతన గ్రామ అధ్యక్షుడిగా గుర్రం గంగాధర్, ఉపాధ్యక్షులుగా సమిండ్ల వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు గుర్రం గంగాధర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కుల బాంధవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో సంఘాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని, కులస్తులకు ఎలాంటి సమస్య వచ్చినా సమన్వయంతో పరిష్కరించుకుంటానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కోట అశోక్, మాజీ ఉప సర్పంచ్ కోట మహేష్, మున్నూరు కాపు సంఘం ముఖ్య నాయకులు, సభ్యులు జంగిలి సురేష్ కుమార్, కోట శేఖర్, బద్రి శ్యామ్, సమిండ్ల సత్యం, కరవత్తుల చిన్న భూమయ్య, కోట ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ స్టేషన్‌లో పార్కింగ్ ఆంక్షలు

## ప్లాట్‌ఫామ్-1 వైపు 'నో పార్కింగ్'

## స్టేషన్ పునరాభివృద్ధి పనుల నేపథ్యంలో కీలక నిర్ణయం




**సికింద్రాబాద్, జనవరి 1:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ మరియు పునరాభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్న నేపథ్యంలో రైల్వే అధికారులు వాహనదారులకు, ప్రయాణికులకు కీలక సూచనలు చేశారు. స్టేషన్ వద్ద జరుగుతున్న నిర్మాణ పనుల దృష్ట్యా ప్లాట్‌ఫామ్ నంబర్ 1 (మెయిన్ ఎంట్రన్స్) వైపు ఉన్న పార్కింగ్ సౌకర్యాన్ని తక్షణమే తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. కేవలం పిక్ అండ్ డ్రాప్ మాత్రమే.. ప్లాట్‌ఫామ్ నంబర్ 1 వైపు కేవలం ప్రయాణికులను దింపడానికి, ఎక్కించుకోవడానికి మాత్రమే తక్కువ సమయం పాటు వాహనాలను అనుమతిస్తామని స్పష్టం చేశారు. ఎక్కువ సేపు వాహనాలు నిలిపి ఉంచడానికి ఇక్కడ అనుమతి ఉండదని తెలిపారు. వాహనాలను పార్క్ చేయాలనుకునే వారు, రైలు ఎక్కడానికి లేదా దిగడానికి వచ్చే ప్రయాణికులు.. భోయిగూడ వైపు ఉన్న ప్లాట్‌ఫామ్ నంబర్ 10 వైపు వెళ్లాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. అక్కడ వాహనాల పార్కింగ్ కోసం తగినంత స్థలం కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రత, స్టేషన్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేశామని, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా స్టేషన్ ఆవరణలో స్పష్టమైన దిశానిర్దేశక బోర్డులు అనౌన్స్‌మెంట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ తాత్కాలిక అసౌకర్యాన్ని గమనించి రైల్వే శాఖకు సహకరించాలని అధికారులు కోరారు.

# తొమ్మిదేళ్లుగా 'ఉప సర్పంచ్' అన్నదానం

**చిన్నశంకరంపేట సాయి ఆలయంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు**



**చిన్నశంకరంపేట, మనసులో మాట:**

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని శిరిడి సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఉపసర్పంచ్ ఏమ భానుప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ నూతన సర్పంచ్ కంచర్ల చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వార్డు సభ్యులు, పుర ప్రముఖులతో కలిసి వారు బాబా వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలుగా ప్రతి గురువారం ఆలయ ఆవరణలో సాయిబాబా కమిటీ ఆధ్వర్యంలో నిరంతరాయంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. దైవ కార్యాల్లో, సేవా కార్యక్రమాల్లో కమిటీ సభ్యులు చూపిస్తున్న చొరవను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జాల శ్యామ్, కమిటీ సభ్యులు అనిత, వెంకన్న, బుచ్చమ్మ, భారతి, ప్రమీల, కోలుకురి సత్యనారాయణరెడ్డి, వార్డు సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# 'మల్లికార్జున' క్యాలెండర్ ఆవిష్కరణ

**మల్లన్నపేటలో ఘనంగా కార్యక్రమం**

**పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్**



**గొల్లపల్లి - మనసులో మాట:**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలోని స్థానిక మల్లికార్జున స్వామి ఆలయం వేదికగా నూతన సంవత్సర కానుకగా 'మల్లికార్జున రియల్ ఎస్టేట్' వారి 2026 కాలెండర్‌ను ఆవిష్కరించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భీమా సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై, కాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ముత్యాల స్వామి, మాజీ ఉప సర్పంచ్ బేర కిషోర్, గుర్రం చందన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడుకల గంగన్న, శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కష్టాలకు చెక్

**పది నిమిషాల్లోనే లిబర్టీకి**

**నేడే చిక్కడపల్లి - లిబర్టీ లింక్ బ్రిడ్జి ప్రారంభం**

**కొత్త ఏడాదిలో నగరానికి తొలి కానుక..**

**ప్రారంభించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్**



**హైదరాబాద్, జనవరి 1:** హైదరాబాద్ నగరవాసులకు, ముఖ్యంగా చిక్కడపల్లి, అశోక్ నగర్ వాసులకు ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం లభించనుంది. కొత్త ఏడాది లో నగరానికి తొలి కానుకగా చిక్కడపల్లి ఉ లిబర్టీ లింక్ బ్రిడ్జి నేడు (శుక్రవారం) అందుబాటులోకి రానుంది. అశోక్ నగర్ నుంచి దోమలగూడ హుస్సేన్ సాగర్ నాలాపై నిర్మించిన ఈ లింక్ బ్రిడ్జిని హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్, డిప్యూటీ మేయర్‌లతో కలిసి నేడు ప్రారంభించనున్నారు. రూ. 6 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ బ్రిడ్జి చిక్కడపల్లి నుంచి అశోక్ నగర్, దోమలగూడ మీదుగా లిబర్టీలోని జీహెచ్ఎంసీ ఆఫీస్ వరకు కనెక్టివిటీని పెంచుతుంది. సుమారు 2 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఈ మార్గంలో సిగ్నల్స్ లేకపోవడం విశేషం. దీనివల్ల వాహనదారులు కేవలం 10 నిమిషాల్లోనే చిక్కడపల్లి నుంచి లిబర్టీకి చేరుకోవచ్చని అధికారులు తెలిపారు. చిక్కడపల్లి సుధా హోటల్, త్యాగరాయ గానసభ, నగర కేంద్ర గ్రంథాలయం, అశోక్ నగర్ మీదుగా వచ్చే వారు.. ఈ కొత్త బ్రిడ్జి ద్వారా దోమలగూడ సూరజ్ గర్ కాలనీ, గగన్ మహల్ మీదుగా నేరుగా లిబర్టీకి వెళ్లవచ్చు. ప్రాజెక్టు వ్యయం: రూ. 6 కోట్లు (2023లో పనులు ప్రారంభం), ప్రధాన బ్రిడ్జి: 48 మీటర్ల పొడవు, దోమలగూడ వైపు 38 మీటర్లు, అశోక్ నగర్ వైపు 22 మీటర్లు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో పరిసర ప్రాంతవాసులకు ప్రయాణం సులభతరం అవుతుందని జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఏఈ ప్రశాంత్ తెలిపారు.

# అక్షరం ముక్క రాదు.. కానీ అభివృద్ధి పాఠం తెలుసు!

**విద్యావంతుడిని ఓడించి.. వార్డును సుందరంగా తీర్చిదిద్దుతున్న నిరక్షరాస్యుడు**

**స్వయంగా పారిశుద్ధ్య పనులు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న జంగరాయి వార్డు సభ్యుడు కిష్టయ్య**



**చిన్నశంకరంపేట - మనసులో మాట:**

చదువు సంస్కారాన్ని నేర్పిస్తే.. సేవాగుణం మనిషిని నాయకుడిని చేస్తుంది. అక్షరం ముక్క రాకపోయినా, తనను నమ్మి గెలిపించిన ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తూ.. చదువుకున్న నాయకులకు సైతం ఆదర్శంగా నిలుస్తున్నారు మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం జంగరాయి గ్రామ పంచాయతీ 2వ వార్డు సభ్యుడు కమ్మరి చిన్నకిష్టయ్య.

**విద్యావంతుడిపై విజయం**

పుట్టిన ఊరికి సేవ చేయాలనే బలమైన సంకల్పంతో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిన్నకిష్టయ్య 2వ వార్డు నుంచి పోటీ చేశారు. ఆయన ప్రత్యర్థి విద్యావంతుడైనప్పటికీ, వార్డు ప్రజలు మాత్రం నిరక్షరాస్యుడైన కిష్టయ్య మంచితనాన్ని, సేవాభావాన్ని నమ్మి పట్టం కట్టారు. ఆ నమ్మకాన్ని ఆయన ఇప్పుడు అక్షరాలా నిజం చేస్తున్నారు.

**స్వయంగా రంగంలోకి..**

పదవి వచ్చింది కదా అని దర్జాగా తిరగకుండా.. కిష్టయ్య ఒక సామాన్య కూలీలా మారిపోయారు. తన వార్డును సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వార్డులో ఎక్కడ గడ్డిపరక కనిపించినా తానే స్వయంగా తొలగిస్తున్నారు. పొద్దున నుంచి సాయంత్రం వరకు వార్డులోనే ఉంటూ పారిశుద్ధ్య పనులు చేపడుతున్నారు.

**ప్రజలకు అవగాహన..**

కేవలం శుభ్రం చేయడమే కాకుండా.. రోడ్లపై చెత్త వేయొద్దని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అక్షర జ్ఞానం లేకపోయినా, అభివృద్ధిలో మాత్రం తాను ఎవరికీ తీసిపోనని నిరూపిస్తున్న కమ్మరి చిన్నకిష్టయ్య పనితీరును చూసి మండలంలోని ఇతర ప్రజాప్రతినిధులు సైతం ఆశ్చర్యపోతున్నారు. నిజమైన ప్రజా సేవకుడంటే ఇతనేనని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

# భీమ్ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి



**బెజ్జూర్:** ఆదివాసిలు కొమరంభీమ్ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. గురువారం మండలంలోని అందుగులగూడ గ్రామంలో కొమురంభీమ్ విగ్రహ ఏర్పాటుకు నూతన సర్పంచులు, ఆదివాసి నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల సాధన కోసం జల్ జంగల్ జమీన్ నినాదంతో గర్జించిన వీరుడు కొమురంభీమ్ అని గుర్తు చేశారు. ఆయన పోరాట ఫలితమే ప్రభుత్వాలు ఆదివాసీలకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు. నేటి తరానికి కొమరంభీమ్ ఉద్యమ చరిత్రను చెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కొమరం లక్ష్మీ హనుమంతు, గావిడే స్నేహ, ఏనుక శ్రీహరి, సోయం చిన్నయ్య, తొర్రెం బానాయ్య, బండి సోనీ, సడమేక సాయికిరణ్, తొర్రెం చంద్రకళ శ్రీనివాస్, నాయకులు సిడం సకారాం, ఇంజనీ రాజరామ్, ఆదివాసి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే జిల్లా అభివృద్ధి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల:** జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆయా శాఖల అధికారులు కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి నూతన శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, జిల్లా పౌర సంబంధాల అధికారి మాదంశెట్టి కృష్ణమూర్తి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, వివిధ విభాగాల అధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# ఎమ్మెల్యేకు శుభాకాంక్షల వెల్లువ

**ఉట్నూర్:** ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను దంతనపల్లి ఉప సర్పంచ్ మొహమ్మద్ ముబీన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసండ్ల ప్రభాకర్ లు మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు.

# బీఆర్ఎస్‌తోనే అందరికీ మేలు

**సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

**బెజ్జూర్:** బీఆర్ఎస్‌తోనే అన్నివర్గాలకు మేలు జరుగుతుందని సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. గురువారం మండలంలోని సలుగుపల్లి గ్రామంలో వివిధ పార్టీల నుంచి పలువురు నాయకులు బీఆర్ఎస్ లో చేరారు. వారికి కండువా కప్పి సాధనంగా పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ హయాంలోనే ప్రజలందరు సంతోషంగా ఉన్నారని, ప్రజాపాలన పేరుతో ఏర్పడ్డ ఈ ప్రభుత్వం రెండు సంవత్సరాలు దాటినా తెలంగాణ సమాజానికి ఒరిగిందేమీ లేదన్నారు. ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిరోజు ప్రజలను మోసం చేస్తుందన్నారు. కొత్తగా చెప్పిన పథకాలు దేవుడెరుగు కానీ గత ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు అందించడం లేదని ఎద్దేవా చేశారు. సరైన సమయానికి రైతుబంధు అందించడం లేదని, కళ్యాణలక్ష్మి రావడం లేదని, కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బంధు పథకాలన్నీ కాంగ్రెస్ బంద్ చేసిందన్నారు.



అందుకే గ్రామీణ ప్రాంతాల్లో మార్పు మొదలైందని, కాంగ్రెస్ పాలనను ప్రజలు అసహించుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో సిర్పూర్ నియోజకవర్గంలో అత్యధిక స్థానాలు గెలవడమే దీనికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సలుగుపల్లి సర్పంచ్ ఏనుక శ్రీహరి, మండలంలోని సర్పంచులు సోయం చిన్నయ్య, తొర్రెం బానాయ్య, బండి సోనీ, సడమేక సాయికిరణ్, తొర్రెం చంద్రకళ శ్రీనివాస్, ఉప సర్పంచ్‌లు, మండల నాయకులు బషారత్ ఖాన్ సిడం సకారాం, ఇంజనీ రాజరామ్, తెలంగాణ జావిద్, పుల్లూరి సతీష్, అమీరుద్దీన్, జాహిద్ హుస్సేన్, తంగడిపల్లి మహేష్, నరేందర్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- సాయి నామస్మరణతో మార్మోగిన సిద్ధిపేట
- పోటెత్తిన భక్తులు
- జనవరి 21 నుంచి ఆలయ 29వ వార్షికోత్సవాలు



**(మనసులో మాట - సిద్దిపేట ప్రతినిధి):**
నూతన సంవత్సరం సందరరేగా సిద్దిపేటలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. గురువారం ఉదయం నుంచే భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. 2026 ఆగమనంతో తమ కుటుంబాలకు అంతా మంచే జరగాలని కోరుతూ భక్తులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. "ఓం సాయి రామ్" అంటూ భక్తులు చేసిన నామస్మరణతో ఆలయ ప్రాంగణం భక్తిభావంతో నిండిపోయింది. నూతన సంవత్సరం పురస్కరించుకొని ఆలయాన్ని రంగురంగుల పుష్పాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం కోసం క్యూలైన్లలో పంపి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.



### జనవరి 21 నుంచి వార్షికోత్సవ శోభ

ఇదే వేదికగా శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ 29వ వార్షికోత్సవ మహోత్సవాల వివరాలను ఆలయ ట్రస్ట్ ప్రకటించింది. ఈ నెల (జనవరి) 21వ తేదీ బుధవారం నుంచి 23వ తేదీ (వసంత పంచమి) వరకు మూడు రోజుల పాటు వార్షికోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు స్వామివారికి విశేష అలంకరణలతో పాటు దీక్షా కార్యక్రమాలు, గణపతి హోమం, అన్నదానం, మరియు రథోత్సవం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. ఈ పవిత్రోత్సవాల్లో సాయి భక్తులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కార్యవర్గం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ట్రస్ట్ వర్గాలు వెల్లడించాయి. వార్షికోత్సవ ఏర్పాట్లను ఆలయ చైర్మన్ కొండ కృష్ణమూర్తి, అధ్యక్షులు గద్య శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గాడిపల్లి తిరుపతిరెడ్డి, కార్యదర్శి తడకమల్ల నరసయ్య, సహాయ కార్యదర్శి వడిదల ప్రభాకర్ రావు, కోశాధికారి నల్ల శివానందం తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

# జన్నారంలో పోలీసుల పటిష్ట నిఘా

'డ్రంక్ అండ్ డ్రైవ్'తో కళ్లెం

## న్యూ ఇయర్ వేడుకల వేళ ఎస్సై అనూష ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు

**ఆదిలాబాద్ - మనసులో మాట:**
నూతన సంవత్సర వేడుకల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జన్నారం మండల పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి ఎస్సై గొల్లపల్లి అనూష ఆధ్వర్యంలో మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. సంబరాల పేరుతో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై, మితిమీరిన వేగంతో వెళ్లే వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్య కూడళ్లలో జల్లెడ మండలంలోని ప్రధాన ప్రాంతాలైన బస్టాండ్ ఆవరణ, అంబేద్కర్ చౌరస్తా, ధర్మారం చౌరస్తా వంటి రద్దీ ప్రదేశాలలో పోలీసులు 'డ్రంక్ అండ్ డ్రైవ్' టెస్టులు నిర్వహించారు. యువత ఉత్సాహం అతిగా మారి ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదనే ఉద్దేశంతో ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేశారు. అర్ధరాత్రి దాటే వరకు ఎస్సై అనూష తన సిబ్బందితో కలిసి రోడ్లపైనే ఉండి పరిస్థితిని పర్యవేక్షించారు.



ఎస్సై అనూష ఈ సందరరేగా ఎస్సై గొల్లపల్లి అనూష మాట్లాడుతూ.. "ప్రజల భద్రతే మా ప్రధమ కర్తవ్యం. వేడుకల పేరుతో రోడ్లపై న్యూసెన్స్ చేసినా, మద్యం సేవించి వాహనాలు నడిపి ఇతరుల ప్రాణాలకు ముప్పు తెచ్చినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి అక్కడికక్కడే కౌన్సెలింగ్ ఇచ్చారు. పోలీసుల ముందస్తు చర్యలు, కఠిన నిఘా కారణంగా వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. శాంతిభద్రతల పరిరక్షణలో ఈ చొరవను మండల ప్రజలు అభినందించారు.

# శనివారం 'శివ ముక్కోటి'

వీరభద్రుడికి విశేష పూజలు

పౌర్ణమి, ఆరుద్ర నక్షత్రం కలయికతో అద్భుత యోగం..

ఉదయం సామూహిక అభిషేకాలు.. భక్తులకు గర్భాలయ ప్రవేశం



**మనసులో మాట - సంగారెడ్డి:**
సంగారెడ్డి పట్టణం కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో ఈ నెల 3వ తేదీ (శనివారం) అత్యంత వైభవంగా 'శివ ముక్కోటి' వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రకటించింది. పౌర్ణమి మరియు పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన ఆరుద్ర నక్షత్రం ఒకే రోజు (శనివారం) రావడం అరుదైన విశేషమని, దీనినే 'శివ ముక్కోటి'గా వ్యవహరిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ పవిత్ర దినం విశిష్టతను ఆలయ పండితులు వివరిస్తూ.. శివ ముక్కోటి రోజున ఒక్కసారి శివాభిషేకం చేసినా, ఒక్కసారి 'ఓం నమఃశివాయ' మంత్రాన్ని జపించినా, శివ దర్శనం చేసుకున్నా భక్తులకు మూడు కోట్ల రెట్ల పుణ్యఫలం లభిస్తుందని పేర్కొన్నారు. ఆలయంలో దీపారాధన చేసి స్వామిని అభిషేకిస్తే సమస్త గ్రహ దోషాలు తొలగిపోతాయని శాస్త్ర వచనం. ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు భక్తులచే సామూహిక అభిషేకాలు నిర్వహించనున్నారు. భక్తులు తమ చేతుల మీదుగా స్వామివారిని అభిషేకించుకునేందుకు వీలుగా గర్భాలయ దర్శనం ఏర్పాటు చేశారు. ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.



## ఏడాదిలో రెండే సెలవులు..
# ఆదర్శ టీచర్‌కు సన్మానం

జేపీ తండా పాఠశాలలో శోభారాణికి ఘన సత్కారం

**మనసులో మాట- సిద్దిపేట ప్రతినిధి:** వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తూ, 2025 ఏడాది మొత్తంలో కేవలం రెండే రెండు సెలవులు వినియోగించుకున్న జే.పీ తండా ప్రాథమిక పాఠశాల టీచర్ శోభారాణిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో.. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఆమె చూపిస్తున్న నిబద్ధతను గుర్తించిన తల్లిదండ్రులు శాలువాతో సత్కరించారు. శోభారాణి సేవలు తోటి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆదర్శమని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు.



## కానిస్టేబుల్ కుటుంబంపై దాడి..
# ఏడుగురు రిమాండ్

**మనసులో మాట: - సిద్దిపేట ప్రతినిధి:** న్యూ ఇయర్ వేడుకల పేరిట న్యూసెన్స్ చేస్తున్న ఆకతాయిలను ప్రశ్నించినందుకు.. ఏఆర్ కానిస్టేబుల్ కుటుంబంపై మూకదాడి జరిగిన ఘటన సిద్దిపేట వివేకానంద కాలనీలో చోటుచేసుకుంది. జనవరి 1వ తేదీ తెల్లవారుజామున సుమారు 1.15 గంటల సమయంలో.. కాలనీలో అసభ్య పదజాలంతో గొడవ చేస్తున్న నిఖిలేశ్వర్ బృందాన్ని కానిస్టేబుల్ కె. రజనీకాంత్ ప్రశ్నించారు. దీంతో ఆగ్రహించిన సుమారు 15 మంది దుండగులు రజనీకాంత్ ఇంట్లోకి చొరబడి రాళ్లు, కర్రలతో దాడి చేశారు. అడ్డువచ్చిన కానిస్టేబుల్ తల్లిదండ్రులు నర్సింలు, ఎల్లవ్వ, అత్తమ్మ పద్మలను కూడా విచక్షణారహితంగా కొట్టడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు సిద్దిపేట టూటౌన్ పోలీసులు వెంటనే స్పందించారు. దాడికి పాల్పడిన నిఖిలేశ్వర్, మహేశ్, తరుణ్, రాజశేఖర్, కార్తీక్, నితీష్ గౌడ్, రాకేష్ అనే ఏడుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మిగిలిన వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# రావి ఆకుపై 2026

బాలకిషన్ 'ఆకు'పచ్చని సందేశం!

పర్యావరణాన్ని ప్రేమించండి.. ప్రకృతిని ఆరాధించండి

బిచ్కుంద యువకుడి వినూత్న చిత్రకళ.. స్థానికుల ప్రశంసలు




**జుక్కల్, మనసులో మాట:** కొత్త సంవత్సరం వచ్చిందంటే శుభాకాంక్షలు చెప్పడానికి ఒక్కొక్కరు ఒక్కో మార్గాన్ని ఎంచుకుంటారు. కానీ కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలానికి చెందిన యువ కళాకారుడు బాస బాలకిషన్ మాత్రం తనదైన శైలిలో ప్రకృతితో మమేకమై 2026కు స్వాగతం పలికారు. పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఆయన ప్రదర్శించిన వినూత్న చిత్రకళ అందరినీ ఆకట్టుకుంటోంది. పవిత్రమైన రావి ఆకుపై బాలకిషన్ తన కుంచెతో అద్భుతాన్ని ఆవిష్కరించారు. ఆకుపై అందమైన రంగులతో "హ్యాపీ న్యూ ఇయర్ 2026" అని రాస్తూ, ప్రకృతిని ఆరాధించాలని, పర్యావరణాన్ని కాపాడాలని ఈ చిత్రం ద్వారా సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా బాలకిషన్ మాట్లాడుతూ.. పర్యావరణం బాగుంటేనే మానవ మనుగడ సాధ్యమని, అందుకే ఈ ఏడాది ప్రకృతిని కాపాడుకుందామనే సందేశంతో ఈ చిత్రాన్ని గీసినట్లు తెలిపారు. గతంలో కూడా బాలకిషన్ అనేక అద్భుత కళాఖండాలను సృష్టించి ప్రశంసలు అందుకున్నారు. తాజా చిత్రంతో మరోసారి ఆయన స్థానికుల నుంచి, కళా ప్రియుల నుంచి అభినందనలు అందుకుంటున్నారు.

# సంక్షేమ పథకాలు పేదలకు చేరాలి

టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల రెడ్డి -టీఎన్జీవో నేతల మర్యాదపూర్వక భేటీ



**మనసులో మాట- సంగారెడ్డి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల రెడ్డి సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం సంగారెడ్డిలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు జావిద్ అలీ, జిల్లా కార్యదర్శి రవి తదితరులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ సమస్యలను చైర్‌పర్సన్ దృష్టికి తీసుకురాగా.. వాటిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.

# మంత్రి వివేక్ వెంకటస్వామిని కలిసిన పూజల హరికృష్ణ

హైదరాబాద్‌లో మర్యాదపూర్వక భేటీపూల మొక్క అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు

పాల్గొన్న మంచిర్యాల డీసీసీ చీఫ్



**మనసులో మాట- సిద్దిపేట ప్రతినిధి:** హైదరాబాద్‌లో ఉమ్మడి మెదక్, సిద్దిపేట జిల్లాల ఇన్చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా గురువారం మంత్రిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కార్మికుల సంక్షేమం కోసం మంత్రి వివేక్ చేపడుతున్న కార్యక్రమాలు మరింత విజయవంతం కావాలని హరికృష్ణ ఆకాంక్షించారు. దీనిపై స్పందించిన మంత్రి వివేక్.. పార్టీ బలోపేతం కోసం నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల రఘునాథ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భీమా కోరేగావ్ విజయ్ దివస్



**సిర్పూర్(టి):** మండలంలోని బస్టాండ్ చౌరస్తాలో గురువారం భీమా కోరేగావ్ విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. బౌద్ధ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భీమా కోరేగావ్ లో 1818 జనవరి 1న జరిగిన యుద్ధంలో వీరమరణం పొంది అమరులైన మహార్ సైనికుల ధైర్య సాహసాలను గుర్తుచేస్తూ స్థూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం బౌద్ధ ఉత్సవ కమిటీ నాయకులు మాట్లాడుతూ కుల వ్యవస్థ దుర్మార్గపు అణచివేత, వివక్ష, అంటరాని తనం నుంచి విముక్తి పొందడానికి మహార్ పీడిత కులానికి చెందిన 500 మంది సైనికులు 1818 జనవరి ఒకటవ తేదీన బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ తరపున పీష్వా సైన్యంతో భీమానది ఒడ్డున వీరోచితంగా పోరాడి విజయం సాధించారని పేర్కొన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతి సంవత్సరం జనవరి ఒకటో తేదీన బీమా కోరేగావ్ స్థూపాన్ని సందర్శించి నివాళులర్పించే వారని గుర్తు చేశారు.

# జన్నారం మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడిగా జునుగురు గణేష్

**నియామక పత్రం అందజేసిన ఖానాపూర్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్**



**ఆదిలాబాద్ -మనసులో మాట:**

పార్టీ కోసం నిరంతరం శ్రమించే ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీలో తగిన గుర్తింపు, సముచిత స్థానం ఉంటాయని ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ స్పష్టం చేశారు. గురువారం ఖానాపూర్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జన్నారం మండలం కామన్ పల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు జునుగురు గణేష్‌ను జన్నారం మండల బీఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు జాన్సన్ నాయక్ ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి సోషల్ మీడియా పాత్ర కీలకమని అన్నారు. "బాపు కేసీఆర్ గారి ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలి. ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఇంటికీ చేరవేయాలి" అని నూతన అధ్యక్షుడికి దిశానిర్దేశం చేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించినందుకు జాన్సన్ నాయక్‌కు, మండల పార్టీ నాయకత్వానికి జునుగురు గణేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా, సోషల్ మీడియా వేదికగా పార్టీని మరింత బలోపేతం చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

# వాసవి సన్నిధిలో అఖండ భజన

**పాల్గొన్న టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి**

**ఆలయ భూమి దాతల శిలాఫలకం ఆవిష్కరణ**



**సంగారెడ్డి:** సంగారెడ్డి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నూతన సంవత్సరం సందర్భంగా భక్తి భావంతో నిండిపోయింది. ఆలయ కమిటీ చైర్మన్ తోపాజి అనంతకిషన్ ఉ తేజావతి దంపతుల ఆధ్వర్యంలో 'అఖండ భజన' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్విరామంగా సాగిన ఈ భజనలో భక్తులు తన్మయత్వంతో పాల్గొన్నారు. కరణ్ గజేంద్ర మహారాజ్ స్వామీజీ నేతృత్వంలో నిర్వహించిన భజన కార్యక్రమంలో చిన్నా, పెద్దా తేడా లేకుండా భక్తులు భక్తి గీతాలు ఆలపిస్తూ, నృత్యాలు చేస్తూ పరవశించిపోయారు. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమానికి టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, ఆమె కుమార్తె జయగుణ చైతన్య రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో 'వాసవి మహాసంస్థాన్' ఆలయ భూమి దాతల వివరాలతో కూడిన శిలాఫలకాన్ని నిర్మల జగ్గారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు భూమి దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణే లక్ష్యం

- సిద్దిపేటలో ఉత్సాహంగా రహదారి భద్రత మాసోత్సవ ర్యాలీ
- హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి అంటూ విద్యార్థుల నినాదాలు
- పాల్గొన్న అడిషనల్ డీసీపీ కుశాల్ కర్



**(మనసులో మాట:- సిద్దిపేట ప్రతినిధి):**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా కేంద్రంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాత బస్టాండ్ నుండి విక్టర్ చౌరస్తా వరకు సాగిన ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఆటో డ్రైవర్లు మరియు పోలీసులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజలను చైతన్యపరిచారు. ర్యాలీలో విద్యార్థులు చేబూనిన ప్లకార్డులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. "హెల్మెట్ ధరించాలి - ప్రాణాన్ని కాపాడుకోవాలి", "సీట్ బెల్టు తప్పనిసరి", "మద్యం సేవించి వాహనాలు నడపవద్దు" అనే నినాదాలతో విద్యార్థులు, అధికారులు సిద్దిపేట పురవీధుల్లో కవాతు చేస్తూ వాహనదారులకు అవగాహన కల్పించారు. అడిషనల్ డీసీపీ ఈ సందర్భంగా అడిషనల్ అడ్మిన్ డీసీపీ కుశాల్ కర్ మాట్లాడుతూ.. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా ప్రజల్లో మార్పు తెచ్చేందుకే ఈ ర్యాలీ చేపట్టామన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని



సూచించారు. ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు, వాహనదారులు బాధ్యతాయుతంగా సహకరించాలని కోరారు. ఎంవీఐ వాహన తనిఖీ అధికారి శంకర్ నారాయణ మాట్లాడుతూ.. రహదారి భద్రత అనేది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని గుర్తుచేశారు. డ్రైవింగ్ చేసేటప్పుడు చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాల మీదకు తెస్తుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు నడిపే వారు సీట్ బెల్టు ధరించడం ద్వారా ప్రమాద తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.

# నీతులు చెప్పేందుకేనా.. పాటించేందుకు కాదా?

- రహదారి భద్రత సదస్సులో 'సివిల్' డ్రెస్‌లో డీటీసీ
- నిబంధనల ఉల్లంఘనపై చర్చ..
- బాధ్యత గల అధికారే ఇలా చేస్తే ఎలా? అంటూ ప్రజల విస్మయం



**సంగారెడ్డి:** నిబంధనలు పాటించమని ప్రజలకు చెప్పాల్సిన అధికారులే.. తమ శాఖ నిబంధనలను తుంగలో తొక్కితే ఎలా? అని సంగారెడ్డి ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంగారెడ్డి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో నిర్వహించిన రహదారి భద్రత అవగాహన సదస్సులో చోటు చేసుకున్న ఓ సంఘటన ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా రవాణా శాఖ అధికారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అయితే, అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనేటప్పుడు రవాణా శాఖ అధికారులు ఖచ్చితంగా యూనిఫాం ధరించాలనే నిబంధన ఉంది. కానీ, సదరు డీటీసీ మాత్రం ఆ నిబంధనను పక్కనపెట్టి 'సివిల్ డ్రెస్' (సాధారణ దుస్తులు)లో హాజరవడం విమర్శలకు దారి తీసింది. కింది స్థాయి సిబ్బందికి నిర్దిష్ట డ్రెస్ కోడ్ అమలు చేస్తున్నతాధికారి, స్వయంగా తానే డ్రెస్ కోడ్ పాటించకపోవడంపై అక్కడున్న వినియోగదారులు, ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు. "రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్రజలకు క్లాస్ పీకే అధికారులు.. ముందు వాళ్ళ శాఖ నియమాలను వాళ్లు పాటించాలి కదా?" అని పలువురు బాహాటంగానే చర్చించుకున్నారు. చట్టాన్ని, నిబంధనలను కచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత కలిగిన జిల్లా స్థాయి అధికారే ఇలా వ్యవహరించడంపై సర్వత్రా అసంతృప్తి వ్యక్తమవుతోంది. డ్రెస్ కోడ్ విషయంలో మినహాయింపులు ఉంటాయా? లేక అది సామాన్య సిబ్బందికే పరిమితమా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో అధికారిక కార్యక్రమాల్లోనైనా అధికారులు ప్రొటోకాల్ పాటించి ఆదర్శంగా నిలవాలని కోరుతున్నారు.



# ఘనంగా ఏఎంసీ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**జుక్కల్:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ కొంగల శంకర్ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏఎంసీ కార్యాలయంలో బిచ్కుంద మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పిసిసి డెలిగేట్ సభ్యులు విట్టల్ రెడ్డి, వాజిద్ నగర్ సర్పంచ్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు భారీ కేక్ కట్ చేసి, శంకర్ కు తినిపించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. కార్యకర్తలకు వెన్నంటే ఉంటూ, వారిలో మనోధైర్యాన్ని నింపుతున్న నాయకుడు కొంగల శంకర్ అని కొనియాడారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రాబోయే బిచ్కుంద మున్సిపల్ ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి శ్రేణులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధర్పల్ గంగాధర్, గ్రామ శాఖల అధ్యక్షులు, యువ నాయకులు సాయిని అశోక్, బందు పటేల్, దర్పల్ సంతోష్, ఖలీల్, బాలకృష్ణ, చింతల హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 252 రద్దు చేయాలి

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి టీయూడబ్ల్యూజే వినతి**

**దుబ్బాక:** కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్-252ను రద్దు చేసి, అక్రిడేషన్ల జారీలో పాత విధానాన్నే కొనసాగించాలని కోరుతూ గురువారం దుబ్బాకలో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులను 13 వేలకు పరిమితం చేస్తూ కాంగ్రెస్ సర్కార్ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ హయాంలో జర్నలిస్టులకు ఇళ్లు, సంక్షేమ పథకాలు అందించి అండగా నిలిచామని గుర్తుచేశారు. జర్నలిస్టుల హక్కుల కోసం ప్రభుత్వంతో పోరాడేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా బాధ్యులు గందె నాగరాజు, జిల్లా నాయకులు నిమ్మ అశోక్, జర్నలిస్టులు కట్ట నవీన్, ప్రసాద్, ప్రభాకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# శివాజీ విగ్రహ ధ్వంసంపై ఆగ్రహం

- బెజ్జంకిలో ఆరే సంక్షేమ సంఘం భారీ ర్యాలీ
- విగ్రహానికి పాలాభిషేకం.. పోలీసులకు ఫిర్యాదు
- దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్


**బెజ్జంకి :** వరంగల్ జిల్లా బందనపల్లి గ్రామంలో మరాఠా యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంపై ఆరే సంక్షేమ సంఘం భగ్గుమంది. ఈ ఘటనను నిరసిస్తూ గురువారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆరే సంక్షేమ సంఘం నాయకులు బెజ్జంకి పురవీధుల గుండా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. బందనపల్లిలో విగ్రహానికి నిప్పంటించి ధ్వంసం చేయడం హేయమైన చర్య అని మండిపడ్డారు. మహనీయుల విగ్రహాలను అవమానించే వారిని ఉపేక్షించవద్దని, సిసి కెమెరాల ఆధారంగా దుండగులను వెంటనే గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఈ ఘటనపై స్థానిక పోలీసులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం బెజ్జంకి శాఖ ప్రతినిధులు గుబురే మల్లేశం, దోమల మహేష్, తిప్పారపు శ్రీనివాస్, ఇంగాల నాగ మల్లేశం, కుసుంబ సంపత్ రావు, మహేందర్, తిప్పారపు మహేష్, లోనే నరసింహారావు, దోనే వెంకటేశ్వరరావు తదితర కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# 2027 వరల్డ్‌కప్ తర్వాత వన్డే ఫార్మాట్ మనుగడ కష్టమే!

## మనుగడ, ఔచిత్యం కోసం పోరాడాల్సి రావొచ్చు

## టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్

ప్రపంచకప్ తర్వాత వన్డే ఫార్మాట్ మనుగడ, ఔచిత్యం కోసం పోరాడాల్సి వస్తుందని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా టీమ్ఇండియా స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలు వన్డే ఫార్మాట్?కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఈ పరిస్థితి తలెత్తుతుందని అన్నాడు. ఓ హిందీ యూట్యూబ్ ఛానెల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విన్ ఈ వ్యాఖ్యలు చేశాడు."విరాట్, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడడం చాలా చర్చకు దారితీసింది. అయితే టీ20 లీగ్‌ల విస్తరణ, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే వాటికంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. 50 ఓవర్ల ఫార్మాట్‌కు ఉన్న విలువ క్రమంగా తగ్గిపోతోంది. 2027 ప్రపంచకప్ తర్వాత వన్డేల భవిష్యత్తుపై నాకు నమ్మకం లేదు. వన్డే ఫార్మాట్ గురించి నేను కాస్త ఆందోళన చెందుతున్నాను. వాస్తవానికి నేను విజయ్ హజారే ట్రోఫీని ఫాలో అవుతున్నాను. కానీ నేను సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని ఫాలో అయినంతగా విజయ్ హజారే ట్రోఫీని అనుసరించడం కాస్త కష్టంగా ఉంది. అలాగే ప్రేక్షకులు ఏ ఫార్మాట్?లో క్రికెట్ ను చూడాలనుకుంటున్నారో మనం తెలుసుకోవాలి. టెస్ట్ క్రికెట్‌కు ఇంకా స్పేస్ ఉందని నేను భావిస్తున్నాను. కానీ వన్డే క్రికెట్‌కు మాత్రం స్థానం లేదని నేను గట్టిగా నమ్ముతున్నాను." అని అశ్విన్ తెలిపాడు.కోహ్లీ, రోహిత్ (ఇద్దరూ కలిపి 86 వన్డే సెంచరీలు) రిటైర్ అయిన తర్వాత వన్డే ఫార్మాట్ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేశాడు అశ్విన్. కోహ్లీ, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నారని, దాంతో క్రీడాభిమానులు విజయ్ హజారే ట్రోఫీని చూడటం ప్రారంభించారని అన్నాడు. ఏదైనా క్రీడ ఎల్లప్పుడూ వ్యక్తుల కంటే గొప్పదని మనకు తెలుసని, కానీ కొన్నిసార్లు ఈ



ఆటగాళ్లు (రోహిత్-కోహ్లీ) ఆటను ఆసక్తిగా మార్చడానికి తిరిగి రావాల్సి ఉంటుందని వ్యాఖ్యానించాడు. "విజయ్ హజారే ట్రోఫీ వాస్తవానికి ఒక దేశీయ పోటీ. దీనిని ఎక్కువ మంది ఫాలో అవ్వరు (చూడరు). కానీ విరాట్, రోహిత్ ఆడుతున్నందున ఈ ట్రోఫీని చూస్తున్నారు. వారు వన్డే ఫార్మాట్?కు గుడ్ బై చెప్పేస్తే పరిస్థితి ఏంటి?. 50 ఓవర్ల క్రికెట్ ఒక అద్భుతమైన ఫార్మాట్. ఇన్నింగ్స్‌ను ఎలా చక్కదిద్దాలో తెలిసిన మహేంద్ర సింగ్ ధోనీ వంటి ఆటగాడిని ఈ ఫార్మాట్ స ృష్టించింది. వన్డే ఫార్మాటే ఎంఎస్ ధోని లాంటి ఆటగాళ్లకు అవకాశం కల్పించింది. ధోనీ చివరిలో చెలరేగిపోవడానికి ముందు 10-15 ఓవర్ల పాటు సింగిల్స్ తీసేవాడు. ఇప్పుడు ధోని లాంటి ఆటగాళ్లు లేరు. అలా ఆడాల్సిన అవసరం కూడా లేదు. ఎందుకంటే మీరు రెండు కొత్త బంతులతో ఆడుతున్నారు. సర్కిల్ లోపల ఐదుగురు ఫీల్డర్లతో ఆడుతున్నారు." అని అశ్విన్ గుర్తు చేసుకున్నాడు. అలాగే ఐసీసీ తన క్యాలెండర్?ను పునర్ పరిశీలించాలని అశ్విన్ కోరాడు. వన్డే ఫార్మాట్ నిరుపయోగంగా మారిందన్నాడు. ప్రతి ఏటా ఆదాయం కోసం ఒక ఐసీసీ టోర్నమెంట్ జరుగుతోందని అన్నాడు. కానీ ఫిఫా ఎలా చేస్తుందో చూడండని పేర్కొన్నాడు. "ఫుట్?బాల్ లీగ్‌లు (ఈపీఎల్, లా లిగా, సీరీ ఏ, బుండెస్లిగా) జరుగుతున్నాయి. వారు ప్రతి నాలుగేళ్లకు ఒకసారి ప్రపంచకప్‌ను నిర్వహిస్తారు. ప్రపంచకప్ ఒక ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కాబట్టి దానికి విలువ ఉంది. అయితే క్రికెట్?లో మరీ ఎక్కువ ద్వైపాక్షిక సిరీస్‌లు, ఎక్కువ ప్రపంచ కప్‌లు నిర్వహించడం కొంచెం అతిగా అనిపిస్తుంది. రాబోయే టీ20 ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా వర్సెస్ యూఎస్ఏ, టీమ్ ఇండియా వర్సెస్ నమీబియా వంటి మ్యాచ్‌లు ఒక రకంగా క్రికెట్?కు ప్రేక్షకులను దూరం చేస్తాయి. నిజంగా వన్డే క్రికెట్‌కు ప్రాముఖ్యం తీసుకురావాలనుకుంటే టీ20 ఎక్కువగా ఆడి ప్రతి నాలుగేళ్లకు ఒకసారి వన్డే ప్రపంచకప్ పెట్టండి." అని అశ్విన్ తన అభిప్రాయాన్ని తెలిపాడు.



## టీ 20 వరల్డ్ కప్‌కు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన

### కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్‌లకు చోటు

### పేస్, స్పిన్ ఆల్‌రౌండర్లతో ఆసీస్ జట్టు

### జనవరి 31 వరకు మార్పులకు అవకాశం

భారత్ - శ్రీలంక వేదికగా జరగనున్న టీ 20 వరల్డ్ కప్ ఆస్ట్రేలియా తమ జట్టును ప్రకటించింది. ఉపఖండ పరిస్థితులను ద ృష్టిలో పెట్టుకుని, స్పిన్ బౌలింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తూ సెలెక్టర్లు జట్టును రూపొందించారు. నెమ్మదైన పిచ్‌లు, టర్న్‌కు అనుకూలమైన పరిస్థితుల్లో రాణించేలా సమతూకంతో కూడిన స్క్వాడ్‌ను ఎంపిక చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన మిచెల్ స్టార్క్‌కు ప్రత్యామ్నాయాన్ని తీసుకోకపోవడం ఈసారి ఆస్ట్రేలియా వ్యూహంలో పెద్ద మార్పుగా భావిస్తున్నారు. మరోవైపు ఇటీవలే టీ20ల్లోకి అడుగుపెట్టిన కూపర్ కానొలీకి జట్టులో చోటు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఇది స్పిన్‌కు తగిన ఆల్‌రౌండ్ ఎంపికలపై ఆస్ట్రేలియా దృష్టి పెట్టిందని సూచిస్తోంది.గాయాల నుంచి కోలుకున్న ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్లకు సెలెక్టర్లు అవకాశం ఇచ్చారు. కమ్మిన్స్ ఈ నెలాఖరులో స్కాన్ చేయించు కోనుండగా, దాని ఫలితాల ఆధారంగా అతడి పూర్తి ఫిట్‌నెస్‌పై స్పష్టత రానుంది. హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఇద్దరూ హ్యామ్‌స్ట్రింగ్ గాయాల నుంచి రికవరీ అవుతున్నారు.జట్టు ఎంపిక వెనుక ఉన్న ఆలోచనను సెలక్షన్ కమిటీ చైర్మన్ జార్జ్ బెయిలీ వివరించారు. "ఇటీవల టీ20 ఫార్మాట్‌లో జట్టుకు మంచి విజయ పరంపర ఉంది. శ్రీలంక, భారత్‌లో ఉండే విభిన్న పరిస్థితులకు తగిన సమతూకంతో జట్టును ఎంపిక చేశాం. కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఫిట్‌నెస్ పరంగా మంచి దిశలో ఉన్నారు. వరల్డ్‌కప్‌కు వారు అందుబాటులో ఉంటారనే నమ్మకం మాకు ఉంది" అని బెయిలీ తెలిపారు. ఇది ప్రాథమిక స్క్వాడ్ మాత్రమేనని, అవసరమైతే జనవరి 31 వరకు మార్పులకు అవకాశం ఉందని కూడా స్పష్టం చేశారు. వరల్డ్ కప్‌కు ముందు పాకిస్తాన్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు జట్టును తర్వాత ప్రకటించను న్నట్లు తెలిపారు. ఆస్ట్రేలియా ఫిబ్రవరి 11న కొలంబోలో ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ ఆడుతుంది. ఫిబ్రవరి 13న జింబాబ్వేతో, ఫిబ్రవరి 16న కాండీలో శ్రీలంకతో, ఫిబ్రవరి 20న ఒమన్‌తో తలపడనుంది. గ్రూప్ దశ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే జరుగుతాయి. సూపర్ ఎయిట్‌కు అర్హత సాధిస్తే భారత్‌కు ప్రయాణించాల్సి ఉంటుంది.

**ఆస్ట్రేలియా టీ20 వరల్డ్ కప్ జట్టు**

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానొలీ, ప్యాట్ కమిన్స్, టిమ్ డేవిడ్, కామెరూన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, అడమ్ జాంపా.

## విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తాచాటాలని చూస్తోన్న గిల్

టీమిండియా టెస్టు, వన్డే సారథి శుబ్‌మన్ గిల్ ఫాంలోకి వచ్చే టైం వచ్చేసిందా. సౌతాఫ్రికాతో ఇటీవల జరిగిన సిరీస్ లలో గిల్‌కు ఆశించిన స్థాయిలో ఆడలేదు. తమ మార్క్ బ్యాటింగ్ ఎక్కడా కూడా కనబడలేదు. అనంతరం గాయాల భారిన పడి రెండో టెస్టుతో పాటు వన్డే సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఆ తర్వాత కోలుకుని టీ20 సిరీస్‌కు వచ్చినా అతని బ్యాట్ నుంచి ఆశించిన స్కోర్ రాలేదు. దీంతో అతడ్ని పక్కనబెట్టారు. అయితే ఇప్పుడు మళ్లీ గిల్ ఫాంలోకి వచ్చే అవకాశం వచ్చింది. విజయ్ హజారే ట్రోఫీ తనకు వరంలా మారబోతుంది. విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తా చాటి తిరిగి ఫామ్‌లోకి రావాలని గిల్ భావిస్తున్నాడు. ఫాం కోల్పోయి అవకాశం కోసం ఎదురుచూస్తున్న స్టార్ ప్లేయర్లంతా విజయ్ హజారే ట్రోఫీలో రాణించి తిరిగి మైదానంలో అడుగుపెట్టాలని తహతహలాడుతున్నారు. ఇందులో భాగంగా రిషభ్ పంత్ ఢిల్లీ టీంకు సారథిగా ఉన్నాడు. ఇక నితీశ్ కుమార్ రెడ్డి ఆంధ్ర జట్టు కెప్టెన్‌గా ఉండగా.. రుతురాజ్ గైక్వాడ్ మహారాష్ట్ర, సరారేజ్ ఖాన్ ముంబై, దేవదత్ పడిక్కల్ కరా?టక తరఫున ఇప్పటికే తమ మార్క్ ప్రదర్శన ఇచ్చేస్తున్నారు. ఇక భారత బ్యాటింగ్ దిగ్గజాలు విరాట్ కోహ్లి ఢిల్లీ టీంకు, రోహిత్ శర్మ ముంబై తరఫున ఈ టోర్నీలో రెండేసి మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నారు. అభిషేక్ శర్మ సైతం పంజాబ్ తరఫున బరిలోకి దిగాడు. మరోవైపు ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నాడు. జనవరి 6,8వ తేదీల్లో గుజరాత్, సర్వీసెస్ జట్లతో జరిగే మ్యాచ్‌లలో సౌరాష్ట్రకు జడ్డూ ప్రాతినిథ్యం వహించనున్నాడు. ఇక కరా?టక తరఫున వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 3, 6 తేదీల్లో త్రిపుర, రాజస్తాన్ జట్లతో ఆడబోతున్నాడు.న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్ లో కోహ్లి, రోహిత్, గిల్,జడేజా, కేఎల్ రాహుల్ బరిలో దిగనున్నారు. స్వదేశంలో కివీస్‌తో టీమిండియా మూడు వన్డే, ఐదు టీ20లు ఆడనుంది. జనవరి 11న గుజరాత్ లోని వడోదరా స్టేడియంలో తొలి వన్డే జరగబోతుంది.



## డేవిడ్ మిల్లర్ సిక్సర్ల వర్షం

కొత్త ఏడాది వేళ దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ సిక్సర్ల వర్షంతో అభిమానులను హుషారెత్తించారు. SA20 లీగ్ నాలుగో సీజన్‌లో భాగంగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో పర్ల్ రాయల్స్ కెప్టెన్ డేవిడ్ మిల్లర్ అదుతే ఇన్నింగ్స్ ఆడి తన జట్టుకు ఈ సీజన్‌లో మొదటి విజయాన్ని అందించారు. సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌పై మిల్లర్ విధ్వంసం చూసి ఢిల్లీ క్యాపిటల్స్ (DC) యాజమాన్యం పండగ చేసుకుంటోంది.ఐపీఎల్ టీమ్ సన్‌రైజర్స్ హైదరాబాద్ యజమాని కావ్య మారన్ జట్టు అయిన సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో డేవిడ్ మిల్లర్ విశ్వరూపం చూపాడు. ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ టీమ్ 150 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. లక్ష్య ఛేదనలో పర్ల్ రాయల్స్ టీమ్ కేవలం 35 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. మార్కో యాన్సెన్, అన్రిచ్ నోర్జే ధాటికి రాయల్స్ కుప్పకూలుతుందనుకున్న సమయంలో డేవిడ్ మిల్లర్ క్రీజులోకి వచ్చి మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశారు.డేవిడ్ మిల్లర్ కేవలం 38 బంతుల్లోనే 71 పరుగులు(నాటౌట్) చేసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. మిల్లర్‌కు తోడుగా కీగన్ (45) నిలకడగా ఆడటంతో వీరిద్దరూ ఐదో వికెట్‌కు 114 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మ్యాచ్ చివరి ఓవర్ వరకు వెళ్లినా, మిల్లర్ మరో 2 బంతులు మిగిలి ఉండగానే సిక్సర్‌తో జట్టును గెలిపించారు. ఈ మెరుపు ఇన్నింగ్స్ చూసిన ఢిల్లీ క్యాపిటల్స్ అభిమానులు సోషల్ మీడియాలో రచ్చ చేస్తున్నారు. ఐపీఎల్ 2026 వేలంలో ఢిల్లీ కేవలం రూ. 2 కోట్ల బేస్ ప్రైస్‌కే మిల్లర్‌ను దక్కించుకోవడం విశేషం.ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఓడిపోయినా, ఆ జట్టు బౌలర్ మార్కో యాన్సెన్ ఒక అరుదైన రికార్డు స ృష్టించారు. SA20 చరిత్రలో 50 వికెట్లు తీసిన మొట్టమొదటి బౌలర్‌గా ఆయన నిలిచారు. అలాగే 19 ఏళ్ల కుర్రాడు నకోబాని మోకోనా 4 వికెట్లతో ఆకట్టుకున్నాడు.

## రిటైర్మెంట్ ప్రకటించే యోచనలో ఉస్మాన్ ఖవాజా

ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో తనదైన ముద్ర వేసిన సీనియర్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలగాలని యోచిస్తున్నారు. 2026 నాటికి ఆయన ఆట నుంచి విరామం తీసుకునే మొదటి ఆటగాడిగా నిలిచే అవకాశం ఉందని జోరుగా చర్చ సాగుతోంది. వయసు రీత్యా, భవిష్యత్తు ప్రణాళికల ద ృష్ట్యా ఆయన ఈ నిర?యం తీసుకోబోతున్నట్లు సమాచారం. ఆస్ట్రేలియా టెస్ట్ క్రికెట్‌లో అత్యంత నమ్మకమైన ఓపెనర్‌గా పేరు తెచ్చుకున్న ఉస్మాన్ ఖవాజా కెరీర్ ముగింపు దశకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం 37 ఏళ్ల వయసున్న ఖవాజా, రాబోయే ఏడాది లేదా రెండేళ్లలో తన అంతర్జాతీయ కెరీర్‌కు స్వస్తి పలకాలని భావిస్తున్నారు. ముఖ్యంగా 2026లో ఆయన రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని తాజా నివేదికలు సూచిస్తున్నాయి. ఖవాజా రిటైర్మెంట్ వెనుక ప్రధానంగా పెరుగుతున్న వయస్సు, ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నాయి. గత కొన్ని ఏళ్లుగా ఆయన ఆస్ట్రేలియా తరఫున టెస్టుల్లో అదుతేమైన ప్రదర్శన ఇస్తున్నప్పటికీ, యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఆయన తప్పుకోవాలని చూస్తున్నారు. 2025-26లో జరిగే ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ తర్వాత ఆయన ఆటకు వీడ్కోలు పలికే అవకాశం ఉంది.పాకిస్థాన్‌లో జన్మించి, ఆస్ట్రేలియా జట్టులోఆటగాడిగా ఎదిగిన ఖవాజా ప్రయాణం ఎంతో మందికి సూార్తిదాయకం. టెస్టుల్లో 5000కు పైగా పరుగులు చేసిన ఆయన, క్లిష్ట పరిస్థితుల్లో జట్టును ఆదుకోవడంలో సిద్ధహస్తుడు. డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లైనప్‌కు ఆయనే ప్రధాన బలంగా నిలిచారు.ఖవాజా ఒకవేళ 2026 ప్రారంభంలోనే రిటైర్ అయితే, ఆస్ట్రేలియా మేనేజ్‌మెంట్ కొత్త ఓపెనర్ కోసం అన్వేషణ ప్రారంభించాల్సి ఉంటుంది. ఇప్పటికే స్టీవ్ స్మిత్‌ను ఓపెనర్‌గా ప్రయోగించిన ఆసీస్, భవిష్యత్తు కోసం శామ్ కొంస్టాస్ వంటి యువ ఆటగాళ్లను సిద్ధం చేస్తోంది. ఖవాజా తన రిటైర్మెంట్‌పై అధికారికంగా ఇంకా ఎటువంటి ప్రకటన చేయనప్పటికీ, అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్, శారీరక శ్రమను దృష్టిలో ఉంచుకుని ఆయన 2026లో వీడ్కోలు పలకడం దాదాపు ఖాయమని తెలుస్తోంది.

## రషీద్ ఖాన్ కెప్టెన్సీలో వరల్డ్ కప్‌కు అఫ్గాన్ సిద్ధం

### రషీద్ ఖాన్ కెప్టెన్సీలో వరల్డ్ కప్

ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచ కప్ 2026 కోసం అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు తమ సన్నాహకాలను ముమ్మరం చేసింది. స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ కెప్టెన్సీలో 15 మంది సభ్యులతో కూడిన జట్టును బోర్డు ఖరారు చేసింది. ఈ జట్టులో సీనియర్ ప్లేయర్లు అయిన గుల్బదిన్ నైబ్, ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ తిరిగి రావడం జట్టుకు పెద్ద బలాన్ని చేకూర్చింది.2024 టీ20 ప్రపంచ కప్‌లో అఫ్గానిస్థాన్ సంచలన ప్రదర్శనతో సెమీఫైనల్‌కు చేరుకుని చరిత్ర స ృష్టించిన విషయం తెలిసిందే. ఆ మెగా టోర్నీలో ఆస్ట్రేలియా వంటి దిగ్గజ జట్లను ఓడించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. అదే ఊపును 2026 టీ20 ప్రపంచ కప్‌లోనూ కొనసాగించి.. ఈ సారి టైటిల్ సాధించడమే లక్ష్యంగా రషీద్ సేన బరిలోకి దిగుతోంది. ఇదిలా ఉండగా.. భుజం గాయం కారణంగా జట్టుకు కొంతకాలం దూరమైన ఫాస్ట్ బౌలర్ నవీన్ ఉల్ హక్ తిరిగి జట్టులోకి రావడంతో పేస్ విభాగం బలోపేతమైంది. మరోవైపు మిడిలార్డర్‌లో స్థిరత్వాన్ని ఇచ్చేందుకు సీనియర్ ఆల్‌రౌండర్ గుల్బదిన్‌ను ఎంపిక చేశారు. ముజీబ్ ఉర్ రెహ్మాన్ రాకతో స్పిన్ విభాగం మరింత పదునుదేరింది. అయితే యువ స్పిన్నర్ ఘజన్‌ఫర్‌ను రిజర్వ్ ఆటగాడిగా ఎంపిక చేశారు. వికెట్ కీపర్ మహమ్మద్ ఇషాక్, యువ పేసర్ అబ్దుల్లా అహ్మద్‌జాయ్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు.అఫ్గానిస్థాన్ గ్రూప్-Dలో ఉంది. ఈ గ్రూప్‌లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, యూఏఈ, కెనడా జట్లు ఉన్నాయి. ఫిబ్రవరి 8న చెన్నై వేదికగా న్యూజిలాండ్‌తో మొదటి మ్యాచ్‌లో తలపడనుంది. ప్రపంచ కప్‌నకు ముందు జనవరి 19 నుంచి 22 వరకు యూఏఈలో వెస్టిండీస్‌తో మూడు టీ20ల సిరీస్ ఆడనుంది.

**అఫ్గానిస్థాన్ జట్టు ఇదే:**



రషీద్ ఖాన్ (కెప్టెన్), రహమానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జద్రాన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, మహమ్మద్ నబీ, గుల్బదిన్ నైబ్, నజీబుల్లా జద్రాన్, కరీం జనత్, నవీన్ ఉల్ హక్, మ-ుజీబ్ ఉర్ రెహ్మాన్, ఫజల్ హక్ ఫారూఖీ, నూర్ అహ్మద్, మహమ్మద్ ఇషాక్, షాహిదుల్లా కమల్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్.

రిజర్వ్ ఆటగాళ్లు: ఎ.ఎమ్.ఘజన్‌ఫర్, ఇజాజ్ అహ్మద్‌జాయ్, జియా ఉర్ రెహ్మాన్ షరీఫీ.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో పవన్ కొత్త సినిమా

కొత్త ఆశలు.. అంచనాలతో సినీ తారలందరూ 2026కు స్వాగతం పలికారు. ఈ న్యూ ఇయర్‌కు పవన్ కల్యాణ్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెబుతూ గిఫ్ట్ ఇచ్చారు. ఆయన హీరోగా సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమా రానున్నట్లు నిర్మాత రామ్ తాళ్లూరి అధికారికంగా తెలిపారు. పవన్ కళ్యాణ్ పేరు పెట్టిన సంస్థ.. జైత్ర రామ్ మూవీస్ బ్యానర్‌పై ఈ సినిమా రానున్నట్లు పోస్టు పెట్టారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. ఇక ఈ ఏడాది ప్రతిఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని, నటీనటుల ఖాతాల్లో హిట్‌లు పడాలని కోరుకుంటూ మూవీ టీమ్స్ కొత్త సినిమా పోస్టర్లను షేర్ చేశాయి. అగ్ర, యువ కథానాయకులకు సంబంధించిన కొత్త సినిమాల అప్‌డేట్‌లు, లుక్స్‌తో సినీ ప్రియులు నెట్టింట పండగ చేసుకుంటున్నారు.





# స్పిరిట్ నుంచి ప్రభాస్ లుక్ విడుదల

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' నూతన సంవత్సరం సందర్భంగా డార్లింగ్ అభిమానులకు దర్శకుడు సందీప్ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. మూవీలోని ప్రభాస్ లుక్‌ను విడుదల చేశారు. ఇప్పటివరకూ తెరపై చూడని సరికొత్త అవతారంలో ప్రభాస్ కనిపించారు. ఒళ్లంతా గాయాలతో కమిలిపోయి ఉండగా, బ్యాండ్-ఎయిడ్‌లు కట్టుకుని ప్రభాస్ వెనక్కి తిరిగి నిలబడ్డారు. ఆయన ముందు త్రిప్తి దిమ్రి నిలబడి ఉంది. రా అండ్ రస్టిక్‌గా ఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. చూడడానికి 'యానిమల్'లో రణ్‌బీర్ పాత్ర ఛాయలు కనిపిస్తున్నా, ప్రభాస్ కటౌట్ కావడంతో అంతకు మించిన హైఓల్టేజ్ యాక్షన్ చూపించబోతున్నట్లు అర్థమవుతోంది. 'ఇండియన్ సినిమా.. మీ ఆజానుబాహుడు/ఆజానుబాహు'ను చూడండి. హ్యాపీ న్యూఇయర్ 2026' అని సందీప్ వంగా పేర్కొన్నారు. 'మీరు ఇప్పటివరకూ ఉన్న దానిని ప్రేమించారు. ఇక నుంచి మీకు తెలియనిదానితో ప్రేమలో పడండి' అని టీమ్ పేర్కొంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. సినిమా ప్రారంభం సందర్భంగా 'సౌండ్ స్టోరీ' పేరుతో ఓ ఆడియో టీజర్‌ని విడుదల చేసింది చిత్రబృందం. ప్రభాస్ అకాడమీ టాపర్ అయిన ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్టు తెలుస్తోంది. పోలీసు అధికారి అయినా రిమాండ్ ఖైదీగా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. అక్కడ జైలర్‌గా ఉన్న ప్రకాశ్‌రాజ్‌కీ, ప్రభాస్‌కీ మధ్య సంభాషణ టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. ముఖ్యంగా ద్వితీయార్థంలో ఇందుకు సంబంధించిన సన్నివేశాలు ప్రేక్షకులకు థ్రిల్ పంచుతాయని తెలుస్తోంది. ఇదే కథకు ప్రాణమని, మొత్తం సినిమాను మలుపు తిప్పే ఎపిసోడ్ అవుతుందని అంటున్నారు. దీనిపై స్పష్టత రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. ఇక ఇందులో త్రిప్తి దిమ్రి కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. టి - సిరీస్, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్ సంస్థలపై ప్రణయ్‌రెడ్డి వంగా, భూషణ్‌కుమార్, క్రిషన్‌కుమార్ నిర్మిస్తున్నారు.



# కొత్త ఏడాది.. మరో బోల్డ్ స్టెప్.. భయపడేదేలేదు..

న్యూస్ రీడర్ గా కెరీర్ ను ఆరంభించి.. యాంకర్ గా జబర్దస్త్ లో తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకుంది అనసూయ. ముఖ్యంగా బుల్లితెరకు గ్లామర్ ను పరిచయం చేస్తూ.. కామెడీ కార్యక్రమాలలో కూడా గ్లామర్ ఒలకబోసి తన అందాలతో మరింత పాపులారిటీ సంపాదించుకుంది. ముఖ్యంగా తన వాక్చాతుర్యంతో టిఆర్పి రేటింగ్ అమాంతం పెంచేసి.. దాదాపు 9 ఏళ్ల పాటు నిర్విరామంగా జబర్దస్త్ లో కొనసాగి అందరి మన్ననలు పొందింది. అలా జబర్దస్త్ లో యాంకర్ గా భారీ పాపులారిటీ అందుకున్న ఈమె సినిమాలలో నటిగా అవకాశం అందుకొని.. మరింత క్రేజ్ దక్కించుకుంది. రంగస్థలంలో రంగమ్మత్తగా.. పుష్ప సినిమాలో దాక్షాయినిగా తన పాత్రలతో మెస్మరైజ్ చేసింది. అంతేకాదు రజాకార్ లాంటి మెసేజ్ ఓరియెంటెడ్ చిత్రాలలో కూడా నటించి నటిగా తానేంటో నిరూపించుకుంది అనసూయ. అటు సినిమాలతోనే కాదు ఇటు సమాజంలో జరిగే పలు అంశాలపై కూడా సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా స్పందించే ఈమె.. ఇటు బోల్డ్ గా ఫోటోలు షేర్ చేసి అందరిని ఆశ్చర్యపరుస్తూ ఉంటుంది. అంతేకాదు ఎవరు ఏమనుకున్నా తన లైఫ్ తన ఇష్టం అంటూ స్వేచ్ఛ జీవితాన్ని గడుపుతూ అడ్డొచ్చిన వారికి లెఫ్ట్ అండ్ రైట్ ఇస్తూ తనదైన శైలిలో దూసుకుపోతోంది. ఇక అలాంటి ఈమె న్యూ ఇయర్ 2026 సందర్భంగా ఇంస్టాగ్రామ్ వేదికగా స్విమ్ సూట్ లో కొన్ని ఫోటోలు షేర్ చేసి మరోసారి రచ్చకు తెరలేపింది. అసలే గత కొన్ని రోజులుగా మహిళల వస్త్రధారణపై నటుడు శివాజీ చేసిన కామెంట్లకు అనసూయ తనదైన శైలిలో స్పందించింది. అటు శివాజీ కూడా ఈమె వ్యాఖ్యలపై స్పందిస్తూ.. నేను మిమ్మల్ని ఇందులోకి లాగలేదు. కానీ మీరు అడ్డొచ్చారు.. తప్పకుండా మీరు రుణం తీర్చుకుంటాను అంటూ శివాజీ కామెంట్లు చేశారు.. అయితే ఎవరు ఎన్ని కామెంట్లు చేసినా తాను మాత్రం తగ్గేదేలే అని.. ఎవరికి భయపడను అంటూ మరొకసారి అందాలు ఆరబోస్తూ ఫోటోలు షేర్ చేసింది అనసూయ.



# ఫంకి బ్యూటీ డిమాండ్ బాగుంది..!

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ అనుదీప్ కెవి కాంబినేషన్ లో వస్తున్న ఫంకీ సినిమాలో హీరోయిన్ గా నటిస్తుంది డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్. అంతకుముందు తెలుగులో శ్రీవిష్ణు తో అల్లూరి సినిమా చేసిన ఈ అమ్మడు ఆ టైంలో సరిగా రిజిస్టర్ అవ్వలేదు కానీ డ్రాగన్ సినిమాలో అమ్మడి యాక్టింగ్ గ్లామర్ చూసి తెలుగు యువత కూడా ఫిదా అయ్యారు. అప్పటి నుంచి సోషల్ మీడియాలో కయదుకి విపరీతమైన ఫాలోయింగ్ పెరిగింది. ఐతే తెలుగులో మళ్లీ విశ్వక్ సినిమాతో తన లక్ టెస్ట్ చేసుకుంటుంది అమ్మడు. ఫంకి సినిమాలో విశ్వక్ తో జత కడుతున్న కయదు లోహార్ ఈ సినిమాతో మరోసారి తెలుగు ఆడియన్స్ ని తన టాలెంట్ తో మెప్పించాలని చూస్తుంది. ఐతే ఫంకీ సినిమా రిలీజ్ కాకముందే కయదు లోహార్ కి మరిన్ని ఆఫర్లు వస్తున్నాయని తెలుస్తుంది. ఇప్పటికే రెండు సినిమాలకు అమ్మడు సైన్ చేసిందట. త్వరలోనే ఆ సినిమాల అనౌన్స్ మెంట్ వస్తాయని తెలుస్తుంది. ఫంకీ లో నిర్మాత కూతురిగా తన తండ్రి డబ్బుని ఆదా చేయాలనే పాత్రలో నటిస్తుంది కయదు లోహార్. ఈ సినిమాలో ఆమె రోల్ మరోసారి తెలుగు ఆడియన్స్ ని ఫిదా అయ్యేలా చేస్తుందని అంటున్నారు. విశ్వక్ సేన్ సినిమా ఫంకీతో ఫిబ్రవరి వాలెంటైన్ వీక్ లో ప్రేక్షకుల ముందుకు వస్తుంది అమ్మడు. చాలా తక్కువ మందికి గ్లామర్ తో పాటు యాక్టింగ్ లో కూడా మార్కులు పడతాయి. డ్రాగన్ లో తన రోల్ తో అటు యాక్టింగ్ తో ఇంప్రెస్ చేస్తూనే తన గ్లామర్ తో ఆకట్టుకుంది కయదు. అందుకే అమ్మడికి తెలుగు, తమిళ భాషల్లో వరుస అవకాశాలు వస్తున్నాయి. ఎలాగు విశ్వక్ సినిమా తర్వాత తెలుగులో అమ్మడు బిజీ అవ్వడం గ్యారెంటీ అని తెలుస్తుంది. యువ హీరోలు కూడా కయదు తో జత కట్టేందుకు ఆసక్తిగా ఉన్నారు. ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో ఎక్కువ డిస్కషన్ జరిగిన హీరోయిన్ గా కయదు లోహర్ కి మంచి క్రేజ్ ఏర్పడింది. తప్పకుండా అమ్మడికి తెలుగులో స్టార్ స్టేటస్ వచ్చినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. విశ్వక్ సినిమాలో హీరోయిన్స్ కి బలమైన పాత్రలు పడతాయి. అనుదీప్ సినిమా కాబట్టి ఫంకీ సినిమాలో కయదు పాత్ర కచ్చితంగా ఆడియన్స్ కి ఇంప్రెస్ చేస్తుందని అనిపిస్తుంది. అల్లూరి తర్వాత డ్రాగన్ తో హిట్ కొట్టి మళ్లీ ఫంకీతో రీ ఎంట్రీ ఇస్తున్న కయదుకి ఈ సినిమా ఎలాంటి రిజల్ట్ ఇస్తుందో చూడాలి. సినిమాలే కాదు కయదు సోషల్ మీడియా ఫోటో షూట్స్ కూడా సూపర్ హైప్ తెచ్చుకుంటున్నాయి. డ్రాగన్ లాంటి హిట్ తెలుగులో కూడా పడితే మాత్రం కయదుని ఆపడం ఎవరి వల్లా కాదనేలా పరిస్థితి ఉంటుంది.

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169. PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861